RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 21 Issue No. 12 Monthly December 2024 ISSN No. 2456-4702 Rs. : 15/-



## నండూరి వెంకట సుబ్బారావు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)




# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **డిసెంబర్ - 2024** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 21 - Issue. 12 - December 2024 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy & Religion Studies,
Andhra University, Visakhapatnam, A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

# నండూరి వెంకట సుబ్బారావు

(జననం : 16 డిసెంబర్ 1884 మరణం : 29 మే 1957)

నండూరి వెంకట సుబ్బారావు తెలుగు సాహితీవేత్త, కవి, సుప్రసిద్ధ గే రచయిత. ఎంకి పాటల ద్వారా తెలుగువారి హృదయాలలో శాశ్వితస్థానం సంపాదించుకున్న గొప్పవ్యక్తి నండూరి వారు. వీరి ఎంకి పాటలు ప్రబంధాలతో సమానంగా తెలుగు వారిచే గౌరవించబడ్డాయి అని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.

నండూరి వెంకట సుబ్బారావు గారు డిసెంబర్ 16వ తేదిన పశ్చిమ గోదావరి జిల్లా వసంతవాడ గ్రామంలో చిన్న బాపన్న దంపతులకు జన్మించారు. వీరు చిన్నతనం నుండి మంచి క్రమశిక్షణతోపాటు సంప్రదాయాలను గౌరవించేవారు. వీరి ప్రాథమిక విద్య ఏలూరులో జరిగింది. తరువాత కాలేజి విద్య కాకినాడలో కొనసాగింది. వీరు చదువులో అంతగా రాణించలేకపోయారు. ఇతని పరిస్థితిని గమనించి తల్లిదండ్రులు నండూరి వారిని మద్రాసుకు పంపించారు. వీరి బంధువైన బసవరాజు అప్పారావు గారి ప్రోత్సాహంతో చదువును ముందుకు సాగించారు. ఎఫ్.ఎ పరీక్షల్లో ఉత్తీర్ణుడై తదుపరి మద్రాసు క్రైస్తవ కళాశాలలో బి.ఎలో చేరాడు. డిగ్రీ పూర్తిచేసి కొంతకాలం ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఆ తరువాత న్యాయశాస్త్రంపై ఆసక్తిని పెంచుకుని 'లా' చదివి పూర్తిచేసి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

1926 నుండి ఏలూరులో న్యాయవాదిగా ప్రాక్టీసు మొదలుపెట్టారు. కాని వీరికి చిన్నతనం నుండి తెలుగు సాహిత్యంపై మక్కువ ఎక్కువే. వీరు గురజాడ అప్పారావు గారి "ముత్యాలసరం" చదివి దానిలోని కవన మాధుర్యానికి ఆకర్షితుడయ్యాడు. సాహిత్యం ఆసక్తి పెరిగింది. ఆ తరువాత "లవణరాజు కల" కావ్యం నండూరి వారిని బాగా ఆకర్షించింది. మరీ ముఖ్యంగా లవణరాజు పాత్ర వీరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఎంకి నాయుడు బావలు లవణరాజు నుండి పుట్టుకొచ్చాయి. ఈ సందాన నండూరి వారు సాహిత్యంపై ఆసక్తి పెరగడానికి అప్పారావు స్ఫూర్తి నిచ్చినందున తన గురువుగా భావించారు. తరువాత కాలంలో నండూరి వారు ఎన్నో విశిష్టమైన రచనలు చేసి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు.

నండూరి వెంకట సుబ్బారావు మద్రాసు కాలేజీలో చదువుకునే రోజులలో 1917-18 సం॥ పాటలు వ్రాయడం ప్రారంభించారు. వీరు వ్రాసిన మొదటిపాట "గుండె గొంతుకలోన కొట్టాడుతాంది" అనే పల్లవితో పాట రూపుదిద్దుకొంది. ఆ తరువాత ఎంకి పాటల గేయ సంపుటి "తెలుగు సాహిత్యంలో ప్రణయ భావుకతకూ, పదాల పొందికకూ కొత్త అందాలు సమకూర్చిన ఈ రచన ఎంకి పాటల సాహితీ దుమారము" అని చెప్పవచ్చును. ఎంకి పాటలో నండూరి వారు గోదావరి మాండలికాన్ని విశ్వాఖ రూపక బేధాలతో కలిసి ప్రయోగించారు. ఆంగ్ల సాహిత్యంలోని కాల్పనిక భావ కవిత్వం ప్రేరణతో "ఎంకి పాటలు" ఊపిరి పోసుకున్నాయి. ఈ భావ కవిత్వ ప్రేరణతో సంస్కృతాంధ్ర సాహిత్య పరిచయాలన్నీ ప్రాశ్చాత్య భావ కవితల పోకడలను సమ్మిళితం చేసి ఎన్నో ప్రణయ గీతాలు వెలువడ్డాయి. ఈ విధంగా పురుడు పోసుకున్న పాత్రలు ఊర్వశి,

హృదయేశ్వరి శశికళ, వత్సల ఎంకి మొదలగు ప్రణయ నాయకలు తెలుగు కవితాభిమానుల గుండెల్లో స్థానం స్థిరస్థాయిగా నిలిచాయి.

నండూరి వారి ఆరునాటి కలను సంకలనం చేశారు. అవి చిత్రనళినీయా, ఎండమావులు అద్దెయిల్లు, చౌకబేరం, వడ్లగింజలోనిది, ఒకే గొడుగులో తాజ్‌మహల్ నవల (1934).

ఆధునిక తెలుగు సాహిత్యంలో పద్యం, గేయం బహుళ ప్రాచుర్యంలో ఉన్నకాలంలో చిన్న చిన్న పల్లె పదాలతో అది కూడా గోదావరి ప్రాంత మాండలికాలతో ఒకే ఒక రచన చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించిన గొప్ప సాహితీవేత్త నండూరి సుబ్బారావు. వీరు 1957 మే 29వ తేదీన కీర్తిశేషులయ్యారు.

- చీఫ్ ఎడిటర్

BHAVAVEENA
Vol. 21, Issue. 12, December 2024

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | తులనాత్మక సాహిత్యం : భారతీయ సాహిత్య ఆలోచన | - డా॥. ప్రత్తిపాటి మాథ్యు | 8 |
| 2. | తెలుగు - లంబాడాల ప్రకృతి పొడుపు కథలు - ఒక పరిశీలన | - డా॥. లక్ష్మణ్ నాయక్ బాణోత్ | 12 |
| 3. | జానపద సాహిత్యం - జంగం కథలు | - డా॥. మఠపతి మాంతయ్య | 16 |
| 4. | తెలంగాణ సాహిత్యములో వర్తక వాణిజ్య వృత్తులు, విశేషాలు | - డా॥. జి. శ్రీనివాసరావు | 19 |
| 5. | తెలంగాణ ఉద్యమ కథలు - కథకుల ప్రత్యేకత | - డా॥. సంగాల కోమల | 22 |
| 6. | రంగనాయకమ్మ గారి రేఖ | - చిట్టూరి జగదంబిక | 29 |
| 7. | గురజాడ వారి ముత్యాల సరాలు - సామాజిక సందేశం | - డా॥. జి. అనసూయమ్మ | 33 |
| 8. | రామాయణం - రామతత్త్వం - ఆదర్శ కుటుంబం | - డా॥. పురుషోత్తం గుంట | 38 |
| 9. | తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలు | - డా॥. తంగి ఓగేశ్వరరావు | 40 |
| 10. | దళిత సాహిత్యం - ఒక పరిశీలన | - పర్లపల్లి శ్రీశైలం | 50 |
| 11. | శ్రీ ఆకొండి వారి శ్రీరాధాదేవి దివ్యవతరణ లీల | - హరివరం మహేశ్వరాచారి | 53 |
| 12. | A Glimpse of Krishna Sudama in the Folktale 'Bhaibandhi' Compiled by Jhaverchand Meghani | - Nayan H. Vasan | 58 |

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తులనాత్మక సాహిత్యం : భారతీయ సాహిత్య ఆలోచన

– డా॥. ప్రత్తిపాటి మాథ్యు, జాతీయ అనువాద సమితి, భారతీయ భాషల కేంద్రీయ సంస్థ, విద్యామంత్రిత్వశాఖ, ఉన్నత విద్యా విభాగం, భారత ప్రభుత్వం, మానస గంగోత్రి, మైసూరు, కర్నాటక.

భారతీయ సాహిత్య ఆలోచన బొత్తిగా పాతదే అయినా ఇప్పటికీ దీనికి ఒక స్పష్టమైన భావన ఏర్పడలేదు. ఒక భారతీయ సాహిత్య పరిశోధకుడు సాహిత్యమంతటిలో భారతీయ సాహిత్య భావనను రూపొందించటానికి సరైన ప్రయత్నం చేయలేదు. ఇది అతని ప్రాంతీయ నైతిక స్వభావం వలన మాత్రమే కాదు గానీ ఈ 'భావన'లో ఉన్న ముఖ్యమైన చిక్కులే దీనికి కారణం. పందొమ్మిదో శతాబ్దపు ప్రాచ్యునికి భారతీయ సాహిత్యమంతా తప్పని సరిగా భారతీయ భాషలనుంచి ఉత్పన్నమైనదనే ఆలోచన ఉంటుంది. ప్రాచ్యగ్రంథ సంకలనాల్లో భారతీయ సాహిత్యమంతా వేదమంత్రాలతో విస్తృతంగా ఉన్న సంప్రదాయ సంస్కృతం, పాళి, ప్రాకృతాలతో నిర్మిత మైంది. భారతీయ సాహిత్యమంతా, ఒక సమరూపం కల్గి నిరంతరం కొనసాగే సాంప్రదాయంగా చూడడానికి ప్రాచ్యునికి ఏదీ అడ్డు కాలేదు. ఏది ఏమైనా ఈ ప్రాచ్యుడు గతాన్ని అంటి పెట్టుకొని దానిలోని లీనమైన పరిశోధకుడుగానే కాకుండా గతించిన ప్రపంచం పునర్నిర్మాణానికి తనను తానే అంకితం చేసుకున్నాడు.

భారతీయ సాహిత్య ఆధునిక దశపై అతని ఆసక్తి చాలా తక్కువ. హిందూ బౌద్ధ సంప్రదాయ ప్రేరేపితమై పెంపొందించిన భారతీయ సాహిత్యం తప్పనిసరిగా ప్రాచీన సాహిత్యమే.

అల్‌బ్రైట్ వెబర్ ''భారతీయ సాహిత్య చరిత్ర'' (1852)ను తాను రాసేటప్పటికే పైన పేర్కొన్న అసమగ్రత అతనికి తెలుసు. తాను కేవలం ఇండో-ఆర్యన్ భాషల మొదటి, రెండవ దశల్లో ఉన్న సాహిత్యంతోనే వ్యవహరిస్తున్నానని అంగీకరిస్తూనే, సంక్షిప్తత కోసమే దీనిని 'భారతీయ సాహిత్యమని' అంటున్నానని అన్నాడు.

ఎంతో ఆలస్యమైనా 1923వ సంవత్సరంలో కలకత్తా విశ్వవిద్యాలయంలో వింటర్నిట్జ్ ఇచ్చిన ఉపన్యాస క్రమంలో వేద ఉపనిషత్ సాహిత్యం సంస్కృతంలో ఉన్న జానపద గేయ సంప్రదాయం (యక్షగాన సంప్రదాయం) మాత్రమే. భానుని నాటకాలు బౌద్ధుల కాలానికి చెందిన భక్తిరస కావ్యాలపైనే తన దృష్టిని కేంద్రీకరించాడు. ఆ కాలంలో జర్మనీలో విపరీత జనాకర్షణ గల భారతీయ సాహిత్యంపైన ఎంతమాత్రం ప్రస్తావించలేదు. ఈ ప్రాచీనత్వం క్రీస్తు పూర్వం వేయి సం॥ వెనక్కు వెళుతుందో ఈ ఊహాత్మక కాలానికి మునుపే రచించిన తమిళ తొలి రచన 'థొల్‌కాప్పియం'. ఇలాంటి గొప్ప రచనను సందర్భోచితంగానైనా ప్రస్తావించలేదు.

ఎడ్విన్ ఆర్నాల్డ్ తన భారతీయకావ్యం (Indian Poetry) 1884లో మహాభారతం గురించి ఉన్న రెండు పుస్తకాలు హితోపదేశం నుంచి కొన్ని వచనాలు జయదేవుని గీతగోవిందంపైన రాసిన అనువాదాల గురించి ఉన్నాయి కానీ 13వ శతాబ్దం తర్వాత రాసిన ఒక్క పద్యాన్ని కూడా మచ్చుకైనా పేర్కొనలేదు. ప్రాంతీయ భారతీయ రచనల నమూనా నిజంగానే భారతీయ సాహిత్యానికి ప్రాతినిథ్యం వహిస్తుంది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రాచార్యులు భారతదేశాన్ని ఇలాగే అర్థం చేసుకున్నారు.

కాస్పెల్ సాహిత్య విజ్ఞాన సర్వస్వం 1953 హెచ్.జి. రాబిన్ సన్ భారతీయ సాహిత్యంపై సమర్పించిన ఒక వ్యాసంలో ఇలా రాశారు. ''భారతీయ సాహిత్యం తప్పకుండా తాత్త్విక చింతన కలది మతపరమైంది''. రాబిన్ సన్ ఎంపిక చేసి కూర్చిన 'భారతీయ కావ్యపూదండ' (ఏ గార్లాండ్ ఆఫ్ ఇండియన్ పొయెట్రీ)ని రాయల్ ఇండియన్ సొసైటీ ఆఫ్ లండన్ వారు అచ్చువేశారు.

ఇందులో ఉన్న 30 పద్యాల్లో మొదటి 23 సంస్కృతానివే. ఇతర అంశాలు సంక్షిప్తీకరించిన తమిళం, ఆదిగ్రంథ్, రామచరితమానస్ మరియు కబీర్, అబ్దుల్ ఫాజల్ నుంచి కొన్ని వచనాలు, అక్బర్ మతదార్శిని కతను

కొంత తెలియజేయడానికి ఫతేపూర్ సిక్రీ బులంద్ దర్వాజాపై రాసిన శాసనాలు ఉన్నాయి. (Indian Philosophical Poetry) భారతీయ తాత్త్విక కావ్యాలు (పద్యాలు)గా శీర్షిక మార్చబడినదే తప్ప ఎటువంటి మార్పులు, కూర్పులు లేకండా ఈ పుస్తకం 1949లో న్యూయార్క్ నుంచి పునర్‌ప్రచురితమైంది.

భారతీయ రచయితలు కూడా ఉదాహరణకు పురణ్‌సింగ్ "భారతీయ సాహిత్యం తప్పనిసరిగా మత పరమైనదని" నొక్కి చెప్పాడు. పురణ్‌సింగ్ The spirit of Indian Poetry (1926) భారతీయ కావ్యాత్మలో ప్రాచ్య దేశకవిని ఒక భక్తునిగా పోల్చాడు. ఏదిఏమైనా భారతదేశంలో ఒక ప్రవాహం లాంటి లౌకిక సాహిత్యానికి తగిన గుర్తింపు లేకుండా ఉంది. దీన్ని ఎక్కడా సూచించిన దాఖలా లేదు. నిర్లక్ష్యమైన ప్రేమ, ఐహికమైన విషయాలపై ఆశ, ఇంద్రియ సంబంధమైన సుఖానుభూతిని గూర్చిన పాటలు, శృంగార (ప్రణయ) రచనా వస్తువు ప్రస్ఫుటంగా కనిపిస్తు ఇచ్చేవాటిని ప్రస్తుతిస్తున్న సాహిత్యాన్ని నిష్పక్షపాతంగా అంత సులభంగా పక్కన పెట్టలేము. దీని ప్రాచీనత్వం క్రీ.పూ. 1000 సం॥లకు వెనక్కు వెళుతుందో, ఈ ఊహాత్మక కాలానికి మునుపే రచించిన తమిళ తొలి రచన థొల్‌కాప్పియం, ఇట్టి తమిళ రచనను సందర్భోచితంగానైనా ప్రస్తావించలేదు.

ఎడ్విన్ ఆర్నాల్డ్ (Indian Poetry) భారతీయ కావ్యం 1884లో మహాభారతంపైగల రెండు పుస్తకాలపై, హితోపదేశం నుంచి కొన్ని వచనాలు, జయదేవుని గీత గోవిందంపై అనువాదాలు ఉన్నాయి కాని 13వ శతాబ్దం తర్వాత రాయబడిన ఒక్క పద్యాన్ని కూడా ఇందులో పేర్కొనలేదు. ప్రాంతీయ భారతీయ రచనల ఈ నమూనా నిజంగానే భారతీయ సాహిత్యానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రాచ్యదేశీయులు భారతదేశాన్ని ఇలానే అర్థం చేసుకున్నారు (అర్థం చేసుకున్న తీరిది).

కాస్పెల్ యొక్క సాహిత్య విజ్ఞానం సర్వస్వం 1953లో హెచ్.జి. రాబిన్‌సన్ భారతీయ సాహిత్యంపై సమర్పించిన ఒక వ్యాసంలో ఇలా రాశారు. "భారతీయ సాహిత్యం తప్పకుండా తాత్త్వికచింతన కలది, మతపరమైనది". రాబిన్‌సన్ ఎంపికచేసి కూర్చిన A Garland of Indian Poetry (భారతీయ కావ్యపూదండ).

పాశ్చాత్య పరిశోధకులు సంస్కృతం లేక పాళి తప్ప ఇతర భారతీయ సాహిత్యంపై ఏమాత్రం శ్రద్ధ చూపించలేదనటం నిజంకాదు. తిరుక్కురాళ్‌ను పోప్, రామచరిత మానస్‌ను గ్రీస్ లేక తుకారామ్ పద్యాలను ఫ్రేజర్, లేక వేమన - బ్రౌన్‌ల అనువాదాలు అంతేకాదు, ఆధునిక నవలలైన తజకి శివశంకరపిళ్ళై 'చమ్మీన్', ప్రేమ్‌చంద్ 'గోదాన్', లేక బిభుతిభూషణ్ చటర్జీ రాసిన 'పథేర్ పాంచాలి'ల అనువాదాలన్నీ పాశ్చాత్యులకి మన సాహిత్యంపై మక్కువ ఉన్నదనటానికి సాక్ష్యాలు.

చెప్పుకోదగిన పరిమాణంలో ఆధునిక భారతీయ భాషల రచనలు ఇప్పుడు ఇంగ్లీషులోను, ఇతర ముఖ్య భారతీయ భాషల్లోను అనువదింపబడి అందుబాటులో ఉన్నాయి. కాని మన సాహిత్యానంతా భారతీయ సాహిత్యంగా చూడటానికి బహుకొద్ది ప్రయత్నమే జరిగింది.

19వ శతాబ్దపు భారతీయ సాహిత్య నమూనాకు సరిపోదు. అయినప్పటికీ ప్రామాణికత ఉంది. (స్థిరత్వం ఉంది). హిందూ-బౌద్ధ భారతదేశంలో విశిష్టమైన పాత్రలను పోషించిన భాషలన్నీ భారతీయ భాషలే.

భారతదేశంలో ఏ మనిషికైనా సంస్కృతం మాతృభాషన్న సంగతి సంశయాస్పదమే. వివాదాస్పదం కానిదేమంటే భారతదేశంలో అనేక శతాబ్దాలుగా ఉన్నత వర్గీయులు దీన్ని ఉపయోగించారు. అనేక ప్రాంతాల్లో ఉన్న పండితులు, కవులు కూడా దీన్ని ఉపయోగించారు. అలానే సంస్కృతమైన పదజాలం లేకపోయినప్పటికీ 'పాళీ' భాషని అనేక ప్రాంతాల్లో ఉన్న భారతీయ ప్రజలు వాడుక భాషగా ఉపయోగించారు. అంతేకాకుండా రెండు ముఖ్య మత సంప్రదాయాలకు మధ్య మాధ్యమంగా ఉంది. ఇది ఒక నిజమైన యావత్ - భారత వ్యక్తిత్వాన్ని సంతరించుకుంది. భారతదేశంలోని మరే ఇతర భాష ఇంత అసూయ పుట్టించే స్థితిని అనుభవించలేదు.

కాని ఈ భాష పరిస్థితి ఆధునిక భారతదేశంలో సమగ్రమైన భిన్నమైన దృశ్యాన్ని సూచిస్తుంది. అనేక సంఖ్యలోగల భాషలు, కొన్ని ప్రాచీనమైనవి, మరికొన్ని కొత్తవి (అవరినతమైనవి), కొన్నికోట్ల సంఖ్యలో ప్రజలు మాట్లాడేవి, కొన్ని తక్కువ ప్రాంతాలకే పరిమితమైనవి మరికొన్ని విశాల దేశ విభాగానికి, ఇంకొన్ని పట్టణవాసులకే కృత్రిమత్వం చేయబడినవి. మరికొన్ని నిర్దుష్టమైన సాహిత్య చరిత్రగలవి. స్వల్పమైన సాహిత్య ఉత్పత్తిగలవి లేక ఇప్పటికీ విస్తృతంగా మేధావుల సమాచారానికి మాధ్యమంగా ఉండి అన్నీ సమానమైన హోదాని అర్జిస్తూ ఉంది. అలా కాకుంటే పక్క ప్రాంతపు వాటికన్నా కొంచెం ఎక్కువ హోదానే ఆర్జిస్తూ కలసి ఉండే ప్రధాన లక్షణాలు కలిగి దేశాన్ని అనేక భాషాకూటాలుగా విభజించాల్సి ఉంటుంది.

ఇటువంటి పరిస్థితుల్లో, భారతీయ ఆలోచనా ప్రతి రూపాన్ని ఒకే ఒక ఆలోచనా ప్రతిరూపంగా ఆలోచించటం ఇప్పుడు సాధ్యమౌతుందా? లేక గతంలో లేనటువంటి ముందుచూపు ప్రస్తుతం చాలా అవసరం. ఎందుకంటే, వాదించుకునే ఆలోచనలతో భారతీయ సాహిత్య దృశ్యం రణరంగంగా మారి ప్రతిభాష ఒక ప్రత్యేక భాషా కూటమికి ప్రాతినిథ్యం వహిస్తుందా?

మాథ్యూ ఆర్నాల్డ్ తన దేశస్థుల సంకుచిత మనస్తత్వాన్ని ఖండిస్తూ - ఏ కాలానికి చెందిన భారతీయ రచయితలపైనా సంకుచితమైన ప్రాంతీయాభిమానంపై అభియోగం మోపలేము. 19వ శతాబ్దపు పెద్ద రచయిత లంతా పాశ్చాత్యుల భావాలను ఆహ్వానించటానికి విదేశీ ఆలోచనా ప్రక్రియపై చూపా నిలపటానికి సంశయించ లేదు. మైఖేల్ మధుసూధనదత్తా సంస్కృతాన్ని అనుకరించే దాస్య ప్రవృత్తిని అంతటితో ముగించటానికి పూర్తి దృఢసంకల్పాన్ని కనపరచాడు. బంకింగ్ చంద్ర ఛటర్జీ భారతీయ కవులకు వారి కవిత్వానికి సంబంధించిన ప్రధానమైన నియమాలను పరిత్యజించాడు.

సెయింట్ ఆగస్టీన్ మతేతర సాహిత్యమైన గ్రీకు సాహిత్యంపై వ్యామోహపూరిత ఆకర్షణపై విజయం సాధిం చటంలో విఫలమైనందుకు తరచుగా ఏడుస్తుండే వాడు.

హిందూ జాతీయవాదపు విజేతలైన బంకింగ్ చంద్ర ఎటువంటి పరితాపం లేకుండా 'కాళిదాసు' కంటే 'షేక్స్ పియర్'ను ఒక మెట్టుపైన ఉంచాడు.

సాహిత్య విమర్శకులు తమ సాహిత్య వారసత్వాన్ని గురించి గర్వపడినప్పటికీ మన సాహిత్య విమర్శకుల్లో సాహిత్య పరదేశీయ అభిమానం లేదు.

భారతీయ సాహిత్య విమర్శ ముందుకు వెళ్ళకపోవ టానికి కారణం భారతీయ సాహిత్యంపై సంపూర్ణమైన దృష్టి లేకపోవటం వల్లనే కాని బహు సున్నితమైన విమర్శ వస్తువులు లేకపోవుట వలన కాదు.

భారతీయ సాహిత్య విమర్శకునికి తన సాహిత్య వారసత్వం తెలుసుకొని తనకు తెలిసినదంతా యూరప్ దేశీయులు భారతీయ సాహిత్యపు హావభావనల కనుగుణంగా పెట్టిన షరతులకు లోబడి ఉంది.

భారతీయ సాహిత్యంపై మన ఊహ భావనల్లోగల అసంపూర్ణతను, సరిపోనితనాన్ని నిజమని నిరూపించిన మొట్టమొదటి భారతీయ విమర్శకుడు బహుశా అరబిందోనే.

1920 ప్రాంతాల్లో 'ఆర్యా'లో భారతీయ సాహిత్యంపై వరుసగా వచ్చిన వ్యాసాల్లో ఈయన భారతీయ సాహిత్యా నికి ఒక క్రొత్త భావనాదృష్టిని ప్రవేశపెట్టాడు. తర్వాత వ్యాసాలు 'The foundation of Indian Culture' (భారతీయ సాంస్కృతిక పునాది) 1953లో స్వీకరించారు.

శ్రీ అరవిందుని ఈ వ్యాసాలు విమర్శనాత్మక ఆసక్తిని రేకెత్తిస్తూ, దీని పరిధిలో ఉంటూ ఆలోచించగల చక్కని మనసుగల్గి ప్రాథమికంగా, ప్రధానంగా, భారతీయ సాంస్కృతిక ఐక్యతను విజయవంతంగా సమర్థిస్తూ రాసినవి. శ్రీ అరవిందుని వ్యాసాలను రాస్తున్న సమయం లోనే సర్ అసుతోష్ ముఖర్జీ కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆధునిక భారతీయ భాషల విభాగం (పీఠాన్ని) స్థాపిం చాడు. ఇది ఒక ముందడుగు. ఆయన ఆలోచనల్లో భారతీయ సాహిత్య నమూనాకు ఇది ప్రతిరూపం. దీన్నే ఈయన 'జాతీయ సాహిత్యమని' తన వ్యాసాల్లో వర్ణించాడు.

ఇతని భారతీయ సాహిత్య నమూనా ప్రాంతీయ సాహిత్యాల సంఘటిత సమూహం ఆ తర్వాత అనేక భాషల్లో రాసినప్పటికీ భారతీయ సాహిత్యమంతా ఒక్కటే అని రాధాకృష్ణన్ దీన్ని సమర్థించారు.

ఈ నమూనా ఒక సవాల్లో ఉన్నా ఇప్పటికీ ఇటు భారతీయ సాహిత్య పరిశోధకులుగాని అటు మన విశ్వవిద్యాలయాలు గాని ప్రధానంగా దీన్ని భావించటం లేదు. భారతీయ సాహిత్య భావం ఒక జాతీయవాద భావమే. ఏదైతే సంఘటితమైన భావనను అందించి దేశ (Subjects) అంశాలను కలిపింది. మనకాలంలో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత కొంతమంది పరిశోధకులు పైన చెప్పిన నమూనా దేశ సమగ్రతను సాధించటానికి ఒక సాధనమని ఆలోచిస్తున్నారు.

భారతీయ సాహిత్య నమూనా ఒకవేళ రాజకీయ అవసరమైతే ఏదేమైనా వెంటనే అత్యవసరం, సాహిత్య విద్యార్థులకు ద్వితీయ అవసరం.

ఒక సాహిత్యభావనగా నిగూఢమైన అర్థం ఉండి అభ్యసిస్తున్న వాళ్ళ అన్వేషణకు యోగ్యమైనప్పటికీ సాహితీ విలువల్ని కలిగి ఆమోదయోగ్యంగా ఉండాలి.

## References :

1. Amiya Dev (1984) Comparative Indian Literature,published by Papyrus, Kolkata
2. Ahmad, Aijaz (1994) In Theory: Classes, Nations, Literatures, published by Verso Books 6 Meard Street, London.
3. Das, Sisir Kumar(1991) A History of Indian Literature, Vol.1800-1990: Western Impact/ Indian Response., published by Sahitya Academi, New Delhi,
4. K. M. George(1997) Masterpieces of India Literature(Volume - 1, 2 & 3),published by National Book Trust India, New Delhi.
5. Sujit Kumar Cheterjee (1981)* The Idea of an Indian Literature: A Book of Readings 1981 (edited) published by Central Institute of Indian Languagesn Mysore. *( A basic article from this book- a free translation was made for the Telugu readers)

★★★

# తెలుగు - లంబాడాల ప్రకృతి పొడుపు కథలు - ఒక పరిశీలన

- డా॥. లక్ష్మణ్ నాయక్ బాణోత్, ప్రిన్సిపల్, ఎన్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్, మహబూబాబాద్ జిల్లా.

సృష్టిలో అన్ని జీవుల కంటే మానవుడే అధికుడని పెద్దల మాట నగ్నసత్య ం. అందుకే మానవుడు ఆదిలో ఆదిమ మానవుడిగా జంతువులను వేటాడి ఆకలి తీర్చుకున్న దశనుంచి నేడు ఆధునిక విజ్ఞానిగా ఎదిగాడు. ఆధునిక మానవుడు విను వీధిలో విహరించినా ! ఒకసారి గతాన్ని సృశిస్తూనే మనస్సు పరిమళించి పరవశించి తృప్తి పొందుతాడు. నిరంతరం ప్రకృతిని అణువణవున అన్వేషిస్తూనే ఆస్వాదిస్తాడు, ఆనందిస్తాడు, ఆరాధిస్తాడు.

'విశ్వ ప్రకృతిని జయిండంలో వ్యక్తి శక్తి మొక్క వోయినప్పుడు సంఘశక్తిని కూర్చుకుంటాడు. యంత్రాతాలపై, తంత్రాలపై మంత్రాలపై ఆధారపడుతాడు. జీవనానందానికి కుటుంబ ప్రగతికి సామాజికాభ్యుదయానికి రాష్ట్ర సౌభాగ్యానికి పాటు పడుతూనే ఉంటాడు. ఇవి మానవునిలోని బహుముఖ స్వభావాన్ని సూచిస్తాయి. ఆనాందాభ్యుదయాలకు, ప్రగతి సౌభాగ్యాలకు మళ్లీ మూలాధారం ప్రకృతే. అందువల్ల ప్రకృతిని ఆందాలు ఆనాందాన్ని, ఆశ్చర్యాన్ని కల్గిస్తుంటాయి. ముఖ్యంగా నీలి ఆకాశం, తళుక్కుమనే చుక్కలు నిరంతరం పరిభ్రమించే సూర్యచంద్రుల తేజస్సు లంబాడాలనెక్కువగా ఆకట్టుకున్నాయి.

ప్రకృతిమాత ఒడిలోని గిరిజన లంబాదాల స్వచ్ఛమైన మనస్సులోంచి వెలువడిన లంబాడాల సాహిత్య క్షీరసాగర మేధోమథనంలో నవ్యకాంత్రుల సవ్వడిలో వెలువడిన నవ్య నవనీత సమాహారమే 'ఫాడేర్ సాక్కి' (పొడుపు కథ) నల్లని మేఘాల నుంచి కురిసే వడగండ్లు, తీగలా మెరిసి గుండెలదిరే ఉరుములతో పడే పిడుగులు, శీతాకాలంలో తుంపర తుంపరలుగా పడే మంచు చినుకులు లంబాడాలను అతిగా ఆకర్షిస్తాయి. అంతేగాక గిరులలో సంచరించే వీరికి తారస పడే రాయీ రప్ప, పుట్టలు, చలిమ, అడవిలో వారికి అందుబాటులో ఉండేగాలి, నీరు, మార్పులు వీరి మనస్సులను హత్తుకుంటాయి. తమకు పరిమితమైన వస్తువులను ఉపమానాలుగా తీసుకొని పొడుపు కథలను పొడుస్తుంటారు. మరికొందరు దాని ఆయువుపట్టును తెలుసుకొని విప్పుతుంటారు.

అంతేగాక అందరాని ఆకాశంలో కనిపించే సూర్య చంద్రలు గూర్చి ఇలా భావిస్తారు.

"పర్ బాతి ఆవె
సాంజ్ జావె
కత్రాయి పూచతో
ఓర్ ఘరేర్ జాడాకేని" (దాడో)

**భావం :**

ఉదయం వస్తాడు
సాయంత్రం పోతాడు
ఎంత అడిగినా
అతని ఇంటి జాడ చెప్పడు (సూర్యుడు)

లంబాడాలు వనచరులే అయినా ఉదయం రావడాన్ని సాయంత్రం పోవడాన్ని తెలుసుకున్న సూర్యుని చిరునామా కోసం అన్వేషణాపరమైన ఆలోచన కన్పిస్తుంది. సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని గుప్తంగా పేర్కొన్నారు. ఇంతేగాక

"ఫూల్ ఫూల్ అస్మాన్‌ఫూల్
ఓ ఫూలేమా దీజ్ ఫళ్ (రామ్ తార-దాడో-చాంద్)

**భావం :**

పూలు పూలు అంతులేని పువ్వులు
ఆ పూలలో రెండే పండ్లు
(ఆకాశం-చుక్కలు-సూర్యడు-చంద్రుడు)

ఈ పొడుపు కథల్లో లంబాడాలు అనంతమైన ఆకాశంలోని అంతులేని నక్షత్రాలను పూలుగా, సూర్యచంద్రులను రెండు పండ్లుగా ఉపమానాలు పోల్చి వర్ణించడం వీళ్లు ఎంతటి ప్రకృతి సౌందర్య ఆరాధకులో అర్థమవుతుంది. మరొక పొడుపు కథలో అందంగా కన్పించే తారలను చంద్రుణ్ణి గూర్చి ఇలా పొడుస్తుంటారు.

"సోహండి జారేమా ఎక్కజ్ కాంగ్ర" (తార - చాంద్)

**భావం :**

నూరుకుండల జొన్నల్లో ఒక్కటే రాయి

(చుక్కలు - చంద్రుడు)

"ఖండి భరి జారేమ ఎక్కజ్ కాంగ్ర" (తార - చాంద్)

**భావం :**

పుట్టెడు జొన్నల్లో ఒక్కటే రాయి

(చుక్కలు - చంద్రుడు)

లంబాడాలు అనంత ఆకాశంలో కన్పించే కోట్లాది నక్షత్రాలను నూరు కుండల - జొన్నలతోను, పుట్టెడు జొన్నలతోను, సూర్యుణ్ణి ఒక్కటే రాయితోను ఉప మానంగా పోల్చి చెప్పారు.

లంబాదాలు మొదట సంచార జీవనం సాగించారు. సంచార జీవనంలో వీరు చేసే ప్రముఖ వ్యాపారం సనాతనంలో జాజు, తర్వాత ఉప్పు సుగంధ ద్రవ్యాలు సుదూర ప్రాంతాల నుండి వేలకొద్ది ఎడ్లపై సంచుల్లో అవసరమున్న చోటికి తరలించేవారు. ఎప్పుడైతే బ్రిటీషు పరిపాలనా కాలంలో రైళ్లు, లారీలు మొదలైన వాహనాలు పుట్టాయో ఇది అభివృద్దో అయినా వీరి జీవనానికి ఒక పెద్ద గొడ్డలి పెట్టు అయింది.

దక్షిణ భారతదేశానికి వలస వచ్చిన వృద్ధులు ఇప్పటికీ చెబుతుంటారు. "వేలాది పశువులు ఉండేవని సరకులను వీటిపై గోనె సంచుల్లో సరఫరా చేసేవాళ్ళం. వాహనాల సౌకర్యం ఎక్కువైనందున మా వ్యాపారం సన్నగిల్లినందున ఏఏ ప్రాంతాల్లో సంచరిస్తున్నామో ఆయా కొండ, అడవి ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పరచుకొని తండ ఒక గుంపుగా నివాసం చేస్తూ మా జీవనోపాధికి వ్యవసాయం ప్రధానవృత్తిగా అడవిలో దొరికే ఔషధ ధాన్యాలు చిల్ల గింజలు, జీడి గింజలు, ఇప్పపూవు, ఇప్పపరక మొదలైనవి సేకరించి అమ్ముకొని సహాయవృత్తిగా జీవనం సాగిస్తున్నాం" అని అంటారు.

అయితే వీళ్లు ప్రధాన వృత్తిగా ఎన్నుకున్న వ్యవ సాయంలో ఎక్కువ పునాస అనగా వర్షాధారమైన మొక్క జొన్నలు, సజ్జె మొదలైన పంటలపై ఆధారపడుతున్నారు. వీళ్లకు జొన్నరొట్టెలన్న అమితమైన ప్రేమ. వీళ్లు సద్దిగా కట్టుకొన్న రొట్టెలతో పాటు ఉల్లిగడ్డలు ఉండే వారం రోజుల దాక జీవన బత్తెం కొనసాగుతుంది.

అందుకే లంబాడాలు నక్షత్రాలను చీకట్లో చూస్తే వీళ్లు పండించే తళుకులీనె తెల్లజొన్నల వలె కన్పించాయి. ఆరబోసిన జొన్నల్లో చంద్రుడు ఓ తెల్లని రాయిలా సాక్షాత్కరించాడు. ఆ రోజుల్లోని కొలమానం జానపదులతో పాటు లంబాడాలు వ్యాపార జీవనం సాగించినవారు కాబట్టి గుర్తుంచుకున్నారు. సోల, తవ్వెడు, కుంచెడు, కుండపల్లా, పుట్టెడు మొదలైన ధాన్యం కొలమానాలు బహుశా ఈతరం వారికి తెలియదు. రెండు సోలలకు ఒక తవ్వెడు, రెండు తవ్వలకు ఒక మానెడు, రెండు మానెలకు ఒక అడ్డెడు. రెండున్నర అడ్డలకు ఒక కుంచెడు. రెండు కుంచాలకు ఒక కుండెడు అంటారు. ఐదు కుండలకు ఒక బస్తా ఎనిమిది బస్తాలకు ఒక పుట్టి అని పిలుస్తారు.

ఈ పొడుపు కథల్లో కుండ, పుట్టిని పేర్కొనడం వల్ల వారి ప్రకృతి ఆరాధనతోపాటు, కొలమానాన్ని అనుభవ సారాన్ని పొడుపు కథల్లో భద్రపరచడంలో వీళ్ల దూరదృష్టి కూడా స్పష్టమవుతుంది. మరో పొడుపు కథలో...

"ఝూంకి తోరిన్ - తోదే వాళో కూణ్
ధొళయ బళదేన్ - డోరే వాళ్ కూణ్
పదోజే మోకెన్ - పాడేవాళో కూణ్

(తార - జనవర్ - సాప్)

భావం : మోరిసె బీరకాయను తెంపేదెవరు
దొళయ ఎద్దును సాకేదెవరు
పడి ఉన్న మోకును ఎత్తేదెవరు

(చుక్కలు - సింహం - పాము)

"ఝూడ్ భరన్ పూల్ కత్ర మారతి టుటేని" (తార)

**భావం :**

చెట్టునిండా పూలు ఎంత కొట్టినా రాలవు (చుక్కలు)

లంబాడాలకు ప్రకృతిలోని ప్రతి అణువును పరిశీలించే శక్తి ఉందని చెప్పవచ్చు. వీళ్లు గిరివాసులు ఏదో ఒక పెద్ద చెట్టు కింద అమావాస్య చీకట్లో నిద్రించడానికి

ఉపక్రమించే సమయంలో ఆకాశాన్ని చూసి పరిశీలించారు. నింగిన ఉన్న చుక్కలన్నీ చీకటి కమ్ము కున్న చెట్టు చుట్టు బాగా విరిసన పూలుగా నిండుగా అందమైన దృశ్యాన్ని దర్శించారు. చుక్కలు అందితే వాటిని తెంపుకోవాలని ఆశ కల్గించింది కానీ.. అందేవి కావు. అందుకని రాళ్లతో కొడితే రాలుతాయని ఆశించారు. అది కూడా నెరవేరని లంబాడా కవి హృదయం స్పందించి ఇలాంటి పొడుపు కథలను అల్లింది. మరొక సందర్భంలో మిలమిల మెరిసె బీరకాయలతో తనివి తీర పోల్చుకొని చివరకు మరి తెంపే వారెవరు? అని ప్రశ్నించారు. ఆనందంగా అందాన్ని ఆస్వాదించారు.

"హుజురే హుజుర్
దేఖుంతో ఘణ్ దూర్
వడుంతో చకణా చూర్" (విజళి)

**భావం :**

హుజుర్ ఓ హుజుర్
చూస్తే ఎంతో దూరం
పడితే ముక్కలు ముక్కలే (పిడుగు)

ఆకాశం గర్జిస్తే మేఘాలు వర్షిస్తే గుండెలదిరే ఉరుము లతో కూడిన పిడుగులు పడితే ఆ ప్రాంతమంతా సర్వ నాశనం అవుతుందని వీళ్ళ భావన. పిడుగులో చలిపిడుగు కూడా ఉంటుంది. కానీ...! వీళ్ల దృష్టి అగ్గిపిడుగు మీదనే ఉంది. మేఘాలు మబ్బులుగా కమ్మినపుడు ఇలా అంటారు.

"ధర్తి అవడ కాబ్జో - ఓనె మారో సక్ర
ఓనె వటాయి చీల్
ఓనె కత్తె మెలన్ ఖాది (వాజళేమ)

**భావం :**

భూమి అంత తాబేలు
దాన్ని డేగ చంపింది
దాన్ని గద్ద ఎత్తుకెళ్ళింది
దాన్ని ఎక్కడ పెట్టి తిన్నది (మబ్బుల్లో)

గిరిజనులైన లంబాడాలు భూమి గుండ్రంగా ఉం దనేది గ్రహించారు. అందుకే తాబేలుతో పోల్చారు. అంతేకాదు నీళ్లు ఆవిరిగా డేగ, గ్రద్దలా పైకి వెళ్లి మేఘంలా అవటం, అది అక్కడి నుండి కురియటం తెలియటం విజ్ఞానశాస్త్ర పరంగా కూడా ఎదిగిన వారుగానే కన్పిస్తారు.

"ఏక్ ఫళ్ ఓ ఫళేర్ తీస్ చర్కి
పం చర్కికాళి, పం చర్కి ధ్వాళి"
(అందరో-చంద్రో)

**భావం :**

ఒక పండుకు ముప్పయి బద్దలు
పదిహేను బద్దలు నలుపు
పదిహేను బద్దలు తెలుపు
(అమావాస్య - పున్నమి)

"ఏక్ ఝాడ్ ఓ ఝాడేర్
బారె డ్వాళ తీస్‌పాన్"
(ఏక్ వరస్ - బారెమీన తీస్‌దాడ్)

**భావం :**

ఒక చెట్టు ఆ చెట్టుకు
పన్నెండు కొమ్మలు ముప్పది ఆకులు
(ఒక సంవత్సరం 12 నెలలు - 30 రోజులు)

కాల చక్రాన్ని అనుభవ గమనంలో గణించిన లంబాడాల విజ్ఞానానికి ఒక ప్రతీక లంబాడాలు జోతిష్య శాస్త్రంలోని కాలగమనంలోని అంశాలు చక్కగా గమ నించారు. లంబాడాలు మొదటి పొడుపు కథలో ఒక పండును 30 ముక్కలు చేసిన వాటిలో 15 తెలుపు, 15 నలుపు మొత్తం కలిసి ముప్పది రోజులు అంటే ఒక నెల. నెలలోని తెలుగు రంగును సూచించే పదిహేను రోజులు శుక్లపక్ష పున్నమి రోజులు. 15 నలుపు అంటే నెలలోని కృష్ణపక్షంలోని అమావాస్య వరకు అని గుర్తించారు. అంతేగాక ఒక చెట్టు చెట్టు అంటే ఒక సంవత్సరం అనియు 12 కొమ్మలంటే నెలలనియు, అందులో ముప్పయి ఆకులు అంటే ముప్పయి రోజులు అనే అంతరార్థాన్ని గ్రహించిన లంబాడాలు పొడుపు కథల్లో చెప్పుకుంటారు.

పన్నెండు దొప్పలు నెలలుగా 30 విత్తనాలు రోజులుగా ఉపమానాలుగా చెప్పారు. ఇది వీళ్ల విస్తృత పరిశీలనకు తార్కాణం.

"ఏక్ జనావరేర్ తీన్సే పాంచ్ పర్ సాట్ పాంక్
బారె టాంగే ఎక్కజ్ ముండి
(365 దాడ్ - 12 మీన - ఏక్ వరస్)

భావం :

ఒక సింహానికి 365 రెక్కలు
పన్నెండు కాళ్లు ఒక తల
(365 రోజులు - 12 నెలలు - 1 సంవత్సరం)

లంబాడాలు వనచరులు కావడం వల్ల కాలచక్రాన్ని అడవికి రాజుయైన సింహంతో పోల్చి ఉపమానాలు చూపడం విశేషం. సింహం తల ఒక్కటే తలను ఒక సంవత్సరంగా, 365 రెక్కలు రోజులుగా, 12 కాళ్లను నెలలుగా లేని వాటిని చేర్చి ఉపమానాలుగా చేర్చడం వాళ్లకే చెల్లింది.

"బారె ఘోడ్ ఆయే
చార్ పాణి పీగే
చార్ పీయే నపీయెజుఁడగర్గే
చార్ భడ్కన్ డగర్గే"
(వర్సళో - సింయాళో - ఉందాలో)

భావం :

పన్నెండు గుర్రాలు వచ్చినవి
నాలుగు నీళ్లు తాగి వెళ్లె
నాలుగు తాగి తాగనట్లు వెళ్లె
నాలుగు బెదురుతూ వెళ్లె
(వానాకాలం, సీతాకాలం, ఎండాకాలం)

ఒక సంవత్సరంలో వచ్చే పన్నెండు నెలలు పన్నెండు గుర్రాలుగా ఉపమానంతో వర్ణించారు. ఇందులో నాలుగు నీళ్లు తాగాయని, మరో నాలుగు నీళ్లు తాగలేవని, ఇంకో నాలుగు బెదిరాయని ఈ అంశం ఎంత ఊహకందని ఉపమానాలో ఇది చాలా లోతైన ఆలోచన చేయగా వానాకాలం, చలికాలం, ఎండాకాలం అని అర్థమవుతున్నాయి. ఆయా కాలాలకు అనుగుణంగా గుణాలను గూఢంగా లంబాడాలు మెదడుకు మేత పెడుతుంటారు. లంబాడా సమాజంలో రాత్రి సమయానికి ప్రాచీనకాలం నుంచి శుభకార్యాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.

"బగర్ బలావణి !
బగర్ చలావిణి !
ఉన ఆవతో !
వాయ భాందేని" (రాత్)

భావం :

పిలవకున్నా! పేరంటానికి వస్తుంది
అది రాకుంటే !
పెళ్లే జరగదు (రాత్రి)

లంబాడాలు పెళ్లిళ్లు రాత్రిళ్లే జరుపుకుంటారు. 'పెళ్లి'ని గురించి "తండా సంస్కృతీ సంప్రదాయాలు" అనే అధ్యాయంలో సమగ్రంగా విశ్లేషించే ప్రయత్నం చేశాను.

మనం ఏ కార్యం చేయాలన్న బంధు-మిత్రులను తప్పనిసరిగా ఆహ్వానిస్తాం. వారిలో కొంతరు తప్పక వస్తారు. మరికొందరు రాకపోవచ్చు. కాని దానికి భిన్నంగా పై పొడుపు కథలో ముఖ్య అతిధి పిలవకున్నా పెళ్లికి వస్తుందని ప్రకృతి ప్రసాదమైన రాత్రిని అతిథితో సంకేతిస్తున్నారు. లంబాడాలు రాత్రి లేనిదే పెళ్లికాదు అనే అంశాన్ని రూఢిగా చెబుతున్నారు.

## ముగింపు :

లంబాడాలు ఈ విధంగా తమ చుట్టూ ఉన్న ప్రకృతి పరమైన ఆకాశంలోని సూర్యచంద్రాది నక్షత్రాలను, కురిసే మేఘం మెరిసే మెరుపు. ఆకర్షించే గగనతల రమణీయత్వాన్ని దర్శించారు. రాయి-రప్పా, పుట్ట, చెట్టూ, గాలి, నీడ, నిప్పు, నీరు, రాత్రి, పగలు మొదలైన వాటి ద్వారా అనుభవాన్ని, ఆహ్లాదాల్ని పొందారు. ప్రకృతిపరమైన పొడుపు కథల్లో వాళ్ల సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం పడుతున్నాయి.

## ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆచార్య కాసిరెడ్డి, తెలుగు పొడుపు కథలు, పుట 163.
2. డా॥. జనపాల శంకరయ్య, తెలుగు లంబాడీల గేయ సాహిత్యం, పుట 267.

★

BHAVAVEENA
Vol. 21, Issue. 12, December 2024
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# జానపద సాహిత్యం - జంగం కథలు

- డా॥. మరపతి మాంతయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ (తెలుగు), తారా ప్రభుత్వ కళాశాల(అటానమస్), సంగారెడ్డి.

## ఉపోద్ఘాతము :

"జనపదం" అంటే చిన్న పల్లెటూరు. లేదా పదిమంది కలిసి నివసించే ప్రాంతం. వారికి సంబధించింది జానపదం. ప్రకృతికి సమీపంగా నివసించే జీవితాలకు సంబంధించిన సాహిత్యం "జానపద సాహిత్యం". జానపదుల సంస్కృతీ సాంప్రదాయాలు, ఆచార్య వ్యవహారాలు, అలవాట్లు, ఆటలు, పాటలు, మొదలైన విషయాలను తెలిపే సాహిత్యం "జానపద సాహిత్యం".

జానపద సాహిత్యంలో మౌఖిక రూపంలో వెలువడిన సాహిత్యం తరతరాలుగా, పరంపరా నుగతంగా, ఒక తరం నుండి మరో తరానికి ప్రసరింపబడి, విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది. దీనిలో పురాణాలు, ఇతిహాసాలు, కథలు, సామెతలు, పాటలు మొదలైనవి ఉంటాయి.

## జంగం కథ - నిర్వచనం :

"జనానామ్పదం జానపదం" అని జానపద శబ్దానికి నిర్వచనం. జానపదుల సంస్కృతిని, వారి కళలను పాల్కురికి సోమన, అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణుడు మొదలైన కవులుతెలుగు సాహిత్యంలో విశేషంగా ప్రస్తావించారు. జానపదులు గేయరూపంలో పాడే కథలు కొన్ని ప్రదర్శన అర్హతను కూడా కలిగి వున్నాయి. జానపద కథకుడు కాలికి గజ్జె కట్టి చేతిలో వాద్యములు ధరించి, పదవిన్యాసంతో ప్రజల మధ్య గానం చేస్తాడు. ఈ విధంగా గానం చేసే కళలలో ఒక్కటి "జంగం కథ".

## బసవేశ్వరుని కాలంలో జంగం కథలు :

12వ శతాబ్దంలో బసవేశ్వరుడు ప్రతినిత్యం లక్షా తొంభై ఆరు వేల జంగములకు "దాసోహం" చేసేవాడని "బసవపురాణం" ద్వారా తెలుస్తుంది. వర్ణాశ్రమ ధర్మాలను నిరసించిన బసవేశ్వరుడు తాను వీరశైవ ధర్మ లాంఛన మైన ఇష్ట లింగాన్ని ధరించి, శివారాధనకు భక్తి గల వారందరూ అర్హులేనని కులాలకు అతీతంగా అందరికీ ఇష్టలింగాన్ని ధరింపజేస్తాడు. వారికి శివుని పట్ల భక్తి కలిగించడానికి జంగములను నియమించాడు. వారు గేయ రూపంలో చెప్పిన కథలు "జంగం కథలు"గా ప్రసిద్ధి కెక్కినాయి.

వీరశైవంలో అష్టావరణములకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. అవి 1. గురు 2. లింగ 3. జంగమ 4. విభూతి 5. రుద్రాక్ష 6. మంత్ర 7 పాదోదక 8 ప్రసాదములు. వీటిలో "జంగమము" అనగా సాక్షాత్తు శివస్వరూపమే. శివుని మహాత్మ్యమును తెలుపుతూ, కీర్తనలు, కథల రూపంలో వివరించేవారు. లింగధారులైన భక్తులందరు "జంగం కథల"ను ఆసక్తిగా వినేవారు.

శైవాభిమానులైన జానపద గాయకులు వీరశైవ మత ప్రచారం చేస్తూ,మహిమాన్వితులైన శివ భక్తుల గాథలను గేయరూపంలో వివరించేవారు. ఈ విధంగా చెప్పబడిన కథలన్నీ "జంగంకథలు"గా పేర్కొనబడ్డాయి.

## పాల్కురికి సోమన కాలం నాటికే జంగం కథలు:

పాల్కురికి సోమన కాలం నాటికే జంగములు శివ కథలను పాటలుగా పాడే వారని "పండితారాధ్య చరిత్ర" ద్వారా తెలుస్తుంది. పండితారాధ్య చరిత్రలోని "పర్వత ప్రకరణం"లో శ్రీగిరికి పాదయాత్రగా వెళ్ళే భక్తుల వరుస లను వర్ణించిన సోమనాథుడు జంగముల వరుసలను వర్ణించాడు.

"మెల్లని నడవులు మృదు భాషణములు
వల్లభత్వములు చిత్తోల్లాసములును
భక్తి శృంగారముల్ ప్రభుశక్తులును, వి
రక్తి భావములునారాధ్య సంపదలు,
జనమనోహరమగు శాసనమహిమ
బొనరారు లాంఛనంబులు, నైజముగను
మానుగానొక్కొక్క మండలియనగ
బూని యెంతయు జగత్ పూజ్యత దనర
నభిరమ్య లీలదుల్కాడంగనిట్లు
లుభయ జంగమకోటులొక్కట నడువ" అనియు,

మిండ జంగములని గూర్చి వర్ణిస్తూ
'పొనరు కస్తురి మృగంబుల క్రమంబునను
జనులకు లోక వాసన లొసగుచును
దేవ దేవేశు భోగావతారముల
దనుజ మనోధనములచట హరింపుచును
ననుషక్త లింగ నిరంతర సావ
ధాన తత్పరమై తత్ప్రసాద ప్ర
లీన భోగోప భోగానంద సౌఖ్య
మండిత సకల సమగ్రత మెరసి" రని మిండ జంగమకోట్లు మెల్లగా నడిచారని ప్రస్తావించాడు. దీనిలో జంగములైనవారు శివకథలో, శివభక్తుల కథలనో వివరించేవారని ఊహించవచ్చు.

**పిచ్చుకకుంట్ల వరుసల నడకలను వర్ణిస్తూ...**

"ఏలయా యిందులో నెవ్వరే కరుణ
నాలించి యక్కటా యనుచు మాయట్టి
దీనుల, మరియొక్క దేశంబులకును
బోనీక వృత్తులు, భూములు, గన్నె
దానములు, హిరణ్యదానముల్, వస్త్ర
దానముల్, మరి యన్నదానంబు, లెక్క
బోతుల, నెడ్లను, బోలుగనిచ్చు
దాత మా బసవన దండ నాయకుని
భూమిలో బోలెడు స్వామి భక్తు%శీ%డు
దామరియొకడు లేడె మల్లినాథ
దానమొసంగరే ధర్మాత్ములార" అని బసవన, కరికాల చోళుడు, సిరియాల శెట్టి, అరియమరాజు, ఏకాధి నాథుడు, చేరమ రాయడు, సింధుబల్లహుడు, వీర చోడుడు, కరయూరి చోడుడు, శివలింగ దేవుడు, సిద్ధ రామయ్య, సవరద నాచయ్య, మొదలగు దాసపరులైన జంగములను, వారి కార్యా చరణాన్ని కథలుగా కీర్తించారు.

సుంకరి బసవయ్య, సురియ చౌడయ్య, శంకర దాసయ్య, లేనక మంచయ్య, దేవర దాసయ్య, తెలుగు బొమ్మయ్య, బావూరి బ్రహ్మయ్య బాచి రాజయ్య, మొదలగు స్వామి భక్తులైన జంగముల వీర మాహేశ్వర వీర వ్రతాచారాన్ని కీర్తిస్తారు.

ఈ విధంగా జంగముల మహత్మ్యమును కథలుగా పాడుతూ, "తార మొసంగరే యనుచు, నితర ధార్మికుల నిట్లేన్నుచును మరియు, బ్రీతి చూపుచు, భక్తి పరుల వేడుచును, వచ్చుచు, వరుస భావనము సేయుచును, పెల్లేగుదేరు" అని పిచ్చుక గుంటల వరుసలను వర్ణిస్తాడు సోమనాథుడు.

దీనిని బట్టి చూడగా సోమన నాటికే శివ భక్త కథలను జంగములు జంగములు పాడేవారని తెలుస్తుంది. జంగమ కథలను జంగములే కాకుండా ఇతరులు కూడా పాడుతుండేవారని తెలుస్తుంది. అందువలన "జంగం" కథలు అనే అర్థము "జంగములచే చెప్పబడిన కథలు" అనే అర్థంతో కాకుండా "జంగములను" గురించి చెప్పే కథలు అని కూడా ప్రస్ఫుటమవుతుంది. వివిధ గాథలను గాన రూపంలో ప్రచారం చేసే పిచ్చు కుంట్లు, మోదాటి గొల్లలు, ఎర్ర గొల్లలు కురుమలు, మొదలగు తెగలవారు శైవులని చెప్పవచ్చు. అంటే శివుని ఆరాధించే వారని తెలుస్తుంది. పిచ్చకుంట్ల వారి మూల పురుషుడైన కుంటి మల్లన్న శ్రీ గిరి మల్లేశ్వరుని అనుగ్రహంతో జన్మించిన వారు. కురుమలకు, గొల్లలకు మూల పురుషుడైన కొమరెల్లి మల్లన్న శివ స్వరూపుడే.

## జంగం కథలను ప్రచారం చేసిన వీరముష్టులు :

జంగం కథలను, కన్యకా పరమేశ్వరి గాథలను ప్రచారం చేసే వీరముష్టులు, తెలంగాణ ప్రాంతంలో విశేషంగా కనిపించే శారదకాండ్రు కూడా శివుని ఆరాధించే వారే. వీరముష్టులు వీరశైవాచార పరాయణులై, ఆత్మ హననం, శరీరభాగాలలోశస్త్రములను గ్రుచ్చుకోవడం మొదలగు వీర కార్యాచరణం చేయడంలో ప్రసిద్ధులు.

ఈ విధంగా జానపద గాథలను గేయ రూపంలో ప్రచారం చేసేవారు చాలామంది శివారాధకులే. కావున వీరు ప్రచారం చేసే గాథలన్నీశైవ సంబంధ గాథలే. అవి శివ భక్తాగ్రేసరులైన జంగములయొక్క కథలని చెప్పవచ్చు. ఈ కారణం చేత వీటికి "జంగంకథలు" అనే పేరు వచ్చిందని పేర్కొనవచ్చు.

డా. బిరుదరాజు రామరాజు గారు జంగములను గూర్చి వివరిస్తూ, "జంగములందరును శైవులు. వీరు

చెప్పెడి కథలకు జంగమ కథలని పేరు. జంగం కథల వరుస రగడకు సమీపముగా నుండును.

జంగములు తొలుత శైవ సంబంధములగు కథలనే చెప్పెడి వారైనను రాను రాను శైవేతర జంగం కథలను కూడా చెప్పుచున్నారు. దేశింగు రాజు వంటి చారిత్రక గేయములు కొన్ని జంగమ కథల వరుసలందున్నట్టివే. విరాటపర్వము జంగం కథ, భళ్లాల జంగం కథ, సిరియాళ జంగం కథ, దేవయాని జంగం కథ, వామన విజయము జంగం కథ, అంబరీశోపాఖ్యానము జంగం కథల వంటి కథలను వీరు చెప్పెదరు. వీరశైవమునకు తగిన యావేశము వీరికుండును. కనుక జంగం కథలు కూడా నీ యావేశమునకు సరిపోవునట్టి వరుసలో నుండుటచే వీరు కథలు చెప్పునపుడుత్సాహజనకముగా నుండు'' నని విశదీకరించారు.

ఈ విశదీకరణను బట్టి జంగం వారు చెప్పే శివ సంబంధమైన కథలైనా, ఇతర కథలైనా వాటిని ''జంగం కథలు''గా పేర్కొన వచ్చునని తెలుస్తుంది.

**ముగింపు :**

''జంగం కథలు'' జానపద గేయ సాహిత్యంలో ''వీరశైవం'' బహుళ ప్రాచుర్యంలో ఉన్న నాటి నుండి విశేష ఆదరణ పొందాయి. ఆ నాడు శివ భక్తుల గాథలను పాటల రూపంలో ప్రచారం చేసిన గాథలన్నీ జంగం కథలే. శివ భక్త వరుల మహాత్మ్యం కథనం చేసే గాథలే జంగం కథలలో కనిపిస్తుంటాయి. జంగములు ఉదర పోషణార్థమై శైవ గాథలను పాడి, యాచక వృత్తిని అవలంబించినట్లు తెలుస్తుంది. ఈ విధంగా జంగములు చెప్పే కథలను ''జంగం కథలు'' గా పేర్కొనవచ్చును.

**ఆధార గ్రంథాలు :**

1. బసవ పురాణము - పాల్కురికి సోమనాథుడు (తెలుగు విశ్వ విద్యాలయం వారి ప్రచురణ)
2. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథుడు (తెలుగు విశ్వ విద్యాలయం వారి ప్రచురణ)
3. తెలుగు జానపద గేయ సాహిత్యం - బిరుదరాజు రామరాజు (జానపద విజ్ఞాన ప్రచురణలు)
4. తెలుగు వారి జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి (తెలుగు విశ్వ విద్యాలయం వారి ప్రచురణ)
5. తెలుగు జానపద గేయ గాథలు - ఆచార్య నాయని కృష్ణ కుమారి (తెలుగు అకాడమి వారి ప్రచురణ)

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలంగాణ సాహిత్యములో వర్తక వాణిజ్య వృత్తులు, విశేషాలు

– **డా॥. జి. శ్రీనివాసరావు,** అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం తారా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), సంగారెడ్డి.

జీవితం సాహిత్యం ఎప్పుడూ విడివిడిగా ఉండవు. జీవితం నుండి సాహిత్యం పుడుతుంది. సాహిత్యంలో జీవితం ప్రతిఫలిస్తుంది. తెలంగాణ ప్రజల జీవనాధార మైన వృత్తులు తెలంగాణ కవుల కావ్యాలలో ప్రతి ఫలించాయి. వర్తక వాణిజ్య వృత్తులు అలాంటివే.

వర్తకం, వాణిజ్యం అనే రెండు మాటలను పరికిస్తే వర్తకం అంటే కేవలం కొనుగోలు, అమ్మకాలకు సంబంధిం చిన వ్యాపార ప్రక్రియ. వాణిజ్యం అనేమాట విస్తృతార్థం కలది. కొనుగోలు, అమ్మకాలతో బాటు వర్తక సదుపాయా లైన బ్యాంకింగ్, గిడ్డంగుల ఏర్పాటు రవాణా, బీమా వంటివి కూడా కలిగి ఉండటం. వర్తకమనేది వాణిజ్యంలో ఒకభాగం. వర్తకం వాణిజ్యానికి ప్రధాన ఉద్దేశ్యం.

శ్రీకృష్ణుడు భగవద్గీతలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణముల గురించి ప్రస్తావించాడు. వైశ్యుల ప్రధాన వృత్తి వర్తక వాణిజ్యములు. వర్ణము-కులము-వృత్తులు విడదీయరానంతగా కలిసి ఉంటాయి. ఆధునిక కాలంలో ఫలానా కులం వారు ఫలానా వృత్తి మాత్రమే చేయాలనే నియమం లేదు.

వర్తకములు చేయువారు పలురకములు. తాము ఉత్పత్తి చేసిన వస్తువులను తామే అమ్ముకుని జీవనము సాగించువారు కొందరైతే, ఉత్పత్తిదారుల నుండి వస్తువు లను కొనుగోలు చేసి అధిక లాభాలకు అమ్ముకొనెడి వారు మరికొందరు.

భాగవతంలో మనకు వ్రేపల్లెలోని గోపికలు తాము తిని, త్రాగగా మిగిలిన పాలు, పెరుగు, వెన్న, మీగడలను మధురానగరిలో విక్రయిస్తూ జీవనం గడిపేవారని చెప్పబడింది. ప్రతిరోజు పండ్లను విక్రయించే ఒక స్త్రీ చిన్నికృష్ణునికి ఉచితంగా ఇస్తుండేదనీ చెప్పబడింది. భారతంలో సత్యవతి యమునా నదిపై పడవవేస్తూ జీవనం సాగించేదని తెలుస్తుంది. అతిరథుడు(కర్ణుని పెంపుడు తండ్రి)రథములు తయారు చేసి జీవనం సాగించేవాడని తెలుస్తుంది. పూర్వము రాజుల కాలంలో గుఱ్ఱముల వ్యాపారము, వస్త్రముల వ్యాపారము, రత్నములు, సుగంధ ద్రవ్యముల వ్యాపారములు విరివిగా జరిగేవని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తుంది.

పూర్వము వస్తుమార్పిడి పద్ధతి ఉండేది. ధాన్యము పండించిన రైతు అంగడికి వెళ్ళి ధాన్యము నిచ్చి తనకు కావలసిన సరుకులు తెచ్చుకొనేవాడు. అలాగే పద్మశాలీలు తాము నేచిన వస్త్రములు, కుమ్మరులు తాము చేసిన కుండలు, గౌండ్లవారు తాము గీసిన కల్లును, అడవిలో నివసించే వారు అటవీ ఉత్పత్తులు మొదలైన వాటిని అంగళ్ళకు తెచ్చి అమ్ముకొనేవారు. వారమున కొకమారు జరుగు సంతలలో వస్తువులు అమ్ముకొను ఒక స్త్రీ గురించి సురవరం ప్రతాపరెడ్డిగారు ఆంధ్రుల సాంఘిక చరిత్రలో ఉటంకించిన పద్యం చూస్తే

......మూటెడు ప్రాలకు నూనె సంతలో
గొన జనుదెంచి బియ్యమునకున్ సరితైలము పోయుమన్న నా
తని పలుకెవ్వరున్ వినక.......

(సురవరం ప్రతాపరెడ్డి:76)

ఏడు మానికల బియ్యానికి ఒక మానెడు నూనె ఇవ్వవలెను. అది అప్పటి బజారు ధర.

క్రీడాభిరామంలో వినుకొండ వల్లభరాయడు ఒక స్త్రీ ఓరుగల్లులో సంపెంగ నూనె అమ్మడాన్ని ఎంత మధురంగా వర్ణించాడో చూద్దాం.

.....అట ముందట శతానందగేహినీ కరరుహ ప్రరోహ శిఖర ముఖర వీణా క్వాణ పాణింధమంబైన మధురస్వరంబున

(వినుకొండ వల్లభరాయడు:93)

విజ్జోడు పడ నిడ్డ వెంట్రుక జందెంబు
వలి గుబ్బ పాలిండ్ల కెలకు లొరయ,
గర మూలమున వెండి మొరవంక కడియంబు

మూడు మూలల లింగముద్ర లొత్త,
జంగాళముగ బింజె సవరించి కట్టిన
మడు గొంటి పొరను లో దడలు మెఱయ,
బలితంపు విచ్చుటాకుల దుద్దు గమ్మలు
నిద్దంపు జెక్కుల నీడ జూడ,
నోరుగంటి పురంబులో, నోర గ్రంత
బెద్ద యెలుగున నమ్మె సంపెంగ నూనె,
కోకిలము పంచమ శ్రుతి గొసరినట్లు
కనుమ యవ్వలి దేశంబు కరణకాంత
(వినుకొండ వల్లభరాయడు:93)

ఒక కరణకాంత కోకిల పంచమ స్వరంతో సంపంగి నూనె అమ్మిందని చెప్పడం చమత్కారంగా ఉంది.

అట్లే వస్త్రములు కుట్టడమనే వృత్తిని జీవనాధారంగా గల దర్జీని గురించి క్రీడాభిరామంలో ఇలా వర్ణింపబడింది.

కొలుచును, జేన వెట్టు, గుచ కుంభ యుగం బెగడిగ్గ గన్ను గ్రే
వల బరికించు గక్షముల వైచును దృష్టులు మాటిమాటికిన్
గలికితలంబునం దఱచుగా నగు సొచిక పల్లవుండు, గం
చెల వెస గుట్టి యీడు వెల చేడియకున్, విషయాభి లాషియై
(వినుకొండ వల్లభరాయడు:94)

క్రీడాభిరామంలో కవి వేశ్యావృత్తి సహితం వారి జీవనాధారమైన వ్యాపారవృత్తియని చెప్పబడింది.

సింహాసన ద్వాత్రింశికలో 8వ సాలభంజిక చెప్పిన కథలో కొరవి గోపరాజు

అయ్యెడ నర్కుని మండల
మయ్యచలముడిగ్గి పశ్చిమాంబుధి సొచ్చెన్
వయ్యంది గాచి కమ్మరి
చయ్యన బదనిచ్చునుక్కు చక్రము మాడ్కిన్
(కొరవి గోపరాజు:164)

అని చెప్పిన పద్యంలో కమ్మరి వయ్యంది(కొలిమి)లో కాల్చిన ఉక్కు చక్రమును ఉపమానంగా వాడటం జరిగింది. ఇనుముతో రకరకముల పనిముట్లు, ఆయుధములు తయారు చేసి అమ్మడం కమ్మరివాండ్ల వృత్తి. ఆ వృత్తి వారి జీవనాధారమై ఉన్నదని తెలుస్తుంది. పూర్వము రాజులకు పొరుగు రాజులతో ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఆయుధ తయారీ పనులు ఈ కమ్మరి వారి వృత్తిలో భాగమే.

తెలంగాణ ప్రాంతమున బట్టల వ్యాపారమునదే అగ్రస్థానము. రుద్రమదేవి కాలమున సన్నని నూలు బట్టలు మహారాజులకు అమ్మేవారని తెలుస్తుంది. ఇంటింట రాట్నమాడుచుండెడిది. కదురాడినగాని, కవ్వమాడదని సామెత. స్త్రీలు సహితం ప్రతి యింట రాట్నము వడుకువారు తమ అవసరాలకు సరిపోగా మిగిలిన దారపు కండెలను అమ్ముకునేవారు.

"రసికుడు పోవడు పలనా
డెసగంగారంభయైన ఏకులెవడకున్'' అనేది శ్రీనాథుని చాటుపద్యం. ఒక్క పలనాడులోనేగాదు తెలంగాణలో కూడా ఇదే స్థితి.

తెలుగువారు సముద్ర వ్యాపారమును కూడా విశేషముగా చేశారని తెలుస్తుంది. వేమారెడ్డి తమ్ముడు మల్లారెడ్డి చేసిన సముద్ర వ్యాపారము గురించి ఆంధ్రుల సాంఘిక చరిత్రలో సురవరంవారు చెప్పారు.

బాహాదర్పమునన్ ప్రతీపధరణీ పాలావళిం దోలి, యు
త్సాహోదగ్రుడు మోటుపల్లిగొని సప్తద్వీప సద్వస్తు సం
దోహంబున్‌తనకిచ్చునెచ్చెలి సముద్రుం బ్రీతి కావించుచున్
మాహాత్మ్యంబు వహించె మల్లరథినీ నాథుండు గాఢోదతిన్''
(సురవరం ప్రతాపరెడ్డి:74)

శ్రీనాథ మహాకవి హరవిలాసంలో కృతిపతి అయిన అవచితిప్పయశెట్టి అను వైశ్యుడు చేసిన వ్యాపార విశేషములు గొప్పగ వర్ణించబడినవి. సముద్ర వ్యాపారమును గూర్చి కూడా చెప్పబడింది.

తరుణాసీరి తవాయి గోవ రమ ణాస్థానంబులన్ జందనా

గరు గర్పూర హిమాంబు కుంకుమ రజ: కస్తూరికా
ద్రవ్యముల్
శరధిన్ గప్పలి జోగులన్ విరివిగా సామాన్ల దెప్పించు
నే
ర్పరియౌ వైశ్య కులోత్తముం డవచితిప్పం డల్పు డేయి
మ్మహిన్
(శ్రీనాథుడు:46)

అవచి తిప్పయశెట్టి ఏయేదేశముల నుండి ఏయే సరుకులను తెప్పించెడివాడో యిట్లు తెలిపినాడు.

"పంజార కర్పూర పాదపంబులు తెచ్చె
జలనోగి బంగారు మొలకతెచ్చె
సింహళంబున గంధసింధురంబులు దెచ్చె
హురుముంజి బలుతేజి హరులు తెచ్చె
గోవసంశుద్ధ సంకుమద ద్రవము దెచ్చె
యాంపకట్టాణి ముత్యాలు తెచ్చె
భోట కస్తూరికా పుటకోశములుదెచ్చె
చీని చీనాంబరశ్రేణి తెచ్చె
జగద గోపాలరాయ వేశ్యాభుజంగ
పల్లవాదిత్య భూదాన పరశురామ
కొమరగిరి రాజదేవేంద్రు కూర్మిహితుడు
జాణ జగశెట్టి దేవయ చామిసెట్టి" (శ్రీనాథుడు:46)

ఇలా అక్కడక్కడ మన తెలంగాణ సాహిత్యంలో కవుల వ్యాపార ప్రస్తావన కన్పిస్తుంది.

శతాధిక గ్రంథకర్త, కవిశిరోమణి ఆచార్య రావికంటి వసునందన్ విరచించిన 'చిఱుతొండనంబి'లో రత్నముల వ్యాపారి అయిన చిఱుతొండనంబికి శివుని రూపమంతా నవరత్నమయంగా కన్పించడం చాలా చమత్కారంగానూ, సందర్భోచితంగానూ ఉంది.

శివుని యడుగుల దీప్తి బవడముల్ దర్శించు
గోళుల మంచి ముత్యాల నెంచు
నిలువెల్ల వజ్రకాంతులను సంభావించు
గళమాల బుష్యరాగముల గాంచు
జడల మూలముల బచ్చలను గోమేధిక
ప్రతతుల జాడల వెతుకు చుండు
కనుల వైడూర్యముల్ ఘనమైన నీలముల్
కెంపులు దళుకొత్త గేలు మోడ్చు
మీరి నవరత్నముల బేరసారి యతడు
తొణకనట్టి చూపుల చిఱుతొండనంబి
జిత్తివృత్తిని లక్షించు జిరయశస్వి!
(రావికంటి వసునందన్:13,14)

కోట్లకున్ పడగలెత్తియు బుట్లు పుట్లు
రత్న మాణిక్య సంపదల్ రాశిబడిన
ఇంటి నిల్లాలి బుత్రుని గంటిపాప
కడిది గర్తవ్యమతియయి గాచుసుకృతి
(రావికంటి వసునందన్:14)

వర్తక వాణిజ్యముల గురించి మన తెలంగాణ సాహిత్యంలో అక్కడక్కడ కన్పిస్తుంది.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. గోపరాజు, కొరవి. 1982. సింహాసన ద్వాత్రింశిక. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
2. ప్రతాపరెడ్డి, సురవరం. 2012. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
3. వల్లభరాయడు, వినుకొండ. 2015. క్రీడాభిరామము. హైదరాబాదు:ఎమెస్కో బుక్స్(ద్వితీయ ముద్రణ)(ప్రథమ ముద్రణ:2009)
4. వసునందన్, రావికంటి. 2017. చిఱుతొండనంబి-శ్రీకాళహస్తి. హైదరాబాదు:రచయిత.
5. శ్రీనాథుడు.2013. హరవిలాసము. విజయవాడ:ఎమెస్కో బుక్స్.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలంగాణ ఉద్యమ కథలు - కథకుల ప్రత్యేకత

- డా॥. సంగాల కోమల, తెలుగు అధ్యాపకులు, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్.

సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు అన్నింటిలో కెల్లా విశిష్టమైనది కథ ప్రక్రియ. సాహిత్యం మనిషి జీవితానికి అద్దంలాంటిది. అంటారు. జీవితంలోని సంఘటనలు, సందర్భాలు, సంఘర్షణలను వేదనలను ఆనందాలను, ఆలోచనలను, అన్నింటిని ఒకచోట చేర్చి ఆకట్టుకునేలా చెప్పగలిగిన అక్షర రూపవే సాహిత్యం, అయితే సాహిత్యంలో ఉండే ఎన్నో ప్రక్రియలలో జీవితంలోని అన్ని కోణాలను వివరంగా అక్షరీకరించగలిగిన విశిష్ట సాహితీ ప్రక్రియ "కథ". కథలో భాషా విశేషాలు జీవన విలువలు, సాంస్కృతిక నేపథ్యం, మనుషులు వారి వ్యక్తిత్వాలు, ప్రవర్తనలు వాటన్నింటి నేపథ్యంలో ప్రపంచానికి చాటి చెప్పే ఒక సందేశం ఒక అనుభవం కలగలసి ఉంటాయి. అందుకే సాహిత్య ప్రక్రియలు అన్నింటిలో కథకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కథలు తెలంగాణ నుంచి చాలానే వెలువడ్డాయి. తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని రగిలించింది. తెలంగాణ ప్రాంతీయుతను చాటి చెప్పడంలో కవిత్వం అగ్రభాగంలో ఉండగా కవిత్వం అంత కాకాపోయినా తెలంగాణ ఉద్యమాన్ని ప్రతి బింబిస్తూ చెప్పుకోదగ్గ స్థాయిలో కథలు కూడా వెలు వడ్డాయి. ప్రజలు తమ హక్కులను సాధించుకోవడం కోసం ఎంతో ఆరాటపడుతూ ఎన్నో పోరాటాలు చేస్తూ వారు చేసిన ఉద్యమాలన్నీ వివిధ దశల్లో ప్రజల జీవితాలను ప్రతిబింబించే కథలుగా వచ్చాయి. ఈ కథలో ఉద్యమ నేపథ్య కథలు ఎంతో ప్రాముఖ్యతను తొలి మలి దశల్లో వచ్చిన ఉద్యమ నేపథ్య కథలు చాలా తక్కువే అయినా ఈ కథలో ప్రాంతీయ వివక్షతను చిత్రిస్తూ వచ్చిన కథలుగా ఉన్నాయి. తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ. తెలంగాణ రక్తంలోనే పోరాట లక్షనం జీర్ణమై ఉంటుంది. తెలంగాణ ప్రాంత చరిత్రలో అణువణువునా కథలే, ఒక కథ మొదలు పెట్టాలంటే అనగనగా రాజ్యం అందులో రాజు అని చెప్పబడే కథలన్ని బహుశా తెలంగాణ ప్రాంతాలను ఉద్దేశించి వచ్చినవే కావచ్చు. ఎందుకంటే రాజుల కాలం పోయింది, నిజాం ఆరాచకాలు పోయాయి, రజాకారుల దోపిడీ పోయింది, అన్నింటిని తట్టుకొని నిలబడింది తెలంగాణ. చివరికి ఆంధ్ర పెత్తందారులను ఎదిరించింది. ఎన్నో రకాల ఆటు పోట్లను బానిసత్వాన్ని చవిచూసిన కూడా ఎక్కడ తన అస్తిత్వాన్ని కోల్పోలేదు. "తెలంగాణ భూమి పొరల్లోనే దాగుందేమో పోరాటతత్వం". సమయానికి ప్రజలను సిద్ధం చేయడమే దాని గుణం. ఇటువంటి నేల నుండి పుట్టుకొచ్చిన కథకులు కథకుల గుండెలను రగిలిస్తూ వచ్చిన కథలు కోకొల్లలు. తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ అయినప్పటికీ భరించలేని బానిసత్వాన్ని చవిచూసింది, కనిపించని కష్టాలెన్నో మోసింది, నిలువెల్లా గాయాలతో భరించలేని బాధను ఓర్చుకుంది. అందుకేనేమో ఇక్కడి నుండి వచ్చే ప్రతి అక్షరం పోరాట స్ఫూర్తిని చైతన్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. కలిసికట్టుగా ఉంచే ఆత్మీయతను పుట్టిస్తుంది. లక్ష్యాన్ని నిర్దేశించుకునే గుణాన్ని పెంపొందిస్తుంది. సమానత్వాన్ని కోరుకుంటుంది, రాసే కథకుడి గుండె చప్పుడు రగిలే గుండె అంతరంగాల్లోని ఆవేశాన్ని చదివే పాఠకుడికి చేరవేస్తుంది. చదివే ప్రతి పాఠకుడిని చలింపచేస్తుంది, ఆలోచింపజేస్తుంది, చైతన్యాన్ని నూరిపోస్తుంది. ఇంతటి ప్రత్యేకత కేవలం తెలంగాణ కథ రచయితలకే సొంతం.

## ఉద్యమ కథలు - విశ్లేషణ - పాత్ర చిత్రణ :

ప్రాంతీయ అస్తిత్వ పోరాటంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 1969 నుండి దశలవారీగా జరుగుతూనే ఉంది. సాహిత్య, సాంస్కృతిక, స్వాతంత్ర కాంక్షతో ఉద్యమం తెలంగాణ గడ్డపై రగులుతూ వచ్చింది. హక్కుల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం, వనరుల కోసం తెలంగాణ మళ్ళీ మళ్ళీ పోరుగడ్డగా మారి, ఉద్యమాల చరిత్రలో చరిత్రనే తిరగరాసింది.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొని సామాజిక రాజకీయ సాంస్కృతిక అస్తిత్వాన్ని నికార్సుగా నిరూపించుకోగలిగింది. నాటినుండి ఈనాటి తెలంగాణ పోరాట పరంపరలో వేల బలిదానాలు జరిగాయి. వారి నెత్తుటి మరకల సాక్షిగా, తెలంగాణ రాష్ట్రం అవతరించి అందరి మొహాల్లో ఆనందాన్ని నింపింది. వారి త్యాగాలకు రాష్ట్ర అవతరణను అంకితం ఇచ్చింది. అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిన్నటి తరం నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచి, కర్తవ్యాన్ని బాధ్యతను తెలియజేసింది. ఒక జాతి పోరాటంగా తన అస్తిత్వం కోసం పోరాటం చేస్తూ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉద్యమించిన ఉద్యమం "తెలంగాణ ఉద్యమం" తెలంగాణ ముద్దబిడ్డ లకు పోరాటాలు ఉగ్గుపాలతో అలవాటుగా వచ్చినవే అనేది చారిత్రక సత్యం, దాదాపు 400 సంవత్సరాలు ఫ్యూడల్ నిరంకుశ నిజాం పాలనను అంతమొందించ డానికి తెలంగాణ వీరుల, వీర వనితల సాహస కృత్యాలు, తెలంగాణ పోరాటంలో ఆదర్శప్రాయంగా నిలిచాయి అనేది అక్షర సత్యం. రాక్షస రాచరికాన్ని పారద్రోలి విజయ ఢంకా మోగించిన తెలంగాణ ప్రజలకు ఆంధ్రుల పెత్తనపు కొమ్ముల్ని విరచటం ఒక సవాలుగా మారింది. ఈ సవాల్ని ఎదురుకోవడానికి పోరు బిడ్డలు వెన్ను చూపలేదు. చైత్రయాత్ర కోసం తమ శవయాత్ర జరిగి ఆనందమే అనుకుంటూ ప్రతి ఇంటి నుండి ఉద్యమ కార్యకర్తలు త్యాగవీరులై కథం తొక్కారు. విశాలాంధ్ర నుండి తెలం గాణ రాష్ట్రాన్ని సాధించి కొత్త సూర్యోదయపు నవకాంతుల్ని విరజిమ్మేందుకు ఆకలి దప్పులు మరిచారు. ఆమరణ దీక్షకై నడుం బిగించారు. పసి పిల్లల మొదలు పండు ముసలి వరకు ఉప్పెనలా ఎగిశారు. ఉద్యమ కార్యకర్త లని ప్రోత్సహిస్తూ వెలువడిన సాహిత్యం తెలంగాణ ఉద్యమ సాహిత్యం, పల్లెను తండాను వాడను గ్రామాలను మేల్కొల్పేటందుకు ఉపయోగపడిన ఆయుధం సాహిత్యం, ఈ సాహిత్యంలో వెలవడిన పాటలు కథలు కవితలు నిరక్షరాస్యుని సైతం ఉత్తే జితుల్ని చేశాయి. కలం బట్టలేని వాడు సైతం తన వేదనను ఆవేదనను పదాల అల్లికలో చేర్చి కవిగా గాయకుడిగా మారాడంటే అది ఉద్యమం యొక్క ఘనతే. "ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడటం అంటే రాజ్యాంగంలోని పవిత్ర ఆశయాల కోసం పోరాడటమే" అని సాహితీ మేధావులు అభిప్రాయపడ్డారు. ఎక్కడైతే అణచివేత ఉంటుందో, మరి ఎక్కడైతే దోపిడీ ఉం టుందో, వాటిని ఎదుర్కోవడం కోసం హక్కుదారుడు నిరంతరం పోరాటం చేయడం అనేది న్యాయబద్ధమైనది. ఉద్యమ కాలంలో పాట కవితలు ఎంతగా ప్రజలను ప్రభావితం చేశాయో, అదేవిధంగా వచ్చిన కథలు తెలంగాణ ప్రాంత ప్రజలనే కాకుండా ప్రతి ఒక్కరిని ఆలోచింపజేశాయి. తెలంగాణ రావడం ఎంత అవసరమో తెలియజేశాయి. అలా వచ్చిన కథల్లో...

## ఎల్లమ్మ దస్కింది :

గోగు శ్యామల గారు రాసిన ఉద్యమ నేపథ్య కథ ఎల్లమ్మ దస్కింది. కథలో భూమికోసం ఆంధ్రవాళ్లను ఎదిరించిన తీరుతెను చూడవచ్చు, ఈ కథలో తెలంగాణ భూములు కొనాలని ఆంధ్రావాళ్లు రావడం జరుగుతుంది. ఎకరానికి 7, 8 లక్షలు ఇస్తున్నారని తెలిసి అందరూ ఎగబడి మరీ అమ్ముతారు. ఊర్లో ఎంతమంది అమ్మిన ఎల్లమ్మ మాత్రం అమ్మాలనే ఆలోచన కూడా చేయదు. ఒకరోజు ఎల్లమ్మ గారు మీ భూమి అమ్మకానికి ఉంది కదా అంటూ ఎల్లమ్మ దగ్గరికి కొంతమంది ఆంధ్రా వాళ్లు వస్తారు. ఏనాడు ఆమెను ఆ ఊరి ప్రజలు పేరు పెట్టి పిలిచింది లేదు అలాంటిది ఎక్కడి నుంచో వచ్చి ఆంధ్రుడు ఎల్లమ్మ గారు అంటూ వచ్చి మాట్లాడటం ఎల్లమ్మకు ఆశ్చర్యాన్ని కలిగించింది. మీ భూమి అమ్మకానికి ఉంది కదా అంటూ అడగడంతో ఎల్లమ్మ వాళ్ల మీదికి పెద్దగా అరుస్తుంది. "నేను మీకు భూమి అమ్ముతానని ఎవరు జెప్పింండ్రు..? మీకు భూమి అమ్ముతానని నేను అన్నానా! నేను అమ్ముతానని మీకు చెప్పినట్లే ఊరుకొచ్చింండ్రు రయ్యిన, ఎవడాడు బడ్కావ్... నేను భూమి అమ్ముతానని నీకు చెప్పినోడు" అంటూ కోపంగా అడిగింది. మేము మామూలుగానే అడిగామండి. మీరు అనవసరంగా కోపానికి వస్తున్నారు, అమ్మితే అమ్మండి లేదా మీ ఇష్టం అంతేగాని అట్లా కోపగించు కుంటారేంటి? మన ఊర్లో ఎర్ర పిచ్చిరెడ్డి గారు

కమ్యూనిస్టు నరసింహారెడ్డి వాళ్ల భూములను కంటి చలపతిరావు గారికి అమ్మారు కదా! వారెవ్వరూ మీకు మల్లే కోప్పడలేదు, మీరు ఈ రకంగా భావిస్తారు అనుకోలేదు అని బదులిచ్చిండ్రు ఆంధ్రావాళ్లు. అందుకే ఎల్లమ్మ "అయితే నన్నేం చేయమంటారు? ఆలమ్ము కున్నారంటే అది ఆల్లి ఇష్టం, వాళ్ళు అమ్మిండ్రని నేనమ్మాల్నా? మీ మతలబేందో నాకు తెలవదా? నా భూమి మీ కమ్మి, మా పిల్లల మీ దగ్గర జీతం ఉండాలా? మేం కూలి చేయాలా? సెప్పండ్రి, ఏమనుకుంటున్నారు?.. ఏముల్లో.. మాయంబటి పడ్డారు.. భూమి అమ్ముతారా? భూమమ్ముతారా! అని నడవండి ఈడికెల్లి! అని గుక్కతిప్పుకోకుండా ఆళ్ళ మొహం మీదనే తేల్చేసింది ఎల్లమ్మ. ఏనాడు ఎవరిని ఒక మాట అనని ఎల్లమ్మ ఎందుకు ఆట్లా ఆంధ్రుల మీద అరుస్తుంది. అనవసరంగా అలా మాట్లాడదు కదా! అని పక్కన చెలికలో ఉన్న చంద్రమ్మ, సూరమ్మలు అరుసుకుందామని ఎల్లమ్మ దగ్గరకి వస్తారు. వాళ్ళని చూడటంతో ఎల్లమ్మకు ప్రాణం లేచి వస్తుంది. భర్త రిక్షా పనిచేసేవాడు, ఎల్లమ్మకు 20 ఎకరాల భూమి వ్యవసాయం ఉంది. 12 మంది పిల్లలు పండగలు, పబ్బాలు, పెండ్లిల్లు, పురుళ్లు అన్ని చేసింది. ఇప్పుడు ఎల్లమ్మకు 70 ఏళ్లు వచ్చాయి. ఊళ్లో పెద్ద మనిషి లెక్క ఏ కార్యమైనా తన చేతుల మీదికి వెళ్ళ కుండా జరగనే జరగదు. కానీ అట్లాంటి ఎల్లమ్మ ఈనాడు భయపడుతుంది, భూమి జాగల విషయంలో కొడుకులు కోడండ్లు ఆగమైపోతారేమో అని బాధపడుతుంది.

## విభజన రేఖలు :

డా॥. కాత్యాయని విద్మహే గారు రాసిన ఉద్యమ నేపథ్య విభజన రేఖలు కథ కూడా ఒకటి ఈ కథ ఉత్తమ పురుష లక్షణంలో కనబడుతుంది యూనివర్శిటీ నుంచి వచ్చి టీవీ చూస్తూ అక్కతో ఫోన్ మాట్లాడదామని రచయిత్రి ఫోన్ చేయడం జరుగుతుంది. మాటల్లో భాగంగా మార్చి 8న ఏ ప్రోగ్రాం చేస్తున్నారని అడగడంతో తెలంగాణ స్త్రీల జీవిత చైతన్యాలు అనే అంశం మీద సెమినార్ పెడుతున్నామని బదులిస్తుంది. రచయిత్రి అక్కగారు తెలంగాణ, తెలంగాణ, తెలంగాణ తప్ప మీకు ఇంకేమీ లేదా! తెలంగాణ స్త్రీలకేనా సమస్యలు? ఇంకెవరికీ లేవా? ఇతర ప్రాంతాల వాళ్ళు మీకు అక్కర లేదా? ప్రాంతం పేరుతో మనుషులను విభజిస్తారా అని ఆగ్రహంతో ఊగిపోతూ ఆవేశంగా మాట్లాడుతూనే ఉంది. "లింగపరమైన విభజన కూడదన్న వాళ్లను కాదని స్త్రీలను ప్రత్యేక వర్గంగా భావించి స్త్రీ సమస్యను చర్చిస్తున్నాం కదా! అలాగే ప్రాంతీయ సమస్యను కూడా చూడాలి. ఎక్కడైనా ఎవరైనా అసమానతలకు అన్యాయా లకు గురి అవుతుంటే వాళ్లతోటి మనం ఉండాలి"? అయినా మీకు నాకు మధ్య దూరం.. ఎల్లలు.. ఏమో.. దుఃఖం ఎగసిబట్టిన గొంతు మాటలను అడ్డుకుంటుంటే ఫోను పెట్టేసింది రచయిత్రి అక్క అక్క అలా బాధపడి ఫోన్ పెట్టేయడం వల్ల రచయిత్రి మనసు చాలా నొచ్చుకుంది, అసలు నేనేం మాట్లాడాను ఎందుకు తనంతలా బాధ పడిందో అర్థం కాక ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు తెలంగాణ విషయమై అక్క కూడా చాలా గర్వంగా ఫీల్ అయ్యేది కదా! అది ఇప్పుడు ఎందుకు? తెలంగాణ విడిపోతానంటే అంత కోపం వస్తుంది అని పలు రకాలుగా ఆలోచిస్తుంది రచయిత్రి. చివరికి రచయిత్రికి దొరికిన సమాధానమేంటంటే, అక్కకు పుట్టిల్లు కావాలి. ఒక రాష్ట్రంగా ఉన్నప్పుడు ఎంత దూరమైనా క్షణాల్లో వాలిపోయేది. కానీ ఇప్పుడు రాష్ట్రాలు విడిపోతుంటే తన శరీరాన్ని చీల్చినంతగా బాధ పడుతుంది. విడిపోవడం అనేది కేవలం ప్రాంతాల వారికే పరిమితం కానీ మనుషుల అనుబంధాలకి కాదు అని చెప్పే ఈ కథ పాఠకులనున చాలా ఆలోచింపజేస్తుంది.

## సోపతి :

తెలంగాణ ఉద్యమ నేపథ్య కథల్లో అనిశెట్టి రజిత గారు రాసిన మరో ఉద్యమ నేపథ్య కథ సోపతి. ఒక సభలో అనుకోకుండా కలిసిన ఆప్తమిత్రుడు చందు సరళ, వారిని తన కూతురి పుట్టిన రోజుకి ఆహ్వానిస్తారు అశోక్ సుజాత. మిలియన్ మార్చ్ సందర్భంలో ట్యాంక్‌బండ్‌పై ఉన్న విగ్రహాలన్నీ కూలగొట్టడం వల్ల చందుకి తెలంగాణ వాదుల మీద కాస్త కోపం ఉండేది చందూ సరళలు విజయనగరానికి చెందినవారు అశోక్ సుజాతలు

తెలంగాణ ప్రాంతానికి చెందినవారు, మొత్తానికి చందు కుటుంబం అశోక్ కూతురి పుట్టినరోజుకి రావడం జరుగుతుంది, పరిచయాలు భోజనాలు అన్ని అయి పోయాయి. "ఇక్కడ నేల గాలి నీళ్లు మనుషులు వాళ్ళ ఊపిర్లు అంతా తెలంగాణ మయం... తెలంగాణలో పుట్టి పెరిగిన వారి జీవితం ధన్యమైందని ధన్యురాలివమ్మా తెలంగాణ తల్లి! అని మనసులో అనుకుంది సరళ. తర్వాత రెండు రోజులు మండల కేంద్రాల్లో జరిగిన తెలంగాణ సభలకు అశోక్ చందు ఇంటిల్లిపాది వెళ్లారు. ఆ మూడు రోజులు మూడు క్షణాల్లా గడిచిపోయాయి. అశోక్ చందు ఇంటిల్లిపాది వెళ్లారు. ఆ మూడు రోజులు మూడు క్షణాల్లా గడిచిపోయాయి. చందు సరళలు వాళ్ళు ఎవరో ఎక్కడినుండి వచ్చారు కూడా మరిచి పోయారు. తమది కాని ప్రాంతం, భాష, సంస్కృతుల్లో, ఉన్నట్లుగా కాకుండా తమ జన్మస్థలంలోనే ఉన్నట్లుగా గడిపారు. ఆ ఊర్లో ఆ జన సమూహాల్లో.. చందు, సరళలు హైదరాబాదుకు బయలుదేరారు. వరంగల్ దాకా వచ్చి వీడ్కోలు చెప్తామని వారితోపాటు అశోక్ కూడా బయలు దేరారు. వరంగల్ దాకా వచ్చి వీడ్కోలు చెప్తామని వారితో పాటు అశోక్ కూడా బయలుదేరాడు. ఆ ప్రయాణంలో మిత్రులకు వరంగల్ జిల్లాలో ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన ఆంజనేయులు, రాజ్‌కుమార్, సోనీ, శ్రీకాంత్, కిషన్ నాయక్, సుమన్, బాలాజీ నాయక్ గురించి చెప్పాడు.

ఒక పిల్లవాడు వస్తున్న రైలుకు ఎదురుబోయి ప్రాణాలు తీసుకున్నాడని, మరొకరు ఒళ్ళు కాల్చు కున్నాడని, ఇంకొకడు కరెంటు తీగలు పట్టుకొని ప్రాణాలు తీసుకున్నాడని, మరొకరు ఉరిపోసుకుని చనిపోయారని, ఇంకొకరు పురుగుల మందు తాగి తమంతా తెలంగాణ కోసమే ప్రాణాలు ఇస్తున్నామని నోట్ రాసిపెట్టి ఆత్మ హత్యలు చేసుకున్నారని వాళ్లంతా నిరుపేదల కుటుంబా లకు చెందినవారని ఎంతో ఆవేదనతో చెప్తాడు అశోక్. అంతేగాక ఎన్ని చేసినా వారి తాగ్యాలకు వెలకట్టలేము, అంటూ దుఃఖిస్తుండా, అశోక్ భుజం చుట్టూ చేయి వేసి ఓదార్చాడు చందు, మళ్లీ చేరుకున్నాక 28 మే 2010లో మానుకోట మత్తడి ఎక్కించిన యువత సాహసం గురించి... 10 ఫిబ్రవరి 2011లో రచ్చబండ కార్యక్రమాన్ని అనూహ్యంగా రట్టు చేసిన రాయిని గూడెం వీరవనితల గురించి చెప్పాడు అశోక్, ఇదంతా విన్న చందు సరళలు, "అబ్బా ఎంత గొప్పదయ్యా ఈ నేల? ఎంత ఘనమైనది తెలంగాణ పోరాట చరిత్ర...! మీరు ధన్యులు..! తెలంగాణ రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా..! మీ ఉద్యమానికి సదా మా సహకారం ఉంటుంది" అంటూ చెప్పారు. ఈ విధంగా ఉద్యమం అంటే ఆట కాదు క్రీడా ఆనందం పొందడానికి, దశాబ్దాలుగా సర్వశక్తుల్ని కూడా కట్టుకొని తెలంగాణ వాళ్ళు చేస్తున్న ఈ ఉద్యమం ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తుంది. రాష్ట్రం విడిపోతే తప్పేంటి? బలవంతపు కలయిక దేనికి? నాలుగున్నర కోట్ల ప్రజలకు రెండున్నర జిల్లాల భాషాధిపత్యం రెండు అగ్రకులాల అధికారి పరిపాలన ఆధిపత్యం ఎన్నాళ్ళు? ఇంకెన్నాళ్ళు ఈ తిరుగుబాటు పోరాటం అంటూ చందు సరళలు మాట్లాడుకోవడం జరుగుతుంది. తర్వాత తెలం గాణ ఉద్యమంలో చందు మరియు సరళ ప్రత్యక్షంగా పాల్గొని అశోక్ సుజాతలకు సర్‌ప్రైజ్ ఇవ్వడం కూడా జరుగుతుంది.

## ఉద్యమ కథలు స్త్రీ పురుష పాత్రలు :

కథానికలో వస్తువు పాత్రల రూపంలేనే ఆకృతి పొందు తుంది. కథకు జీవం నింపేది పాత్రలు. పాత్ర చిత్రణ విషయంలో కథకులకు నిశిత దృష్టి చాలా అవసరం. ఒక కథ చదివినా విన్నా, అందులోని పాత్రలు మనసులో చెరగని ముద్ర వేయగలగాలి. అప్పుడే ఆ కథకు మంచి గుర్తింపు వస్తుంది. పది కాలాలపాటు పాఠకుల హృదయా లలో నిలిచిపోతుంది. "మానవ జీవితంపై సామాజిక, ఆర్థిక, రాజకీయ, వాతావరణ పరిసర అంశాలు ప్రభావాన్ని చూపుతాయి. మానవ సమాజంలో కష్టసుఖాలు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. మానవ జీవితానికి ప్రతిబింబంగా నిలిచే కథల్లో రచయిత కథా వస్తువుగా సమాజంలో ఉన్న విషయాన్ని స్వీకరిస్తాడు. అందుకు అనుగుణమైన పాత్రను ఎన్నుకుంటాడు. ఆయా పాత్రలు సమాజంలోని వివిధ వర్గ ప్రతినిధులకు సమూహాలుగా నిలుస్తాయి.

## స్త్రీల పాత్రలు :

ఎల్లమ్మ దస్కింది కథలో ఎల్లమ్మ పాత్రను రచయిరతి ఎంతో అందంగా మలిచారు. ఎల్లమ్మ ఏడు మంది బిడ్డలకు పెళ్ళిల్లు పురుళ్లు చేసింది. ఎల్లమ్మ చేతి గుణం, కాలుగుణం, నోటి గుణం మంచిదని ఊరోళ్లంతా అంటారు. పక్క పల్లెల వాళ్లు అట్లనే అంటారు. పన్నెండు మంది పిల్లలను కనీ సాదడానికి ఎల్లమ్మ ఎన్నడూ దస్కలేదు, కౌలు భూమి చేసుకుంటూనే సొంతంగా 20 ఎకరాల భూమిని జమచేసుట్ల వెనుకకు పోలేదు, పెనిమిటి పట్నంలో రిక్షా తొక్కేవాడు, పిల్లలను సంబా లించుటల ఈనాడు ఎనకకు పోలే, కానీ తను కన్న సంతానం నాగలిబట్టి దున్నే బదులు పట్నం పోతుంటే ఇల్లును భూమిని కాపాడుకొని బతుకుతారు అనుకున్న కొడుకులు బిడ్డలు కండ్ల ముందే చిల్లంకల్లమైపోతుంటే భరించలేక బాధపడింది ఎల్లమ్మ. తన భూమిని కొనుక్కో వడానికి వచ్చిన ఆంధ్రావాళ్ళను ఎదిరించి తన ధైర్యాన్ని ఆత్మస్థయిర్యాన్ని నిరూపించుకుంది ఎల్లమ్మ.

విభజన రేఖలు కథలో రచయిత్రి పాత్రలో ఉండి మాట్లాడుతుంది. తన అక్కగా ఉన్న పాత్ర పడే ఆవేదనను ఈ కథలో చూడవచ్చు, ఉద్యమ సమయంలో తెలంగాణ విడిపోవడం అనేది కేవలం తెలంగాణకు అన్యాయం జరుగుతుందని కాకుండా మనుషుల మధ్య బేదాభి ప్రాయాన్ని సృష్టించారు రాజకీయ నాయకులు. అక్క అని చూపించినటువంటి పాత్ర పుట్టిల్లు వరంగల్ జిల్లా, అత్తవారిల్లు విజయవాడ, విజయవాడలో అత్తవారిల్లు ఉండడం వల్ల తెలంగాణ విడిపోతే పుట్టిల్లు పరాయిదై పోతుందని పుట్టింట్లో తన వాటా ఉండకుండా ఆపోతుందని ఇక ఎప్పటికీ పుట్టిల్లు తనకు దూరమవు తుందని బాధపడుతుంది. తిరిగి ప్రధాన పాత్రలో ఉన్న రచయిత్రి పాత్ర ద్వారా చెప్పే విషయము ప్రాంతాలకు మాత్రమే విభజన కానీ బంధాలకు అనుబంధాలకు కాదు అని చెప్పిన విధానం ఈ కథలో అందరినీ ఆకర్షిస్తుంది.

సోపతి అనే కథలో ప్రధానంగా సరళ పాత్ర గురించి చూడవచ్చు. విజయనగరానికి చెందిన సరళ వరంగల్ ప్రాంతానికి వచ్చినప్పుడు తెలంగాణ అంటే ఏంటో అనుకుంది. కానీ తెలంగాణ ప్రజలతో స్నేహం వల్ల తెలంగాణ ప్రజల గొప్పతనం తెలంగాణ ప్రాంతీయ నేపథ్యం వారిని ఎంతగా ప్రభావితం చేసిందో ఈ కథలో చూడవచ్చు. దశాబ్దాలుగా సర్వశక్తుల్లో తెలంగాణ వాళ్లు పోరాటం చేస్తూ ప్రపంచానికే దిశా నిర్దేశం చేశారు. ఈ తెలంగాణ అనేది కేవలం ఒక ప్రాంతానికి సంబం ధించినది అని కాకుండా అంతర్జాతీయ నినాదమై మారుమ్రోగింది అని తెలుసుకున్నారు సరళ దంతపతులు. అంతేకాకుండా ఈ గడ్డపై పుట్టినటువంటి ప్రజలు ఎంతో ధన్యులు అని పేర్కొంది సరళ. ఈ గడ్డ మీద సుఖశాంతులతో గొప్పగా బతుకుతున్న వారి సహవాసులమని చెప్పుకోవడానికి మనం కూడా గర్వ పడాలని భావించింది. తెలంగాణ కోసం మన వంతుగా మనం కూడా మద్దతునివ్వాలని భర్తను కోరింది.

## పురుష పాత్రలు :

సోపతి అనే కథలో చందు అశోక్‌ని చూడవచ్చు. చందు ఆంధ్రవాడు అయినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి వచ్చిన తర్వాత తన ఉద్దేశాన్ని తన ఆలోచనలను మార్చు కుంటాడు. తెలంగాణ పోరాటం న్యాయమేనని తెలుసు కుంటాడు. ఈ కథ మొత్తంలో అశోక్ పాత్ర తెలగాణ ప్రాంత ప్రాముఖ్యతను వైవిధ్యాన్ని తెలిపే పాత్రగా మనకి కనబడుతుంది. తన స్నేహితుడైన చందుకే తెలంగాణ అణువణువులో ఉన్న పోరాట ఉద్దేశాన్ని తెలపడం జరుగుతుంది. అశోక్ తెలంగాణ ఉద్యమం కోసం మరణించినటువంటి వారి గురించి చెప్పినటువంటి విధానం చందుని కలచి వేస్తుంది. ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రంపై ఉన్న మక్కువతో రాష్ట్రసాధన కోసం ప్రాణాలను సైతం అర్పించినటువంటి గొప్ప త్యాగాన్ని తెలంగాణలో మాత్రమే చూడగలమని, తెలంగాణలో పుట్టిన వారు ఎంతో ధన్యులని చందు భావించినటువంటి తీరు ఈ కథలో కనిపిస్తుంది.

## ఉద్యమ కథలు - వస్తు వైవిధ్యం :

మానవ భావోద్వేగాల నుంచి కథ పుడుతుంది. ఉద్వేగాలకు మూలం జీవితానుభవం, అందుకే సాహిత్యంలోని అనుభవ చిత్రణ పాఠకులకు వాస్తవికత

గురించి తెలియజేస్తుంది. ఆ చిత్రణ సవ్యంగా ఉన్నదా! అపసవ్యంగా ఉన్నదా! కేవలం భావుద్వేగలకే పరిమితం అయిందా! అనే వస్తువే చర్చ సాహిత్యంలో అతి ముఖ్యమైనది. కథా రచనకు జీవితానుభవం మౌలికమైన వనరు అన్నమాట నిజమే. అయితే అనుభవం దానికదే కథ కాదు అది ఒక ముడిసరుకు మాత్రమే. భిన్నస్థల కాలాల్లో భిన్న అనుభవాలు రూపొందే క్రమం అది నేర్పే పాఠాలు కథలవుతాయి. అదేవిధంగా సంఘటనలు జరగటానికి కారణమయ్యే భౌతిక పరిస్థితులు వాటి నుంచి పుట్టే ఘర్షణ దాని ఫలితంగా ఏర్పడే మార్పు ఇదంతా కథగా మారుతుంది. అనుభవాన్ని అధిగమించడం అంటే అనుభవాన్ని కలగా తీర్చిదిద్దడమే. అనుభవానికి ఆవలి తీరం సృజనే! మానవ అనుభవాలు వాటిని సృజనాత్మ కంగా వ్యక్తీకరించడానికి అవసరమయ్యే సాధనాలు కూడా సమాజం నుంచే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. సాహిత్య మైన మరే ఇతర కళ అయిన పునాదిపై నిర్మించు కోవలసిన సౌధమే. రచయితలు ఎందరో కులమత ప్రాంత లింగ వర్ణ ఆధిపత్యాల కింద నలిగి జీవితాలకు చెందిన భిన్న పార్శ్వాల్ని ఆవిష్కరిస్తున్నారు.

ఎల్లమ్మ దస్కింది అనే కథను చూసినట్లయితే ఆంధ్ర దొరలు భూములు కొనడానికి తెలంగాణ ప్రాంతానికి వస్తారు. మంచి రేటు ఇస్తామని చెప్పడంతో అందరూ ఎగబడి ఎగబడి మరీ అమ్ముతారు. కానీ ఎల్లమ్మ మాత్రం భూమి అమ్మకపోగా వచ్చిన ఆంధ్రులను ఎదురించి మాట్లాడుతుంది. స్త్రీ యొక్క ధైర్యాన్ని, ఎదిరింపును, స్త్రీ సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, మన బలాన్ని ఈ కథలో వస్తువుగా తీసుకున్నారు గోగు శ్యామల గారు.

విభజన రేఖలు తెలంగాణ ఉద్యమ సమయంలో వచ్చిన కథ ఇది. అప్పటి వరకు ఒకటే ఉన్న రెండు రాష్ట్రాలు ఇప్పుడు చీలిపోతాయి. చీలిపోయే వరకు వెనక్కి తగ్గని ఉద్యమం అది. కానీ చీలిపోయేది రెండు రాష్ట్రాల వరకైనా మనుషులకు మనుషులు కూడా వేరైపోతారా? కానీ విడిపోయేది కేవలం ప్రాంతాల వరకే పరిమితం ఎందుకంటే అన్యాయం జరిగింది ప్రాంతాలకు మాత్రమే గానీ మనుషులకు మనుషుల మధ్య సంబంధాలకు కాదు. మనుషులు, మనస్తత్వాలు, ప్రేమలు, ఆత్మీయతలు, బంధాలు అలాగే ఉంటాయి. ప్రాంతాలు వేరైనా మనుషులం బంధాలను ఎవరు వేరుపరచలేరని మనుషుల బంధాలను ఎవరు విడదీయలేరనే కథ వస్తువుతో కథను రాశారు కాత్యాయని గారు.

సోపతి కథలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన చందూ సరళాలు తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఇక్కడ అనురాగాలను, ఆప్యాయతల్ని, మాత్రమే కాక తెలంగాణ చరిత్రను ఇక్కడ ఉద్యమంలో ఉన్న నిజాయితీ, ఆంధ్ర పెత్తనంతో మోసపోయిన తెలంగాణని చూసి నిజంగానే రెండు రాష్ట్రాలు వేరవడం ఉత్తమమైనది అని ఒప్పుకుంటారు. ఈ విషయాన్ని కథగా తీసుకొని సోపతి అనే కదా అనిశెట్టి రజిత గారు రాశారు.

## ముగింపు :

తెలంగాణ ఉద్యమ కథలను విశ్లేషణ చేసినప్పుడు, తెలంగాణ ప్రజల జీవన చిత్రణ, ఉద్యమ ఉద్వేగాలలో నలిగిన జీవితాలను తమ ప్రాంతంపై ఎదుర్కొంటున్న ప్రాంతీయ వివక్షతను, ప్రజల జీవితాల్లో జరుగుతున్న నష్టాన్ని, తమ ఆశయాలను సాధించుకోవడం కోసం చేస్తున్న పోరాటంలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను, బాధలను, ఆవేదనలను, కథలు చాలా ప్రతిభావంతంగా తెలియజేశాయి. ఉద్యమ ఉద్వేగంతో మనస్థాపనతో ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు వారి కుటుంబ సభ్యులు ఎంతగా మానసిక వేదనకు గురి అయ్యారు ఈ కథలు తెలియజేశాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించడం మాత్రమే కాదు గాని, బతికి పోరాడాలని స్ఫూర్తిని పోరాట తత్వాన్ని ఉద్యమ కథలు నూరిపోశాయి. తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పరిస్థితులు ఒడిదుడుకులు ఉన్నాయో భావితరాలకు తెలియజేసే విధంగా ఈ ఉద్యమ కథలు ఉన్నాయి. ఈ ఉద్యమ నేపథ్య కథలన్నీ యదార్థమైనవిగా, వాస్తవికతను చిత్రీకరించేవిగా, ఉండి భావితరాల వారికి స్ఫూర్తిదాయకంగా ఆదర్శవంతంగా ఉన్నాయి.

ఉపయుక్త గ్రంథసూచి :

1. ఐలయ్య బన్న - తెలంగాణ కథ పరామర్శ.
2. ఐలయ్య బన్న - కాల్వ మల్లయ్య కథలు తెలంగాణ జన జీవితం.
3. డా॥. దేవేంద్ర, ఎం. - తెలంగాణ కథ వర్తమాన జీవన చిత్రణ, 2021.
4. రజిత అనిశెట్టి - తెలంగాణ వెతలే కథలై.
5. రాములు బి.ఎస్ - కదలవడి కథ సాహిత్య అలంకార శాస్త్రం.
6. లోకేశ్వర్ పరవస్తు - ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల చరిత్ర.
7. విద్యాదేవి ఆకునూరు - ఉత్తర తెలంగాణ మూడు దశాబ్దాల కథ, ఆగష్టు 2012.
8. స్వామి బి.వి.ఎస్ - ఎథ తెలంగాణం (వ్యాసాలు), సెప్టెంబర్, 2013.
9. హరికృష్ణ మామిడి - నమస్తే తెలంగాణ వ్యాసం, ఫిబ్రవరి, 2022.

★★★

BHAVAVEENA
Vol. 21, Issue. 12, December 2024
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# రంగనాయకమ్మ గారి రేఖ

- చిట్టూరి జగదంబిక, తెలుగు అధ్యాపకురాలు, వి.ఎస్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మొవ్వ.

అమ్మకి ఆదివారం లేదా కథానికలో జగన్నాథం కూతురు రేఖ. చదువుకునే యువతి. తన చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావం ఎవరిపైనైనా ఒకేలా ఉంటుంది దానికి రేఖ కూడా అతీతురాలు ఏమి కాదు. తన ఇంట్లో ఉండే తల్లిదండ్రులు అన్నావదినల దాంపత్య ప్రభావం, వారి భావాల ప్రభావం ఆమెపై ఎలా ఉందన్నదే ఇక్కడి విషయం. మొదటగా తల్లిదండ్రుల దాంపత్యం విషయానికొస్తే జగన్నాథం దగ్గుల తోటే తన తల్లికి సందేశాలను ఇస్తుంటాడు ఒక్కోరకం దగ్గు ఒక్కొక్క మాటకు, అతడి భావాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఏ రకం దగ్గుకు ఏమి అర్థమో అన్నపూర్ణమ్మకు తెలిసినంతగా మరి ఎవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదు. ఆమె అంతలా తన భర్తను అర్థం చేసుకుంది. ఇది ఓ రకంగా అన్యోన్య దాంపత్యమేమో అనిపిస్తుంది.

అన్నపూర్ణమ్మ భర్తతో ఎలా మాట్లాడుతుందో తన కోడళ్ళతో కూడా అదే విధంగా సుతిమెత్తగా మాట్లాడుతుంది. ఆమె ప్రపంచం ఆ కుటుంబమే. ఆమెకు లోకంలో ప్రతి విషయం వింతగా ఉంటుంది అమాయకత్వం పాళ్ళు ఎక్కువ. లోకజ్ఞానం పాలు ఆమెలో తక్కువగా ఉంటుంది. అన్నపూర్ణమ్మ, జగన్నాథంల కూతురు రేఖ తల్లిదండ్రుల అన్యోన్య దాంపత్యాన్ని చిన్నప్పటి నుండి చూస్తూ పెరిగింది. భార్య అంటే ఎలా ఉండాలి, భర్త అంటే ఎలా ఉండాలి అనేది రేఖ వీరిద్దరిని చూసి కొంత నేర్చేసుకుంది. అలాగే అరుణ, కమలలు రేఖకు వదినలు. అన్నలు, వదినల విషయానికొస్తే ఆదివారం ఆడవాళ్లకు సెలవు కోసం వీరి ఇంట్లో జరిగే విప్లవాన్ని చూడవలసిందే. ఇది ఒక మార్పుకు శ్రీకారం. రేఖ ఆలోచనల్లో మార్పుకు కూడా శ్రీకారమే. సగటు ఆడపిల్లలా తల్లిదండ్రుల కనుసన్నల్లో మెలుగుతూ దాంపత్యాన్ని అర్థం చేసుకున్న రేఖలో మార్పుకు కారణం ఈ ఆదివారం ఇంట్లో జరిగే ఈ పోరాటంలోనే రేఖకి వాళ్ళు మరింత అర్థమయ్యారు. ఆమె వైవాహిక జీవితానికి సంబంధించిన నిర్ణయం విషయంలో ఈ ఆదివారానిది ఒక ప్రత్యేక స్థానం.

రేఖ వదిన అరుణ ఇంట్లో ఉంటూ ఇంటి పని, వంట పని చేసుకుంటూ తనకు ఇష్టమైన ఎంబ్రాయిడరీ, అద్దాలు చీరల పైన కుట్టుకుని చక్కగా తయారవుతుంది. మరో వదిన కమల విషయానికొస్తే ఈమె ఉద్యోగం చేసే మహిళ. ఇంట్లో ఉన్నంతసేపు కురులను ముడి పెట్టేస్తుంది. ఎప్పుడైతే బయటికి వెళ్తుందో అప్పుడు మాత్రమే జడతో కనిపిస్తుంది. ఈ ఆదివారం అరుణ, అత్తగారిని పాల ప్యాకెట్లు మనం లోపలికి తెచ్చేదే లేదని ఇంట్లో మగాళ్ళని లేపితే వాళ్లే తెచ్చుకుంటారని అంటే అన్నపూర్ణమ్మ గోవులాంటి మనిషివి, చెప్తే వినేలాగ లేవు కమలను పిలుస్తాను అంటూ పిలవడంతో ఎప్పుడో లేచా పేపర్ చదువుకుంటున్నాను అత్తయ్య అంటే, జడ ఎప్పుడు దువ్వుకున్నావు కమల ఎంత చక్కగా ఉన్నావో చూడు అని అంటుంది అత్తగారు. రోజూ ఆఫీసుకు బయలుదేరేపని, ఇంటి పని ఉండటంతో సతమతమవుతూ ఒత్తిడికి జడ వేసుకునే తీరుబడి లేక ఆమె ముడితోనే ఉంటుంది. ఆమెకు అందరి లాగానే అందంగా ముస్తాబు అవ్వాలని ఎందుకు ఉండదు ఇలా అయినా సెలవు వస్తే బాగుండు అన్నదే కమల ఉద్దేశం. అయ్యో! మామయ్య దగ్గుతున్నారు అనుకుంటూ అన్నపూర్ణమ్మ వెళ్ళబోతుంటే ఈరోజు పచ్చిసాడుకుందాం అత్తయ్య అంటుంది.కమల, అత్తయ్యా !చిన్ననాటి నుంచి పనులు చేస్తూనే ఉన్నారు మావయ్య గాని, మీ కొడుకులు గాని సాయం చేశారా? వాళ్ళు మీకేం చేశారు అనగానే చేయలేదనుకో. నేను వాళ్లకి ఏనాడు ఇంటి పనులు చెప్పలేదు పైగా నాకు రోగం వచ్చినా ముక్కుతూ, ములుగుతూ నేనే పనులన్నీ చేసుకునే దాన్ని అని గుర్తు చేసుకుంది.

అంటే దీన్ని బట్టి ఆదివారం సెలవు తీసుకోవాలనే వీరి నిర్ణయం అభిలషణీయమే. అన్నపూర్ణమ్మలాంటి వాళ్లు వంట పని ఇంటి పని పూర్తిగా ఆడవాళ్ళదేనని నిరూపించారు ఎలాగంటే మగ పిల్లలకి చిన్ననాడు ఇంటి పనులేమీ చెప్పలేదు.

మొక్కై వంగనిది మానై వంగుతుందా అన్నట్లు పిల్లల చిన్ననాడే వాళ్ళకి మగ పిల్లలు వాళ్లకేం మగమహారాజులు అంటూ స్త్రీ తన జాతిని తానే తక్కువ చేసుకొని తన చేతల ద్వారా మగవారి ఆదిపత్యం కొనసాగేలా చేసిన వీరి ధోరణి నేటి సమాజ పరిస్థితులకు అద్దంపడుతోంది. అలాగే ఈ ఆదివారం సెలవు కోరుకొనే అగత్యం ఈనాడు రావటానికి కూడా ఒక రకంగా స్త్రీనే కారణం. అందరూ సమానమే ఇంటిలో ఉన్న అందరూ అన్ని పనులు సమంగా చేసుకోవచ్చు అన్న ధోరణి నేటి కాలంలో కూడా ఇంకా పూర్తిగా రాలేదనే చెప్పవచ్చు. మన చుట్టూ ఉండే సమాజం నుంచే మన ఆలోచనలు మన తెలివితేటలు అన్నీ రూపుదిద్దు కుంటాయి. అన్నపూర్ణమ్మకు కోడలు మద్రాసులో భూకంపం వచ్చిందంట అనేది చెబితే అయ్యో పాపం అంటూ ఆమె జాలి గుణాన్ని చూపు తుంది. పైగా భూకంపం వచ్చిందంటే నెరల్లోంచి కిందకి చూస్తే యమధర్మరాజు కనబడతాడేమో అనే అమాయ కత్వాన్ని ప్రదర్శిస్తుంది.

రేఖ నిద్రలేచి వస్తే అప్పుడే ఎందుకు లేచావు అన్న లని లేపి నువ్వు పడుకో మళ్ళీ అనగానే రేఖ కూడా అన్నపూర్ణమ్మగారి లానే ఏదో నిన్న సరదాగా అనుకున్నాం గాని అని అంటుంది. ఇక్కడ ఈమె తల్లిలా స్వభావంలో మెతకన అనేది తెలుస్తుంది. వదినలు, రేఖతో సమయా నికి తిని కాలేజీకి వెళ్ళేదానివి మా కష్టాలు నీకేమి అర్థమవు తాయి అంటారు. రేఖ అయ్యో! పాలపాకెట్లు ఇంకా బయటే ఉన్నాయా? నేను తెస్తాను ఉండు అని చెంగున లేస్తుంది. వదిన కోపం ప్రదర్శించగా నాన్నకి కాఫీ కావాలి కదా వదినా అందుకు వెళ్తున్నాను అంటే అందుకు మీ అన్నలని నిద్రలేపు వాళ్ళు తెచ్చుకుంటారుగా అంటుంది. ఆ తరువాత అన్నపూర్ణమ్మ కొడుకులనే ఏదో ఒకటి చేసి వంట అయ్యిందనిపించండి అనే సరికి అమ్మ కూడా ఇలా అంటుందేంటి అని కొడుకులు ముఖాలు ముఖాలు చూసుకుంటారు. పలహారాలు, కూరలు, గిన్నెలు, బట్టలు అంటూ రకరకాల పనులు చెపుతూ అక్కడ ఒక యుద్ధ బీభత్సం నడుస్తోంది అప్పుడే లేచి వచ్చిన చిన్నితో తల్లి చిన్ని తండ్రిని దొడ్డికి తీసుకెళ్ళమని అడగమంటుంది. అప్పుడు రేఖ నేను తీసుకెళ్తాను రారా అంటూ ముందుకు రాగానే వీల్లేదని కోపంగా వదిన నుంచి సమాధానం వచ్చింది అంటే రేఖ ఇంకా చదువుకుంటున్న యువతి అన్నీ సమకూర్చి ఇస్తే కాలేజీకి సమయానికి వెళ్లి వస్తోంది అందుకే వారి వదినలు ఇంతలా ఎందుకు మాట్లాడు తున్నారనేది ఆమె అర్థం చేసుకోలేక పోతోంది. ఇంట్లో పనంతా చిన్నదే అనిపించినా మోసేవాడికే బరువు తెలుస్తుంది అన్నట్టుగా ఉంది వ్యవహారం. మళ్ళీ చిన్ని బిక్క మొహం వేసుకుని నాన్నా ఆకలేస్తోందంటే అంటే కళ్ళెర్ర చేస్తాడు తండ్రి. అరుణ కోపంగా మాట్లాడేసరికి నేను నా ఇష్టం వచ్చినట్లు పెంచుతానంటూ పెడసరపు సమాధానం చెబుతాడు. ఆ సమయంలో రారా చిన్ని పాలు తాగుదువు నేను ఇస్తాను అంటూ రేఖ ముందు కెళ్ళింది. చిన్ని తల్లిదండ్రులు వారిని వారు నెగ్గించు కోవాలని చూస్తుంటే రేఖ మాత్రం చిన్ని ఆకలిని చూస్తోంది దీన్ని బట్టి తల్లి లాగానే కరుణ స్వభావం కలదని తెలుస్తుంది. హనుమంతు ఇంట్లో కూడా శకుంతలా ఇదే ఉద్యమం మీద ఉందని ఇలా తప్పించుకు వచ్చాను, అంటాడు. మధ్యాహ్నంకి వెళ్ళాను అంటే వండి పెడుతుందిలే అంటే అన్నపూర్ణమ్మ వంట చేతనైన వాడివేగా వండి పెట్టొచ్చుగా అంటుంది అంటే తన పిల్లలకు వంటరాదు కాబట్టి ఆమె వారిని వంట చేయ మనలేకపోయింది అదేగాని వంట వచ్చి ఉంటే వారిని కూడా వంట చేయమని సలహా ఇచ్చే మనిషే. ఇక్కడ హనుమంతు ఇంట్లో వంటా, వార్పు ఆడవాళ్ళ నాజూకు చేతులతో చేస్తే అందం. వంటింట్లో ఆడవాళ్ళు తిరిగితేనే ముద్దూ ముచ్చట. ఎక్కడ ఉండవలసిన వాళ్ళు అక్కడ ఉండాలి అంటాడు. అంటే ఇదేమైనా ఎక్కడైనా ఆడవాళ్లే

వంట చేయాలని పొందుపరచబడి ఉందా? అనాదిగా మగవాళ్ళు ఆడవాళ్ళని వంటింటికే పరిమితం చేయటం ఈనాడు వంట వచ్చిన వాళ్ళు కూడా ఇంటిలో వంట చేయకుండా తరువాత తరాలకు కూడా వంటిల్లు ఆడవారిదేనని చెప్పడమే కదా! అంటారు. హనుమంతు వంటింటి పని ఆడవాళ్లదే అని సర్ది చెప్పాలని చూస్తాడు. మగవాళ్ళు వండుతారేమో కానీ ఆడవాళ్ళు వండినప్పుడు వచ్చే రుచి, పరిమళం, అందం ఉంటాయా అనగానే రేఖకి వాదన వేసుకోవాలనిపించి అదేవిటి మామయ్యా! నలభీమ పాకం అని మగవావళ్ళ పేరుతోనే చెపు తారుగా. పెద్ద హొటళ్ళలో, పెళ్ళిళ్ళకీ మగవాళ్ళే వండు తారుగా కావాలంటే ఎవరినన్నా అడుగు అంది నవ్వుతూ. హనుమంతు ఎంత చక్కగా వంట ఆడవవాళ్ళ పనే అని చెప్పాలనుకున్నాడో అంతే అందంగా అసలు విషయాన్ని, నలభీమపాకం అనే విషయాలను స్ఫురణకు తెస్తూ హనుమంతే తటపటాయించేలా చేయగలిగిన వాదనా పటిమ రేఖ సొంతం. ఎంతంటే హనుమంతు ఒకానొక సమయంలో కొంత జంకాడు కూడా. ఇక ఆడవాళ్ళు, భారత సంస్కృతి అని అణుకువ, వద్దిక, వినయంతో ఉంటే ఆడవాళ్ళకి అందం అని, ఛీ అంటే ఛీ అంటా రేమిటో మీరు అంటూ అతని ఉద్దేశం బయటపెట్టేశాడు. రేఖ శాంతంగా నవ్వి భారత సంస్కృతి అంటున్నావు భారత ప్రభుత్వమే కదా ఈ సెలవు సంగతి తెచ్చింది అని సూటిగా ప్రశ్నించగలిగింది. అరుణ, కమల ఈ విషయానికి చప్పట్లు కొట్టారంటే రేఖ ఎంత బాగా చెప్పిందనే విషయం తెలుస్తోంది.

అన్నదమ్ముల ముగ్గురిలో చిన్నవాడైన వేణు, మావయ్యా! నీకు వంట చేయడం వచ్చి కూడా అత్తయ్యకు చేసి పెట్టకుండా తప్పించుకున్నావు కాబట్టి నీకు నేను చేసిన ఉప్మా పెట్టను అంటే రేపు పెళ్లయ్యాక పెళ్ళానికి కూర్చోబెట్టి వండి పెడుదువు కానీ అని వెటకారంగా అన్నాడు హనుమంతు. ఆడవారి పని మేమెందుకు చేయాలనే ప్రసాదు, వాసు, హను మంతులను; ఆడ మగ సమానమే అనే అన్నయ్య వేణును, ఒకప్పుడు వంటింట్లోకి వస్తే మీరు ఎందుకు ఇక్కడ అన్నటువంటి కమల, అరుణలనుబీ నేడు వంట చేయకుంటే ఊరుకునేదే లేదంటున్న ఇదే వదినలను, అమాయకత్వానికి నిలువెత్తు నిదర్శనమైన తల్లిని, ఆడది వంటింటికే పరిమితం అని చెప్పే హనుమంతునుబీ కాస్తో, కూస్తో ఇప్పటి పరిస్థితిని చూసి నిజమేగా సమాజంతో పాటు మనలోనూ మార్పు రావాలనే తండ్రిని దగ్గరగా చూసిన రేఖలో ఈనాటి ఈ వాతావరణంలో మనస్సులో ఆలోచనలు ఒక పద్ధతిలో మెదులుతున్నాయి.

చివరిగా ఈ అమ్మకి ఆదివారం లేదా కథానికలో మొదటగా జగన్నాథం మార్పు కనిపిస్తుంది. కొడుకులు నువ్వు ఎప్పుడైనా అమ్మకి పని చేసి పెట్టావా అని నాన్నని అంటే మా కాలం వేరు ఈ కాలం వేరు ఇకపై నేను నా వల్లనైన పని చేస్తాను అంటాడు తండ్రి. తండ్రిని చూసిన కూతురు రేఖకు కాలంతో పాటు మారాలనే విషయం అర్థమై ఉంటుంది అలాగే హనుమంతుతో, జగన్నాథం వాళ్ళు ముద్దుగా అడిగితే పని చేసి ఉంటే బాగుండేదిగా అంటే వాళ్ళు ముద్దుగా అడగటం లేదు గుద్దులేసి అడిగారు అంటాడు. అంటే దాంపత్యంలో సామరస్య ధోరణి కావాలనేది రేఖకు అర్థమై ఉండాలి. ఇంట్లో అందరు ఆడవాళ్లు బయటకు పోదామని విప్లవం తెచ్చేసరికి పరిస్థితిని, కాలాన్ని అర్థం చేసుకున్న జగన్నాథంలోని మార్పుతో మిగిలిన వారిలోనూ మార్పు వచ్చింది. ఇంటి పని, బయట పని అందరూ చేసుకోవాలని స్త్రీకి కూడా ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని రేఖకు అర్థమైంది. రేఖకు పెళ్ళిళ్ళ పేరయ్య పెళ్ళి సంబంధం తీసుకు వస్తే 'అమ్మా! వద్దని చెప్పు' అంటుంది. రేఖా నిన్న సరే అన్నావుగా అంటే ఇవాళ చాలా నేర్చుకున్నాను నాకంటూ స్వంత సంపాదన ఉంటే తప్ప మిగతా విషయాలు ఆలోచించను. తనని తాను పోషించుకోలేని మనిషి స్వతంత్రం గురించి ఆలోచించడానికేముంటుంది. ఆడా, మగా సమానం అని ఆలోచించే మనిషినే నేను పెళ్ళి చేసుకుంటాను. ఇప్పుడు వద్దని చెప్పు అంటుంది. కాలంతో పాటు మారుతున్న జగన్నాథం కూతురుతో చిన్న

వదినలాగా ఉద్యోగం సంపాదించుకో ముందు చదువు సంగతి చూసుకో. కులం, మతం అని లేదు తర్వాత నీ ఇష్టం అంటే ఎంతో సంతోషిస్తుంది రేఖ. ఈ ఒక్క ఆదివారం రేఖ జీవితాన్ని మరో మలుపు తిప్పి కొత్త స్వేచ్ఛా జీవితానికి శ్రీకారం చుట్టింది. చిన్ని లాంటి మగపిల్లలకు కూడా అన్ని పనులు ఇళ్ళలోనే నేర్పాలని నేర్చుకుంది. చివరికి ఆడా, మగా అంతా సమానమనే ఒక కొత్త సమాజానికి తన వంతు చేయూతనివ్వబోతోంది.

**ఆధార గ్రంథాలు :**

1. అమ్మకి ఆదివారం లేదా? - ముప్పాళ్ళ రంగనాయకమ్మ
2. తెలుగు సాహిత్య సమీక్ష - జీ నాగయ్య
3. కథా శిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య

★★★

# గురజాడ వారి ముత్యాల సరాలు - సామాజిక సందేశం

- డా॥. జి. అనసూయమ్మ, పాఠశాల సహాయకులు (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోవూరు, నెల్లూరు జిల్లా.

గురజాడ వేంకట అప్పారావు గారు భావం, భాష, సామాజిక దృక్పథం కల్గిన వ్యక్తి, వీరి రచనల్లో వాస్తవిక జీవితం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. సామాజిక దృక్పథం కలిగిన ఆధునిక రచయితల్లో ముఖ్యులు. వీరు సమాజంలోని దురాచారాలను రూపుమాపడానికి తన రచనల ద్వారా నడుంకట్టి సఫలీకృతులయినారు. గురజాడ వారు సమకాలీన చైతన్యంతో కూడిన కవితా వస్తువును సమాజం నుంచే గ్రహించి సగటు మనిషికి అర్థమయ్యే విధంగా రాశారు. ఇలా రాయడానికి ఆయన ఒక కొత్త చంధస్సుని రూపొందించుకున్నారు. ముత్యాలు పొదిగిన సరం అందంగా, ఆకర్షణీయంగా ఉన్నట్లుగా గురజాడ వారు తన కొత్త చంధస్సుకు 'ముత్యాల సరాలు' అని పేరు పెట్టుకున్నారు. ఈ ముత్యాల సరాలు గేయ రూపంలో ఉంటాయి. ఇవి పాడుకోవడానికి అనువుగా ఉండడమే గాకుండా వీటిని పాడిన వెంటనే భావం స్ఫురించడంతో పాటుగా గేయం మొత్తం మనస్సు లోతుల్లో నిలిచిపోతుంది. ముత్యాల సరములు, కాసులు, కన్యక, లవణరాజుకల, పూర్ణమ్మ, దేశభక్తి, మనిషి అనేవి 'ముత్యాల సరాలు'లోని ముఖ్య ఖండికలు. ఈ ఖండికల ద్వారా గురజాడ వారు సమాజానికి అందించిన సందేశం గురించి చర్చించడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

## ముత్యాల సరములు ఛందస్సు :

గురజాడ రచనల కవితా సంపుటిని శెట్టి ఈశ్వరరావు గారు సంపాదకత్వం వహించిగా దీనిని విశాలాంధ్ర వారు ప్రచురించారు. ఈ ముత్యాల సరములు తెలుగు సాహిత్యంలో మార్పులను తీసుకురావడానికినాంది పలికింది. దీనిలో గురజాడవారు వస్తువు, కవిత్వం యొక్క విశిష్టతను గురించి ఇలా తెలిపారు.

'గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తేటైన మాటలు
క్రొత్త పాతల మేలుకలయిక
క్రొమ్మెరుంగులు చిమ్మగా'

అంటూ గేయ కవితను ప్రారంభించారు. ప్రాచీన కాలం నాటి పద, భాషాడంబరం ప్రదర్శించకుండా నూతన ఛందస్సును నిర్మించుకొని, కొత్త, పాత విధానాన్ని కలుపుకొని తేనెలొలుకు తేటైన తెలుగు మాటలతో కవిత్వం చెప్పారు. ప్రాచీన కాలంలో పాల్కురికి సోమ నాథుడు ప్రజలకు ప్రాధాన్యతనిచ్చి కావ్య వస్తువు ఛందస్సులోను గేయరూపంలో ఉండే ద్విపద, రగడ వంటి వాటితో రచనలు చేశారు. దీనిని స్ఫురించేవే కొత్తపాతల మేలుకలయిక. గురజాడవారు జానపదగేయ బాణిలో ముత్యాల్లాంటి పదాలను ఏర్చి, కూర్చి, ముత్యాల సరాలు రచించారు.

'మెచ్చనంటా నీవు నీవిక
మెచ్చకుంటే మించిపాయెను
కొయ్యబొమ్మలె మెచ్చు కళ్ళకు
కోమలుల సౌరెక్కునా?'

గురజాడవారు పై కవితా పంక్తులలో నూతన కవితా విధానం గురించి ప్రస్తావిస్తూ నాటి సంప్రదాయవాదులకు చెదరకుండా వారి కవిత్వంతో సమాధానం చెప్పారు. వారి నూతన కవిత్వాన్ని సమర్థించకపోయిన నష్టం ఏమిలేదు అని భావించారు. నూతన కవితా దృక్పథం ప్రతిష్ఠించారు. వీరి ముత్యాల సరాలు కథాత్మక గేయ కవితలో వస్తువు ముఖ్యంగా నాటి కులం మూఢనమ్మకాలపై వ్యతిరేకతను నూతన హేతువాద దృక్పథంతో సాగింది.

## సామాజిక సందేశం :

ముత్యాల సరాలు ద్వారా గురజాడ వారు ఆనాటి సమాజంలోని దురాచారాలు, అంటరానితనం ఎంత తీవ్రస్థాయిలో ఉండేవో తెలిపారు. అంతే గాకుండా సమాజంలోని మూఢనమ్మకాలు, అంటరానితనం తొలగి పోయి సమసమాజం ఏర్పాటు కావాలని ఈ ఖండిక ద్వారా తెలిపారు.

## కాసులు :

గురజాడవారి 'కాసులు' గేయకవితలో నూతన ప్రేమ

సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ముఖ్యంగా దీనిలో స్త్రీ, పురుషుల మధ్య ఉండవలసిన ఐక్యతను గురించి తెలిపారు. భర్త దైవంతో సమానం అనే పాత మాటలు వద్దని, భార్యాభర్తలు ఇద్దరు సమానమే అని ఎవరి గొప్ప వారిదన్నారు. ఇద్దరు కలిసి మెలసి ఉండడం వలన ఇద్దరి మధ్య అనురాగం, ఆప్యాయతలు పెరుగుతాయని కాసులు ఖండిక ద్వారా సమాజానికి సందేశం అందించారు.

'ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును'

భార్యాభర్తలు ఇద్దరు అన్యోన్యంగా ఒకరిపై మరొకరు ప్రేమను చూపించుకున్నట్లయితే ఆ ప్రేమ జీవితాంతం వరకు నిలిచి ఉంటుందని గురజాడ వారు రెండు పంక్తుల్లో నే నూరేళ్ళ జీవితసారాన్ని ప్రబోధించారు.

### కన్యక :

గురజాడవారి 'కన్యక' కవితలో అధికారం ఉందనే గర్వంతో ఏమి చేసినా తనను ఎవరూ ఏమీ చేయలేరనే రాజు గర్వం, కోటలు మట్టి కలిసిన విధానం కళ్ళ ముందు కదిలాడుతున్నట్లు అక్కడ జరిగిన సంఘటనలను కరుణ రసాత్మకంగా తెలిపారు. శెట్టిగారి ఇంట పుట్టిన కన్యకను రాజు ఆశించడం. రాజు తన అభిప్రాయాన్ని కన్యకకు తెలియజేస్తాడు. రాజు అభిమతానికి కన్యక అంగీకరించదు. కన్యకను రాజు బలత్కరించడానికి ప్రయత్నిస్తాడు. తన వారు ఎవరూ కూడా రాజును ఎదిరించే సాహసం చేయరు. చివరికి కన్యక గుడి ముందు కాలుతున్న అగ్ని గుండంలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది.

### సామాజిక సందేశం :

రాజును ఎదిరించే ధైర్యం ఎవరికీ లేదని తెలిసిన కన్యక వారి బంధువులను ఉద్దేశించి ఇలా అంటుంది.

'పట్టమేలే రాజు అయితే
రాజునేలే దైవ ముండదే
పరువు నిలుపను పౌరుషము
మీకేల కలగదొకో!'

రాజ్యాన్ని పరిపాలించే రాజు అని రాజుని చూసి భయపడుతున్నారు. రాజుని పరిపాలించే దైవం ఉంది కదా! ఆ దైవం చూస్తూ, ఊరుకోదు. సాటి కలానికి చెందిన స్త్రీని పరాయి పురుషుడు బలవంతంగా చెరబట్టాలని అనుకుంటుంటే మీరు ఎలా చూస్తూ ఉంటారు. పరువు నిలుపుకోవడానికి కొంచెం అయినా పౌరుషం కలిగి ఉండాలి కదా అంటూ కన్యక తమ వారిని ఉద్దేశించి మాట్లడుతుంది. ఆ రాజుని ఆనాటి రాజుల దుశ్చర్యలను గురించి తెలిపారు. స్త్రీలకు స్వేచ్ఛ లేకుంటే సమాజంలో వారి పరిస్థితి ఎలా ఉంటుందో విశదీకరించారు. ఎదుటి వాళ్లకు భయపడుతున్నంత కాలం వాళ్ళు భయపెడుతూనే ఉంటారని, ఎదురు తిరిగి పోరాడితే ఎంతటి శత్రువునైనా జయించవచ్చనే దృఢసంకల్పాన్ని కల్గిస్తుంది. బలవంతంగా ఇతరులకు సంబంధించిన దానిని ఆశించి పొందాలని అనుకుంటే దాని ఫలితము ఎంత దారుణంగా ఉంటుందో కన్యక పాఠం ద్వారా రచయిత తెలిపారు. అత్యాశ పరుడైన రాజు కన్యకను కోరుకొని, ఆమె ఆత్మార్పణకు కారణమవుతాడు. చివరికి రాజు మరణించడం, రాజ్యాం సర్వనాశం కావడం ఈ గేయం ద్వారా తెలుస్తుంది.

### లవణరాజు కల :

1911వ సంవత్సరంలో గురజాడవారు లవణరాజు కల అనే గేయ రచన చేసి ఆంధ్ర భారతిలో ప్రచురించారు. డామన్ పితియస్ కథలో గ్రీకు దార్శనిక సిద్ధాంతాలకు నూతన వ్యాఖ్యానం చేసి అంటరాని తనాన్ని నిరశించారు. మానవతా వాదము ఇందులో మనకు కనిపిస్తుంది. వర్ణ కట్టుబాట్లకు కట్టుబడకుండా గుణానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు ఆశించి సమాజానికి హితువు పలికారు. ఆనాటి సమాజంలో అంటరానితనం అధికంగా ఉండేది. పంచముల గాలి కూడా ఇతర కులాల వారికి సోకేది కాదు. గుడిలోకి, బడిలోకి రానిచ్చేవారు కాదు. అలాంటి పరిస్థితుల్లో గురజాడ వారు వర్ణ వ్యవస్థను రూపుమాపేందుకు నడుంకట్టారు.

### సామాజిక సందేశం :

సమాజంలో అంటరానితనం అమానుషంగా

తయారయింది. దీనిని గమనించిన గురజాడ వారు ఈ దురాచారాన్ని రూపుమాపడానికి తన రచనల ద్వారా ప్రయత్నం చేసి, సఫలీకృతుడైనాడు. మనిషిలో గుణాలను చూడాలే కానీ కులం ప్రధానం కాదని సమాజానికి హితువు పలికారు. అగ్రకులాల వారు వారి అవసరాలకు పంచముల శ్రమను దోచుకుంటారు. రాజకీయ అవసరాలు వచ్చినప్పుడు సహపంక్తి భోజనాలు చేయడం లాంటివి చేస్తారు. అలా చేస్తే కులం అనేది సమసిపోదని, పంచములకు చెందిన అమ్మాయిని వివాహం చేసుకుంటే నిజమైన ఐక్యమత్యం కలుగుతుందంటారు. ఆ విషయం గురించి గురజాడవారు ఇలా అంటారు.

'కలసి మెసగిన యంత మాత్రనె
కలుగబోదీ యైక్యమత్యము
మాలమాదిగ కన్నె నెవతినో
మరులు కొనరాదా'

అంతేగాకుండా మంచితనం అనేది ఎక్కడ ఉంటుందో అక్కడ కులాల ప్రస్తావన తీసుకురాకూడదని విశ్వసించారు. ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, మంచి అనేది మాల అయితే ఆ మాల కులానికి చెందిన వ్యక్తిని నేనే అవుతానని గురజాడ కులగజ్జి లేని సమాజం కోసం ఆరాటపడినట్లు తెలుస్తుంది. ఆ విషయాన్ని గురించి ఇలా అంటారు.

'మంచి అన్నది మాల అయితే
మాల
నే అగుదున్'

పూర్ణమ్మ

ఆనాటి సమాజంలో బాల్య వివాహాలు అధికంగా జరిగేవి. ముక్కు పచ్చలు ఆరని ఆడపిల్లలకు కూడా వావాహాలు చేసే వారు. ఈ దురాచారం ఎంతో పసిమొగ్గలను సతీసహగమనం, ఆత్మార్పణకు బలిగొన్నాయి. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి, సమాజంలో మార్పుకోసం సమాజానికి కనువింపు కలిగించడానికి గురజాడ వారు కరుణ రసాత్మకంగా 'పూర్ణమ్మ' గేయ రచన చేశారు. ఇది పాడుకోవడానికి అనువుగా ఉండి చక్కటి భావాలను కలిగి ప్రతి శ్రోత హృదయాన్ని ద్రవింప చేస్తుంది.

సామాజిక సందేశం

ఆడపిల్ల పుడితే అదృష్టం అని కాకుండా అరిష్టంగా భావించే రోజులవి ఆ సమయంలో గురజాడ వారు వారి రచనల ద్వారా సమాజంలోని దురాచారాలను రూపుమావడానికి ఉద్యమించారు. ఆడపిల్ల తల్లిదండ్రులు ధనానికి ఆశపడి పదహారేళ్ళ ప్రాయం గల పూర్ణమ్మను ముదుసలి వాడికి ఇచ్చి పెళ్ళి చేసిన సంఘటన గురించి గేయంలో ఇలా అంటారు.

'కాసుకు లోనై తల్లిదండ్రీ
నెనరూ న్యాయం విడనాడి

పుత్తడి బొమ్మ పూర్ణమ్మను వొక

ముదుసలి మొగుడుకు ముడివేసి'

పూర్ణమ్మకు ముదుసలి వానితో వివాహం చేసిన తరువాత ఆమె ఆడుకోవడానికి వెళ్ళేది కాదు. తనతోటి పిల్లలు మొగుడు తాతయని అంటూ ఉంటే పూర్ణమ్మ తన ఇష్టదైవం అయినటువంటి దుర్గను చేరి ఏడుస్తుంది. చిన్న పిల్లలు మనస్సులు గాయ పడినప్పుడు వారు ఎలాంటి మానసిక క్షోభకు గురవుతారో గురజాడ వారు తెలియజేశారు. పూర్ణమ్మ తన అన్నదమ్ములతో, పిల్లలతో మాట్లాడుతూ, తల్లిదండ్రులను జాగ్రతగా చూసుకోండి, దుర్గాదేవిని పూజించండి అని చెబుతుంది. సాధరణంగా ఆడవాళ్ళు తమకు వచ్చిన కష్టాలను ఎదుటి వాళ్ళకు చెప్పేటప్పుడు అసలు విషయాన్ని దాచిపెట్టి, ఇతర విషయాలు చెబుతుంటారు. పూర్ణమ్మ కూడా అలాగే ప్రవర్తించింది. తాను ఆత్మార్పణ చేసుకుంటున్నాను అనే విషయాన్ని దాచిపెట్టి, ఇతర విషయాలు తన అన్నదమ్ములతో పంచుకుంటుంది. ఇక్కడ గురజాడ వారు నేర్పుగా పూర్ణమ్మ చే మాట్లాడించిన పద్ధతి ఆయన

సంస్కర్త హృదయాన్ని తెలియజేస్తుంది.

'కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమి చేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగుల్
దుర్గను జేరెను పూర్ణమ్మ'

పూర్ణమ్మ దుర్గలో లీనమై పోయిన క్రమాన్ని వర్ణించే ఘట్టము పాఠకుల మనస్సును ద్రవింపజేస్తుంది. 'దిక్కులేని వారికి ఆ దేవుడే దిక్కు' అనే సామెతలాగా పూర్ణమ్మ తన ఇష్టదైవ సన్నిధిలో ఆత్మార్పణ చేసుకుంటుంది. తీ గేయం బాల్యవివాహాలకు తెరదించ డానికి కొంతవరకు దోహదపడిందనుటలో అతిశయోక్తి లేదు.

## దేశభక్తి :

గురజాడ వారి 'దేశభక్తి' గేయం ద్వారా ప్రపంచ మానవాళికి గొప్ప విశ్వమానవత ప్రేమను పంచారు. దీని ద్వారా మానవతా వాదం, దేశభక్తి, మరియు జాతీయత అన్ని రంగాల అభివృద్ధిని కాంక్షించారు. ఈ గేయంలో ఎక్కడా కూడా దేశము పేరు కానీ మతము పేరు కానీ లేకుండా ప్రపంచంలోని అన్ని దేశాల వాళ్ళు ఈ గేయాన్ని పాడుకొనే విధంగా రచించారు. ఈ గేయంలో అన్ని వర్గాల వారి గురించి వాళ్ళ యొక్క విశిష్టతను గురించి తెలిపి యున్నారు. దేశభక్తి గేయాన్ని అర్థం చేసుకోవడానికి పాండిత్యం అవసరం లేదు. సగటు మానవుడు చదివి అర్థం చేసకోగలడు. అంతటి సులువైన పదజాలంతో గురజాడ వారు రచించారు. ఈ గేయంలోని ఒక్కొక్క పద్యం ఒక ఆణిముత్యమై 'ముత్యాల సరాల'ను ముచ్చట గొలుపుతాయి.

## సామాజిక సందేశం :

ప్రతి భారతీయ పౌరుడు తనకు దేశభక్తి ఉందని గొప్పలు చెప్పుకుంటుంటారు. అలాంటి వారిని ఉద్దేశించి గురజాడ వారు ఇలా అంటారు.

'దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టి వోయి
గట్టి మేల్ తలపెట్టవోయ్'

కొంతమంది గొప్పలు చెప్పుకుంటూ, కాలం గడుపు తుంటారు. అలాంటి వాళ్ళను గురించి గురజాడ వారు పై విధంగా అంటారు. వట్టి మాటలు చెప్పకుండా ఏదైనా ఒక పని చేసి చూపించ మంటాడు. ప్రతి మనిషిలో మంచి అనేది పెంచాలని, ఎదుటి వాళ్ళలో మంచిని పెంచాలంటే మనం మంచి వారిగా ఉండాలనే విషయాన్ని నిగూఢంగా ధ్వనింపజేశాడు.

## మనిషి :

గురజాడ వారి 'మనిషి' గేయం హేతువాద దృష్టితో రాసిన గేయం మనిషి చేసిన రాయిరప్పకు మహిమ కలదని సాగి మొక్కడం అనేది మనిషి, రాయికన్నా తక్కువగా చూడడమే అని విమర్శించారు. మనిషి యొక్క మనసు అని పనులకు ఆధారం. మానవ సేవయే మాధవ సేవ అని మనిషి యొక్క విశిష్టతను ఎలుగెత్తి చాటారు.

## సామాజిక సందేశం :

గురజాడ వారు మనిషి గొప్పతనాన్ని గురించి 'మనిషి' గేయంలో ఇలా అంటారు.

'యెల్ల లోకములొక్కయిల్లై
మతములన్నియు సమసిపోవును
జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును'

గురజాడ అప్పారావుగారు మనిషి విశ్వ ప్రేమికుడు కావాలని ఆకాంక్షించాడు. అలాంటి రోజులు రావాలని ప్రగాఢంగా వాంఛించారు. ఆ దిశగా రచనలు రాస్తూ, సమాజాన్ని సంస్కరించడానికి పూనుకున్నాడు.

'బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు
ప్రీతి గూర్చునో వాడే ధన్యుడు'

అనే మాటలు గురజాడ వారికి చక్కగా సరిపోతాయి. ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ, పరిస్థితులలో గురజాడవారి దేశభక్తి గీతం నేటి యువతకు భవితకు స్ఫూర్తిగా నిలుస్తుంది. వారి హేతువాద దృక్పథం నవ్య కవితా విధానాలు తెలుగు సాహిత్య వినీల ఆకాశంలోని ముచ్చట గొలిపే తారకల్లాగా సుస్థిరంగా నిలిచి ప్రకా శిస్తుంటాయి.

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు - ప్రయోగములు - సినారె
2. గురజాడ రచనలు - ఈశ్వరరావు సెట్టి
3. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య 2వ సంపుటం
4. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం - వేల్చేరు నారాయణరావు

★★★

# రామాయణం - రామతత్త్వం - ఆదర్శ కుటుంబం

- డా॥. పురుషోత్తం గుంట, తెలుగు పరిశోధకులు, తమ్మినాయుడుపేట, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా.

మనిషి జీవితాన్ని చక్కదిద్ది సత్ప్రవర్తనను కలుగజేస్తూ వాటితో పాటు ముక్తిని ప్రసాదించే గ్రంథాలనేకం మన మహర్షులచే రచించబడ్డాయి. సాధరణ ప్రజానికానికి అందుబాటులో ఉండేందుకు పైకి కథలుగా కనిపించే టట్లు లోలోపల ఆద్యాత్మిక విజ్ఞానం అంతర్భాగంగా ఉండేటట్లు కొన్ని గ్రంథాలు రచించబడ్డాయి. వాటిలో రామాయణ, భారత, భాగవతాలు,అత్యంత ముఖ్య మైనవి.

భారతీయ సాహిత్యంలో ఆదికవి వాల్మీకి రాసిన శ్రీమద్రామాయణం ఒక మేలిమి ముత్యం ఈ రాముని చరితమును నవరసభరితంగా తీర్చిదిద్ది యుగయుగాలకు తరతరాలకు పూజనీయ గ్రంథంగా రూపకల్పన చేసారు.

రామాయణం సమాజంలోని వ్యవస్థలకు ఒక దర్పణంగా కన్పిస్తుంది. రామాయణంలోని కుటుంబ వ్యవస్థ ఆదర్శకుటుంబ వ్యవస్థకు ప్రతీకగా నిర్మించ బడింది. భారతీయ కుటుంబ జీవనానికి ఉన్న ప్రత్యేకతను రామాయణం చాటి చెప్పింది. నాగరికత, అభివృద్ధి పేర్లుతో ఉన్నత స్థాయిలో ఉన్నామని చెప్పుకునే ఏ దేశానికి ఇటువంటి గొప్ప సంస్కృతి ఉందనిపించదు.

రామాయణం కథానాయకుడైన శ్రీరాముడు దశ రథుని అగ్రతనయుడు, దశరధుని ముగ్గురు భార్యలు వారి బిడ్డలగు రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను ఈర్ష్య ద్వేషాలు లేకుండా పుత్ర వాత్సల్యంతోనే చూస్తారు. వారికి వారి పిల్లల మధ్య తన పర భేదం లేకుండా పెంచుతారు. ఇది ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ఉదాహరణ.

తెల్లవారితే పట్టాభిషిక్తుడుయి సింహాసనం అధిష్టంచ వలసిన శ్రీరాముడు తండ్రి మాటకొసం అడవులకు వెళ్ళడానికి పూనుకున్నాడు. ఇది తండ్రిమాటకు పుత్రుడిచ్చే విలువకు సంకేతం. తన పట్టాభిషేకం ఆగిపోయిందని రాముడు బాధపడలేదు కాని, తన తండ్రి దు:ఖాన్ని చూసి బాధపడ్డాడు. కైకేయి కోరిక ప్రకారం అడవులకు వెళ్ళ వలసింది రాముడు ఒక్కడే కాని, శ్రీరాముని ధర్మపత్ని సీతమ్మ కూడ అతని వెంట బయలు దేరింది. ఒక రాజకాంత రాణివాసం వీడి అరణ్యవాసానికి వెళ్ళడానికి సిద్ధపడింది. అంటే తాను ఏడడుగులు వేసి నడిచిన భర్త వెంట ఎంతదూరమైన ఎంతకష్టమైన వెళ్ళడానికి సిద్ధపడిన భారతీయవనిత. ఈమెకు భర్తయే సర్వస్వం.

ఇక అన్న రాముడు లేని రాజ్యంలో తానుండలేనని, శ్రీరామచంద్రుడే తనకు రాజ్యం కన్నా భోగభాగ్యాలు కన్నా ఎక్కువని, లక్ష్మణుడు కూడా అన్నావదినల వెంట బయలుదేరాడు. ఈ రామ లక్ష్మణుల అనుబంధం ఈనాటి సమాజంలోని అన్నదమ్ములు ఆదర్శంగా తీసుకుంటే కలతలు లేని సమిష్టి కుటుంబాలు వర్ధిల్లు తాయి.

రాముడు వనవాసానికి వెళ్తున్నప్పుడు అతనిని అను సరించి వస్తున్న పౌరులతో అయోద్యకు తిరిగిపొమ్మని, తనపైవున్న ప్రేమను, వాత్సల్యాన్ని, గౌరవాన్ని కాబోయే రాజు భరతుడిపై చూపమంటాడు. భరతుడు వయస్సులో చిన్నవాడైనా జ్ఞానవంతుడు, మంచి స్వాభావం కలవాడని, అయోద్యకు తగిన రాజని అంటాడు. తన వనవాసానికి పరోక్ష కారణమైన కైకేయికి పుత్రుడైన భరతుడిని కూడా ప్రేమగా స్వీకరించిన అన్న శ్రీరాముడు.

తాతగారి ఇంటినుండి అయోధ్యకు వచ్చిన భరతుడు తండ్రి మరణం, అన్న వనవాసంగూర్చి తెలుసుకొని తీవ్ర మనస్థావం చెందుతాడు. కైకను దూషిస్తాడు. చిత్రకూటానికి వెళ్ళి రామున్ని అయోధ్యకి రమ్మని ప్రార్థిస్తాడు.తనకు రాజ్యపాలన వద్దని రాముని సేవ చేసుకుంటూ బతుకుతానని, తానుకూడ వనవాసం చేస్తానన్న భరతునితో రాముడు ఈ విధంగా

పట్టంబు దొలగి తాపసి నైతినేను
పట్టంబు గలిగి తాపసి యయ్యెనతడు
అన్నదమ్ముల పాడి యా పుణ్యుంజూసి

యెన్న నెవ్వరికైన నిక నేర్వవలయు
(రంగనాథ రామాయణం)

ప్రశంసిస్తూ అంటాడు.

రాముడు నచ్చజెప్పటంతో రాజ్యానికి వెళ్ళడానికి సిద్ధపడ్డ భరతుడు అన్న రాముని పాదుకలైన ఇవ్వమని వాటిని సింహాసనం మీద ఉంచి తాను కేవలం శ్రీరామ ప్రతినిధిగా రాజ్యాన్ని పాలిస్తానంటాడు. ఇక్కడ భరతుడి పాత్రలో రాజ్యంకన్న తనకు అన్నయే మిన్న అనే తమ్ముడు దర్శనమిస్తాడు. రామాయణంలో ఇంత విశిష్టమైన భరతుడిపాత్ర తమ్ములందరికి ఆదర్శం.

ఇక అరణ్యంలో లక్ష్మణుడు ప్రతిక్షణం సీతారాములకు కావలి కాస్తూ ఒక సేవకుడిగా సేవ చేస్తాడు. లక్ష్మణునితల్లి సుమిత్ర లక్ష్మణుడిలో ఈ స్వభావానికి ఏనాడు అడ్డుచెప్పలేదు. సీతారాముల వెంట లక్ష్మణుడు వెళ్ళినపుడు సుమిత్ర ఈ విధంగా పలికింది.

రామం దశరథం విద్ధిమాం విద్ధిజనకాత్మజామ్
అయోధ్యామటవీం విద్ధిగచ్ఛ తాతయథాసుఖమ్
(శ్రీమద్రామాయణం అయోధ్యకాండ
40 స॥ 9వ శ్లో॥)

పై శ్లోకం భావం రాముడే ధశరధుడని భావించు, సీతయే నీ తల్లి అని భావించు, అడవే అయోద్య అని భావించునాయన సుఖంగా వెళ్ళు.

ఈ సుమిత్ర పాత్రను ఆదర్శంగా తీసుకుంటే ప్రతీ స్త్రీ కూడా అందరూ మనవారే అనే భావంతో తోడికోడళ్ళను, ఆడపడుచులను, సొంతతోబుట్టువుల్లా చూసుకోగలుగుతుంది.

రాముని సోదరులలో చిన్నవాడైన శత్రుఘ్నుడు రామభరతుల పరలోక గమనాన్ని విని వెంటనే వచ్చి అన్నలని అనుసరిస్తాడు. ఇలా ఒకరికోసం ఒకరు దేనికైనా సిద్ధపడే రామలక్ష్మణ భరత శత్రుఘ్నులను చూసిన వారెవరైన అన్నదమ్ములంటే ఇలా ఉండాలంటారు. నేటి కుటుంబాలలో సోదరుల మధ్య ఇంత ప్రేమ అవగాహన ఉంటే న్యాయస్థానాలవసరం కొంతైనా తగ్గిఉండేది.

తన భర్త రావణుడు చేసిన తప్పును ధైర్యంగా చెప్పి భర్తను సన్మార్గంలో పెట్టాలని చూసిన భార్య మండోదరి. మహాశూరుడైన రావణుడు ఒక స్త్రీని అపహరించి తీసుకురావటం ఏమిటి! భర్తలేని సమయంలో పరస్త్రీని, మాయవేషం ధరించి నమ్మించి తీసుకొనిరావడం క్షమించరాని తప్పు. ఇది దీరుల చేయవలసిన పనికాదు. నీవు యుద్ధంలో భయపడటం నాకు ఎప్పుడూ తెలియదు. నీ పాపం పండటం వలనే నీవు సీతను అపహరించావు అని రావణుని అతని భార్య హెచ్చరించింది.

ఏ యుగంలో అయినా ఒక వ్యక్తి పక్కదారి పడుతున్నప్పుడు అతనిని సరైన మార్గంలో నడిపించుటకు ఆ ఇంట్లో స్త్రీమూర్తి నడుంకట్టాలని రామాయణం మనకు తెలియజేస్తుంది. లోకంలో శిష్టులకు అపకారం కలిగించే వారిని శిక్షించడానికి శిష్టులైన తన భక్తులను రక్షించడానికి భగవంతుడు అవతరిస్తూ వచ్చాడు. భగవంతుని అవతారాలన్నింటిలో ఉదాత్తమైనది శ్రీరామా వతారం. సమాజానికి సమాజంలోని కుటుంబానికి ఉన్నత విలువలను ఇవ్వడానికి రామయణంలోని అనేక పాత్రలు ప్రయత్నించాయి.

ఈ విధంగా సర్వలోక శ్రేయస్సే శ్రీరామతత్త్వం అని రామాయణం చెబుతుంది.

**ఆధార గ్రంథాలు :**

1) రామాయణం మానవతా వికాసం- డా॥ తుమ్మలపల్లి వాణీకుమారి
2) అంతరార్థ రామాయణము - డా॥ వేదుల సూర్యనారాయణ శర్మ
3) జ్ఞానపీఠవిశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షకావ్య వైభవం - డా॥. కోటి సూర్యనారాయణ మూర్తి.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలు

- డా॥. తంగి ఓగేశ్వరరావు, తెలుగు అధ్యాపకులు, వి.వి.గిరి ప్రభుత్వ కళాశాల, దుంపగడప.

కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై గారు 1936 ఫిబ్రవరి 1న చిత్తూరు జిల్లా తలుపులపల్లెలో జన్మించారు. ఆయన చిత్తూరు జిల్లాలోని పలు పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి, 1994లో కలిచెర్ల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ అనంతరం పిళ్ళై గారు తన పూర్తి సమయాన్ని తెలుగు భాషాభివృద్ధికి వినియోగించారు. అచేతన స్థితిలో ఉన్న మదనపల్లి రచయితల సంఘంలో తిరిగి చైతన్యం నింపారు. తెలుగు సాహిత్యంలో పద్యం, నవల, కథ, వ్యాసం, నాటకం మొదలైన అన్ని ప్రక్రియలలోనూ రచనలు చేశారు.

తెలుగు ఎప్పుడు పుట్టింది ? ఎక్కడ పుట్టింది ? ఎలా ప్రాచుర్యం పొందింది ? అనే అంశాల గురించి అనేక పరిశోధనలు జరిగాయి. అనేక పుస్తకాలు, వ్యాసాలు వచ్చాయి. అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించబడ్డాయి. కాని ఈ సిద్ధాంతాలన్నీ చాలమట్టుకు పరస్పర విరుద్ధమైనవి. కొన్ని స్వవచో విఘాతాలు కూడా అంటే మొదటి పేజీలో చెప్పిన సిద్ధాంతానికి భిన్నంగా పదో పేజిలోనే మరో సిద్ధాంతం. ఈ సిద్ధాంతాలను, వాటిలోని యథార్థను, లోపాలను, తన పరిశీలనాంశాలను జోడించి కరణం బాలసుబ్రహ్మణ్యంపిళ్ళైగారు 'తెలుగు:ఎప్పుడు.. ఎక్కడ..ఎలా..?' అనే పుస్తకం రాశారు.

ఇంతకు ద్రావిడులు ఎక్కడి వారు? వారి భాష ఏది? ఆ భాషలో నుండి పుట్టిన శాఖలేవి? వాటిలో తెలుగు ఎప్పుడు పుట్టింది? ఎక్కడ పుట్టింది? ఎలా విస్తరించింది? ఎలా ప్రాచుర్యం పొందింది? ఎప్పుడు ఎలా లిపిని సృష్టించుకుంది? ఎలా వాఙ్మయ నిర్మాణ యోగ్యతను సాధించుకుంది? అనే ప్రశ్నలకు భిన్న వ్యక్తులు భిన్న సమాధానాలు వ్యక్తం చేశారు. "పై ప్రశ్నల కన్నింటికీ నేను చదివిన పుస్తకాల నుండి నాకు ప్రామాణికాలని తోచిన అంశాలను గ్రహించి, వాటిని నా స్వీయ అభిప్రాయాలను చేర్చి, బహుముఖ సిద్ధాంత ప్రతిపాదనలను పరిహరించి, ఏకముఖ సిద్ధాంత ప్రతిపాదనగా ఈ చిన్న గ్రంథం వ్రాయడం జరిగింది" అని పిళ్ళైగారు 'తెలుగు: ఎప్పుడు.. ఎక్కడ..ఎలా..?' అనే పుస్తకం రాయడానికి గల కారణాన్ని పేర్కొన్నారు.

క్రీస్తుకు పూర్వం దాదాపు మూడు వేల సంవత్సరాల నాడు సింధూ నదీ తీరంలో ఒక గొప్ప నాగరికత పరిఢవిల్లింది. అది పట్టణ నాగరికత. ఈ నాగరికత ప్రజలు వట్టణాలు నిర్మించుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. వీరు శాంతి ప్రియులు. అదే సమయంలో మధ్య ఆసియా నుండి ఆర్యులు అనేవారు భారతదేశంలో అడుగుపెట్టారు. పశుపోషణ, వేట వీరి వృత్తులు. వీరి భాష సంస్కృతం. వీరు యుద్ధప్రియులు. అలా వచ్చిన ఆర్యులు సింధూ ప్రాంత ప్రజలపై పడ్డారు. ఆర్యుల చేతిలో ఓడిపోయిన సింధూ ప్రాంత ప్రజలు దక్షిణానికి వలస వెళ్ళిపోయారు. వారే ద్రావిడులు. వారి భాష మూల ద్రావిడ భాష.

అలా దక్షిణాదికి వలస వచ్చిన ద్రావిడలు దక్షిణ దేశమంతటా విస్తరించారు. ఈ విస్తరణలో భాగంగానే వారు నాలుగు ప్రధాన శాఖలుగా చీలిపోయారు. వారే తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ ప్రాంత ప్రజలు. ఇదే ఈనాటి మన దేశ చరిత్రకారులు స్థూలంగా చెబుతున్న భారతదేశ చరిత్ర.

ఇది నిజానికి మనం రాసుకున్న చరిత్ర కాదు. పాశ్చాత్యులు రాసిన మన దేశ చరిత్ర. మన దేశానికి వచ్చి, మన పుస్తకాలు చదివి, మన నేలలో త్రవ్వకాలు జరిపి, ఇక్కడ లభించిన శిలాశాసనాలను మన పండితుల సహాయంతో చదివి, మన పండితుల అభిప్రాయాలను కూడా సేకరించి పాశ్చాత్యులు - ముఖ్యంగా ఆంగ్లేయులు మన దేశ చరిత్రను రాశారు. ఈ విషయంలో భారతీయులు వారికి ఋణపడి ఉన్నారు. అయితే ఈ పాశ్చాత్యులు తమ పాలిత దేశమైన భారతదేశ చరిత్ర

తమ గ్రీకు, రోమన్ చరిత్రల కంటే ప్రాచీనమైనదని అంగీకరించలేకపోయారనీ, మన చరిత్ర ప్రాచీనతను సాధ్యమైనంతవరకూ తగ్గించే ప్రయత్నం చేశారనీ, ఈ విషయంలో మన వారిని ఒప్పించగలిగారనీ, ఈ కుట్రను అర్థం చేసుకోకుండా మన వారు వారి మాటలను గ్రుడ్డిగా అంగీకరించారని బాలసుబ్రహ్మణ్యం పిళ్ళేగారు పేర్కొన్నారు.

భారతీయులకు చారిత్రక స్పృహలేదన్న మాట సరి కాదు. వారికి ఉన్న చారిత్రక స్పృహ అంతా పురణాలలో, ఇతిహాసాలలో నిక్షిప్తమైవుంది. మన పురాణాలనూ, ఇతిహాసాలనూ నిశితంగా, సానుకూల దృష్టితో విశ్లేషించి చూస్తే అనేక చారిత్రక అంశాలు గోచరిస్తాయి. పురాణేతి హాసాలు అనగానే అవేవో పుక్కిటి పురాణాలని కొట్టి వేయరాదు. అందులోనుండి చారిత్రకాంశాలను వెదకి వెలికితీయాలి. ఇక్ష్వాకుడు, సగరుడు, భగీరథుడు, పరశు రాముడు, రాముడు, యయాతి, కృష్ణుడు వీరందరూ చరిత్రక పురుషులే.

వీరు భారతదేశ చరిత్రలో అనేక పరిణామాలకు కారకులైన మహాపురుషులు. వీరు చేసిన ఘనకార్యాలు మన పురాణేతిహాసాలలో వర్ణించబడ్డాయి. చరిత్రను భద్రపరచుకోలేని మన చరిత్రకారుల అవగాహన లోపం వల్ల వారి చరిత్రలు కొంత ముందువెనుకలై కలగా పులగమైపోయాయి. మన పురాణేతిహాసాలను సానుకూల దృష్టితో చూస్తే మనం మన చరిత్రను ఖచ్చితంగా నిర్మించుకోవచ్చు. "ఇవన్ని పుక్కిటి పురాణాలైతే రామా యణాన్ని, మహాభారతాన్ని ఇతర ఇతిహాస పురాణాలను వ్రాసిన వివిధ రచయితలు వీటినన్నింటినీ ఒకే రీతిలో ఇంత ఘనంగా వర్ణించి ఉండరు" అని బాలసుబ్ర హ్మణ్యం పిళ్ళేగారు పేర్కొన్నారు.

ఒకచోట త్రవ్వకాలలో దొరికిన వస్తువులాంటివే మరొక చోట దొరికితే వాళ్ళూ, వీళ్ళూ ఒకటే అనడం, ఒకచోట బయటపడిన కట్టడాల లాంటివే మరొక చోట బయట పడితే వాళ్ళూ,వీళ్ళూ ఒకటే అనడం, వాళ్ళకూ వీళ్ళకూ సంబంధాలున్నాయనడం సమంజసం కాదు. విల్లమ్ములు, ఈటెలు అమెరికాలో రెడ్ ఇండియన్లూ, ఆఫ్రికాలోని బుష్‌మెన్లూ, గ్రీకులూ, ఈజిప్టువారూ, రోమన్లు, భారతీయులు ఏకకాలంలో వాడారు. వీరందరికి ఏమిటి అనుబంధం? మట్టికుండలు ఇంగ్లాండులోనూ, భారత దేశములోనూ, చైనాలోనూ ఏకకాలంలో తయారు చేసుకున్నారు. వీరందరికీ ఏమిటి అనుబంధం? వస్త్రాలు ఆయా నాగరికతలలో ఎక్కడికక్కడే తయారు చేయబడ్డాయి. అలాగే ఆయుధాలూ, ఇండ్లూ, బావులూ, చేదలూ అక్కడికక్కడే రూపొందించబడ్డాయి. "అవసరా లను బట్టి, అవకాశాలను బట్టి, వస్తువుల లభ్యతను బట్టి వేరువేరు ఖండాలలోని మనుష్యులకు కూడా ఒకే విధమైన ఆలోచనలూ, ఆవిష్కరణలూ, వినియోగాలూ జరిగి పోతూ ఉంటాయి. కాబట్టి వివిధ ప్రాంతాల నాగరికత లలో కొంత సారూప్యం ఉండక తప్పదు. అంతమాత్రాన వారూ వీరూ ఒకటైపోరు. ఇవన్నీ వివిధ నాగరికతా కేంద్రలలో అక్కడికక్కడ పుట్టుకొచ్చేవే. కొన్న మాత్రమే ఇతరుల నుండి నేర్చుకొనేవి" అని పిళ్ళేగారు అన్న మాటలు సహేతుకంగా ఉన్నాయి.

ఈ పుస్తకంలో బాలసుబ్రహ్మణ్యం పిళ్ళేగారు మన ప్రాచీన గ్రంథాలైన పురాణేతిహాసాల ఆధారంగా మన చరిత్రను నిర్మించే ప్రయత్నం చేశారు. మన చరిత్రలో ఇప్పటి వరకూ మరుగున పడివున్న అనేక అంశాలపై ఈ పుస్తకం వెలుగులు ప్రసరించే విధంగా ఉంది.

'చరిత్రకారులు భావిస్తున్నట్లు సింధూ ప్రజలు ద్రావిడులు కాదు. ప్రపంచంలోని ఇతర భూభాగాల మాదిరిగానే దక్షిణ భారతదేశంలో కూడా ఆదిమానవులు నివశించారు. ఆహారం, నీళ్ళు, రక్షణ లభించే తుంగభద్రా కృష్ణానదీ తీరాలలోని పర్వతారణ్య గుహల్లో వారు నివశించారు. వారే రామాయణంలో వాల్మీకి ప్రస్థావించిన వానరులు. వారే మూల ద్రవిడులు. వారి భాషే మూల ద్రావిడ భాష. లంకాద్వీపంలో నివశించే రాక్షసులు కూడా ఆర్యులే. తమకంటే భిన్నమైన క్రియాపద్ధతులు కలిగిన తమవారిలోని కొందరిని రాక్షసులుగా పేరుపెట్టి, వారిని తమ నుండి దూరంగా తరిమివేశారు ఆర్యులు. వారే లంకాద్వీపవాసులైన రావణాదులు. తర్వాత కాలంలో దక్షిణ భారతదేశంపై ఆధిపత్యం సాధించడానికి ఆర్యులు,

రాక్షసులు పోటీపడ్డారు. ఈ పోరాటంలో రాముని సహాయంతో ఆర్యులు విజయం సాధించి, దక్షిణ భారతదేశంలో ఆర్య సంస్కృతిని, సంస్కృత భాషను వ్యాప్తి చేశారు. దీని ఫలితంగా మూల ద్రావిడ భాష సంస్కృత ప్రభావానికి లోనైంది. ఉత్తర భారత దేశానికి సమీపంలోని నేటి ఆంధ్ర, కన్నడ ప్రాంతాలపై సంస్కృత భాషా ప్రభావం ఎక్కువగా పడగా, మరీ దక్షిణాదిగా ఉన్న తమిళ ప్రాంతంపై ఈ ప్రభావం తక్కువగా పడింది. దీనితో మూల ద్రావిడ భాష మొదట ఆంధ్రం మరియు ద్రవిడం అనే శాఖలుగా విడిపోయింది. తర్వాత కాలంలో ఆంధ్రం నుండి కన్నడం, ద్రవిడం నుండి మళయాలం వేరువేరు శాఖలుగా విడిపోయి. ఈ ద్రవిడాన్నే ప్రస్తుతం తమిళ భాషగా పిలుస్తున్నాము.' ఇవి ప్రధానంగా ఈ పుస్తకంలో బాలసుబ్రహ్మణ్యం పిళ్ళైగారు చర్చించిన అంశాలు.

'ఆర్యులు రాక పూర్వము భారతదేశం వాఙ్మయ శూన్యంగా ఉండేది. ఆర్యులే సంస్కృత వాఙ్మయాన్ని మొదట ఉత్తర భారతదేశంలోనూ తర్వాత దక్షిణ భారతదేశంలోనూ వ్యాప్తి చేశారు. దీని ఫలితంగా మూల ద్రావిడ భాషలో వాఙ్మయ సృష్టి జరగలేదు. దక్షిణాది ప్రజలు కూడా ఈ సంస్కృత వాఙ్మయాన్నే అభ్యసించారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడి మొదట తమిళం తనకంటూ ఒక ప్రత్యేక వాఙ్మయాన్ని సృష్టించుకుంది. తెలుగు భాష సంస్కృత ప్రభావానికి పూర్తిగా లోనైంది. శాతవాహన యుగం చివరి వరకు తెలుగు లిపి రూపొంద లేదు. తెలుగు లిపిని రూపొందించే ప్రయత్నాలు శాత వాహన యుగం చివరిలో ప్రారంభమై విష్ణుకుండినుల కాలం వరకు కొనసాగాయి. విష్ణుకుండినుల అనంతరం ఆంధ్రదేశాన్ని పాలించిన రాజులు తమ శాసనాల్లో తెలుగు భాషను విరివిగా ఉపయోగించారు. ఇలా రూపొందిన తెలుగు భాష నన్నయ్య కాలానికి ఒక మహాగ్రంథం రాయగల స్థాయికి అభివృద్ధి చెందింది' అని కరణంవారు తెలుగు లిపి, వాఙ్మయం ఏర్పాటుకు దారి తీసిని పరిస్థితులను ఈ గ్రంథంలో చర్చించారు.

'మన సంస్కృతి, నాగరికతలను తెలుసుకునే ప్రయత్నాలు సింధూ నాగరికతతో గానీ, ఆర్యుల రాకతో గాని ప్రారంభిస్తే సరైన సమాధానం రాదు. ఇంకా వెనక్కు వెళ్ళి అధ్యాయనం చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే ద్రవిడ జాతి మరియు తెలుగు జాతి ఆవిర్భావం గురించి అసలు విషయాలు తెలుస్తాయి. ఇప్పుడు మనం చదువుకుంటున్న అనేక అంశాల యొక్క సత్య ప్రమాణతలోని వాస్తవికత తెలుస్తుంది' అని బాల సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు వివరించే ప్రయత్నం చేశారు.

ఆంధ్రుల ప్రస్థావన మొట్టమొదటిసారిగా ఋగ్వేద సంబంధియైన ఐతరేయ బ్రాహ్మణంలో ఉంది. ఆంధ్రులు విశ్వామిత్రుని సంతతి వారని ఆ గ్రంథం తెలియజేస్తుంది. కాని ఆలోచిస్తే దీనిలో కూడా వాస్తవికత లోదని కరణంవార పేర్కొన్నారు. విశ్వామిత్రుని పుత్రులు ఆర్యులు. వారు మాట్లాడే భాష సంస్కృతం. ఆంధ్రులు మాట్లాడే భాష సంస్కృతం కాదు. మూల ద్రావిడ భాషా జన్యం. మూల ద్రావిడ భాషా స్వరూప స్వభావాలు కలిగిన భాష. కాబట్టి విశ్వామిత్రుని పుత్రులే ఆంధ్రులనే వాదం అనుమానస్పదం అని పిళ్ళైగారు వివరించారు.

చాలామంది చరిత్రకారులు సింధూప్రజలే ద్రవిడులని సిద్ధాంతాలు రూపొందించారు. మన పాఠ్యపుస్తకాల్లో కూడా ఇదే చదువుకుంటున్నాం. కాని కరణం వారు "దాక్షిణాత్య జనులు దక్షిణ భారతదేశంలోనే ఆవిర్భ వించారనడమే యధార్థ సిద్ధాంతం, సహజ సిద్ధాంతం - సింధూ నదీ ప్రాంతం నుండి వచ్చారనడానికి విశ్వాస నీయమైన ఆధారాలు లేవు" అని పేర్కొన్నారు. నిజానికి సింధూ నాగరిక జనం దక్షిణాదికి వచ్చేంత వరకూ దక్షిణాది జన శూన్యంగా ఉండేదనడం సహసం - అది జీవ పరిణామ సిద్ధాంతానికి విరుద్ధం. అండమాన్ దీవుల్లో నాగరిక మనుష్యులు ప్రవేశించడానికి పూర్వమే అక్కడ అనాగరిక మానవులు ఉన్నారు. ఇప్పటికీ దిగంబరులు, అనాగరికులగానే ఉన్నారు. ఆంగ్లేయులు, ఆస్ట్రేలియాలో అడుగుపెట్టక పూర్వమే అక్కడ అనాగరిక ఆదిమానవులు ఉన్నారు. పాశ్చాత్యులు అమెరికాలోనూ, ఆఫ్రికాలోని దక్షిణ మధ్య ప్రాంతాల్లోనూ అడుగుపెట్టక పూర్వమే అక్కడ అనాగరిక ఆదిమానవులు ఉన్నారు. వారందరికీ

అప్పటికే వారివారి భాషలున్నాయి. ఆసియా ఐరోపా ఖండాలు కలిసి ఉన్నందువల్ల గ్రీకు, ఈజిప్టు, ఆరేబియా, భారతదేశం, చైనాలలో ఇతరేతర సంపర్కం వల్ల నాగరికత తొందరగా అల్లుకొని అభివృద్ధి చెందింది. ఇతర ప్రాంతాలతో సంబంధంలేని ద్వీపాల వంటి ఖండాల్లో వేలకొలది సంవత్సరాలు నాగరికత కన్ను తెరవనే లేదు. అంత మాత్రాన అక్కడ జన సముదాయమే లేదనడం జీవ పరిణామ సిద్ధాంతానికి విరుద్ధం. దీన్ని బట్టి దక్షిణ భారతదేశంలో కూడా మిగితా ప్రాంతాల మాదిరిగానే ఆదిమానవుడు సంచరించాడని స్పష్టమౌతుంది.

"కిష్కింధలో నివాసం చేసుకొని ఉండినవారే రామాయణంలో చెప్పబడిన వానరులు. వారే ఆధునిక చరిత్రకారులు చెబుతున్న ద్రావిడులు" అని బాల సుబ్రహ్మణ్యపిళ్ళైగారు చెప్పారు. రామాయణంలో వాల్మీకి ఈ వానరులకు తోకలున్నట్లు వర్ణించారు. కానీ అది కావ్య సౌందర్యానికే కావచ్చు. వారు మామూలు కోతులైతే వాల్మీకి వారిని అంతటి బృహత్కాయులుగా, శక్తివంతులుగా వర్ణించి ఉండరు. అంతంత ఘనకార్యాలు చేసేవారుగా వర్ణించి ఉండరు. అలా వర్ణిస్తే అది హాస్యాస్పదమౌతుంది. నమ్మరానిదౌతుంది. కాని వాల్మీకి వానరుల చేత చేయించిన ఘన కార్యాలు వారికి సహజమే అని నమ్మే తీరులో ఉన్నాయి.

చిలుకూరి వీరభద్రరావు గారు వానరులు అనే దానికి 'నరసదృశా వానర లేదా వికల్పనరా వానర' అనే వ్యుత్పత్తిని చెప్పారు. దీనికి కొండవాండ్రు, కొదువాండ్రు మొదలైన అనాగరిక జాతుల వారని అర్థం. ''యీ దేశము మొట్టమొదట స్వభావమును బట్టి కోఁదులన ఁ బడెడి కోఁతులచే గాని వికల్పనరులని యౌత్తరాహులచే ఁబిలువంబడెడి వానరులచే ఁగాని నిండియుండెడిది" అని వీరభద్రరావుగారు పేర్కొన్నారు. కాబట్టి వానరులు బలిష్ఠులైన, బృహత్కాయులైన, అనాగరికులైన ఆది మానవులని నిస్సందేహంగా చెప్పవచ్చు. వారు మాట్లాడిన భాషే మూల దక్షిణ భారత భాష. ఆధునిక చరిత్రకారులు చెబుతున్న మూల ద్రావిడ భాష అని స్పష్టమౌతుంది. చరిత్రకారులు లంకాద్వీపవాసులైన రావణాది రాక్షసులను అనార్యులుగా పేర్కొన్నారు. ఆర్యులకు వీరికి మధ్య జరిగిన యుద్ధాలు మన పురాణేతిహాసాల్లో వర్ణించబడ్డాయి. దీనికి భిన్నంగా రచయిత రాక్షసులు కూడా ఆర్యులేనని పేర్కొన్నారు. నిజానికి పురాణాలు దేవతలు, రాక్షసులు ఇద్దరూ కాశ్యపుని సంతనమేననీ, వారి భాష దేవ భాషనీ, ఇంద్రుడు వారి నాయకుడని చెబుతున్నాయి. "వేదప్రోక్తం కాని కొన్ని ఆచారాలూ, అలవాట్లు, కొన్ని జుగుప్సాకరమైన క్రియా కలాపాలు వారికి అదనంగా అలవడడం వల్ల ఆర్యులు వారిలో కొందరిని రాక్షసులు అన్నారు" అని పిళ్ళైగారు వివరించారు. తమ ఆచారాలకు భిన్నమైన ఆచారాలు కలిగి ఉండటం వలన ఆర్యులు వీరిని దూరంగా తరిమివేశారు. ఇలా తరిమివేయబడినవారు లంకాద్వీపం చేరి అక్కడ నగరాన్ని నిర్మించుకొని రాజ్యం ఏర్పాటు చేసుకున్నారు. అలా వచ్చినవారు కాబట్టే లంకావాసులకు వేద పఠనం, నాగరికత, యుద్ధవిద్యలూ, సంస్కృత భాష అలాగే కొనసాగాయి. ఈ విషయం రామాయణంలో స్పష్టంగా చెప్పబడింది.

రాక్షసులుగా పిలువబడిన ఆర్యులు ఉత్తర భారత దేశం నుండి లంకా ద్వీపానికి ఆకాశమార్గంలో వచ్చారని పురాణాలు చెబుతున్నాయి. కాని ఇది నిజం కాకపోవచ్చు. బుద్ధభగవానిడి కాలం నుండి ఉత్తర భారతదేశం నుండి సింహళదేశానికి సముద్రమార్గం ఉన్నట్లు బుద్ధుని దంతగాథల వల్ల తెలుస్తుంది. క్రీ.పూ. 5వ శతాబ్దినాటికే వంగ దేశము (బెంగాలు)లోని తామ్రలిప్తి నుండి సింహళ దేశానికి నౌకామార్గం ఉన్నట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. అందువల్ల ఈ రాక్షసులుగా పిలవబడినవారు సముద్రమార్గంలోనే లంకాద్వీపానికి వెళ్ళి ఉండవచ్చు.

రామాయణ కాలానికే దక్షిణాది వారికి ఉత్తరాదివారితో సంబంధాలు ఏర్పడ్డాయనీ, దక్షిణాది జనులలో కొందరు ఉత్తరాది వారి నుండి సంస్కృత ప్రాకృతాలు నేర్చుకున్నారని బాలసుబ్రహ్మణ్యంపిళ్ళై గారు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఋజువులు రామాయణంలో ఉన్నాయి. రాముడు దక్షిణాదికి రావడానికి పూర్వమే అగస్త్యుడు, శరభంగుడు మొదలైన ఋషులు పెద్దపెద్ద శిష్యగణాలతో దక్షిణాదికి వచ్చి ఆశ్రమాలు నిర్మించుకొని

ఆర్షధర్మాన్ని అక్కడ స్థాపించ సాగారు. అలా దక్షిణాది వారికీ, ఉత్తరాదివారికీ సంబంధాలు ఏర్పడ్డాయి.

హనుమంతుడు లంకలో సీతను చూసినప్పుడు ఆమెతో ఏ భాషలో మాట్లాడాలో తెలియక ఆలోచనలో పడ్డాడు. చివరికి మానవ భాషలో మాట్లాడాడు అని తేల్చేశారు వాల్మీకి. వాల్మీకి కిష్కింధ వాసులను వానరులు అన్నారు. వాబట్టి వానరులు మాట్లాడుతూ ఉన్న భాష మానవ భాష కాదు. అది ఉత్తరాది వారు మాట్లాడే సంస్కృతమో, ప్రాకృతమో అయి ఉంటుంది.

హనుమంతుడు తొలిసారి రామలక్ష్మణులతో మాట్లాడినప్పుడు అతని మాటల్లోని సంస్కారాన్ని, వాక్పటిమను, భాషాస్వచ్ఛతను చూచి రాముడే ఆశ్చర్యపోయాడని రామాయణంలో చెప్పబడింది. కాబట్టి రామాయణ కాలం నాటికే ఉత్తరాది వారికి, దక్షిణాది వారికి మధ్య సంబంధాలు ఏర్పడ్డాయనీ, దక్షిణాది వారిలో కొందరు ఉత్తరాది సంస్కృత, ప్రాకృతాలను నేర్చుకున్నారనీ స్పష్టమౌతుంది.

ఆర్యులు ముఖ్యంగా శ్రీరాముడు దక్షిణ భారత దేశానికి వచ్చి ఇక్కడి రాక్షసులని చంపడాన్ని పిళ్ళైగారు సాంస్కృతిక దండయాత్రగా వర్ణించారు. నిజానికి ఆర్యులు పెద్దయెత్తున సైన్యాలతో దక్షిణభారతదేశంపైకి దండెత్తి రాలేదు. స్థానిక జాతులను, వారి సంస్కృతులను నిర్మూలించలేదు. కొందరు ఆర్యఋషులు దక్షిణాదికి వచ్చి, ఆర్షధర్మాన్ని ప్రచారం చేశారు. ఈ ధర్మాన్ని వ్యతిరేకించిన వారిని దానవులనీ, దైత్యులనీ పేర్లు పెట్టి

క్షత్రియుల చేత చంపించారు. చేతనైతే వారే చంపేవారు. అగస్త్యుడు వాతాపీ ఇల్వలులను చంపినట్లు. సాధారణంగా రాక్షసులు, అసురులు, దానవులు, దైత్యులు అనే పదాలను మనం పర్యాయ పదాలుగా భావిస్తాము. కాని పిళ్ళైగారు దానవులు, దైత్యులు ఆర్య ధర్మాన్ని వ్యతిరేకించిన దక్షిణాది మూల జనులుగానూ, రాక్షసులు, అసురులు లంకాద్వీపవాసులైన రావణాదులు గానూ పేర్కొన్నారు.

దక్షిణ భారతదేశానికి ఉత్తరంగా ఉన్న ఆర్యులు, దక్షిణంగా ఉన్న లంకాద్వీపవాసులైన రాక్షసులు ఈ దక్షిణపథంలోని జనులపై నియంత్రణ సాధించడానికి ప్రయత్నించారు. దీని ఫలితంగా దక్షిణ భారతదేశంలోని స్థానికులతో వారికి కొంత సంఘర్షణ ఏర్పడింది. పైన పేర్కొన్న ఆగస్త్యుడు-వాతాపీఇల్వలుల వృత్తాంతం స్థానికులకు మరియు ఆర్యులకు మధ్య సంఘర్షణను సూచించగా, వాలి-రావణుడు మరియు వాలి-మాయావి, దుందుభిల మధ్య జరిగిన యుద్ధాలు స్థానికులు మరియు రాక్షసుల మధ్య సంఘర్షణను సూచిస్తున్నాయని బాలసుబ్రహ్మణ్యంపిళ్ళై గారు వివరించారు.

లంకాద్వీపం నుండి రావణుడి బంధువులైన ఖర దూషణాదులు పదునాలుగు వేల మంది, వారి సోదరి శూర్పణఖ, ఆమె భర్త కుమారులు మొదలైన వారు దక్షిణ భారతదేశానికి వచ్చి నివాసాలు ఏర్పరుచుకున్నారు. రామాయణంలో వారు నివాసాలు ఏర్పరుచుకున్న ప్రాంతాన్ని జనస్థానంగా పేర్కొన్నారు. వీరు దక్షిణ భారతదేశంలో ఆర్యధర్మ వ్యాప్తిని నిరోధించడానికి ప్రయత్నించారు. ఋషుల ఆర్ష ధర్మ ప్రచారాన్ని అడ్డుకున్నారు. దీనితో ఋషులు ఉత్తరాది అయోధ్య ప్రాంతానికి చెందిన క్షత్రియుడైన రాముని సహాయంతో ఈ ఖరదూషణాదులను సంహరించారు.

ఈవిధంగా తమ సంస్కృతి వ్యాప్తికి తొడ్పడినందు వలనే వైదిక ఋషుల దృష్టిలో రాముడు అవతార పురుషుడు అయ్యాడని కరణంవారు పేర్కొన్నారు.

రాముడు నిజంగా వనవాసమే చేయవలసి ఉంటే గోదావరి తీరం వరకు రావలసిన పనిలేదు. మధ్య మార్గంలోనే విశాలమైన అడవులున్నాయి. కాబట్టి దక్షిణ భారతదేశంలో ఆర్య సంస్కృతి వ్యాప్తికి అడ్డు తగులుతున్న రాక్షసజాతి వారిని ఏరివేయడమే రాముని లక్ష్యం. రామాయణంలో రాముడు ఈ ఉద్దేశ్యాన్ని సీతతో ఒకసారి (అరణ్యకాండ, 11వ సర్గ), వాలితో ఒకసారి (కిష్కింద కాండ, 18వ సర్గ) చెబుతాడు. రాముని ఈ నిష్కారణ దండయాత్రకు ప్రతీకారమే సీతాపహరణం. అందుకు ప్రతీకారమే లంకాదహణం, రావణ వధ.

దక్షిణ భారతదేశంలో వైదిక సంస్క ృతి వ్యాప్తి చేయడంలో ఋషులు అత్యంత కీలకపాత్ర వహించారని

కరణంవారు చెప్పారు. "ఆశ్రమాలు స్థాపించి ఋషులు సహనంతో, పట్టుదలతో ప్రచారం సాగించి స్థానికుల్లో వైదిక సంస్కృతి పట్ల ఆదరం కలిగించారు. చాలా సందర్భాలలో స్థానిక మత విశ్వాసాలతో, ఆచారాలతో వైదిక మతం సమాధానపడింది. దీని కారణంగా జాతి సమ్మేళనం, సంస్కృతిక సమన్వయం జరిగి తద్వారా వైదిక సంస్కృతి విస్తరణ జరిగింది" అని బాల సుబ్రహ్మణ్యం పిళ్ళై గారు పేర్కొన్నారు.

ఈ విధంగా ఆర్యఋషులు, క్షత్రియుల పరస్పర సహకారంతో దక్షిణ భారతదేశంలో వైదిక సంస్కృతి విస్తరించినట్లు స్పష్టమౌతుంది. వైదిక ధర్మ విస్తరణ కోసం ఉత్తరాది నుండి బ్రాహ్మణులుగానీ, క్షత్రియులుగానీ దక్షిణాదికి పెద్ద సంఖ్యలో వచ్చినట్లు మనకు ఎక్కడా కనిపించదు. ఆర్య ఋషులు స్థానికంగా ఉన్న పాలకులను క్షత్రియులుగానూ, పూజారులును బ్రాహ్మణులు గానూ గుర్తించి, వారికి తమ గోత్ర ప్రవరాలలో స్థానం కల్పించారు. ఈ విధంగా ఆర్యులతో సంబంధాల ఫలితంగా కిష్కింద వాసులు ఊళ్ళు నిర్మించుకోవడం, వ్యవసాయం చేయడం, ఆయుధాలు తయారుచేయడం, వాటిని ఉపయోగించడం నేర్చు కున్నారు. గ్రామపాలనా వ్యవస్థను ఏర్పాటుచేసుకున్నారు. తర్వాత కాలంలో ఇవి ఆంధ్ర, పాండ్య రాజ్యాలుగా విస్తరించినట్లు మహాభారతం వల్ల తెలుస్తుంది.

మూల ద్రావిడ భాష శాఖలుగా విడిపోవడానికి కారణం దానిపై సంస్క ృత భాషా ప్రభావంగా బాల సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు పేర్కొన్నారు. ఉత్తర భారత దేశానికి సమీపంలో ఉన్న దక్షిణ భారతదేశ ప్రాంతంపై సంస్కృత ప్రభావం ఎక్కువగానూ, క్రమంగా దక్షిణాదికి వెళ్ళేకొలది తక్కువగాను ఉందని కరణంవారు వివ రించారు. ఇలా ప్రాచీన సాహిత్యంలో ఆంధ్ర, ద్రవిడ ప్రాంతాలూ, భాషలూ వేరువేరుగా చూపబడ్డాయి. మూల ద్రావిడ భాష శాఖలుగా చీలిపోవడం ప్రారంభమైన తొలినాళ్ళలో అది స్థూలంగా రెండు శాఖలైందని రచయిత వివరించారు. తెలుగు కన్నడ భాషలు ఒక శాఖ. తమిళ మళయాళాలు మరొక శాఖ.

ఉత్తరాది వారు దక్షిణాదిలో తెలుగు మాట్లాడేవారని ఆంధ్రులనీ, వారు నివసించే ప్రదేశాన్ని ఆంధ్రదేశమని వ్యవహరించారు. తమిళ, మళయాళ భాషలు మాట్లాడే వారిని ద్రవిడులు అనీ వారు నివసించే ప్రాంతాన్ని ద్రవిడ దేశమనీ వ్యవహరించారు. ద్రవిడ శబ్దం రామాయణంలో కనబడదు. భారతంలో కనబడుతుంది. కనుక తెలుగు, తమిళ భాషల స్పష్టమైన విభజన రామాయణకాలం తరువాత కొంత కాలానికి ఏర్పడి ఉండవచ్చు.

'ఉత్తరాదికి సమీపంలోని నేటి తెలుగు కన్నడ ప్రాంతాల మీద సంస్కృతం యొక్క ప్రభావం చాలా ఎక్కువగా పడింది. సంస్కృత పదాలు వీరి నిత్య వ్యవహారంలో కుప్పలు తెప్పలుగా వచ్చి చేరిపోయాయి. వాటి ఆధిక్యత క్రింద అచ్చమైన మూల ద్రావిడ పదాలు అనేకం మాయమైపోయాయి. భాష యొక్క మూల లక్షణాలైన క్రియా పదాలు, సర్వనామాలు మొదలైనవి మాత్రం చెక్కు చెదరకుండా నిలిచాయి' అని బాల సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు వివరించారు.

తెలుగువారు సంస్కృత ప్రభావానికి పూర్తిగా లోనయ్యారు. తమకు సహజంగా వచ్చిన తెలుగువారు, తెలుగుసీమ అనే పేరుతో పిలుచుకోవడం కంటే ఆంధ్రులు, ఆంధ్రదేశం అనే పేరుతో పిలుచుకోవడంపై ఎక్కువ మక్కువ చూపారు. సంస్క ృత పదాలను ఎక్కువగా తమ భాషలో కలుపుకున్నారు. డు,ము,వు,లు చేర్చి సంస్కృత పదాలను తెలుగు పదాలుగా కలుపు కున్నారు. తెలుగు భాషకు తల్లి సంస్క ృతమే అనేంత దూరం వెళ్ళిపోయారు. తాము మాట్లాడుతూ ఉన్న మూల ద్రావిడ భాషలోని అనేక పదాలను క్రమంగా జారవిడుచు కుంటూ వాటి స్థానంలో సంస్కృత పదాలు తెచ్చి పెట్టుకున్నారు. మూల ద్రావిడమైన 'మిన్ను' కంటే సంస్కృత పదమైన 'ఆకాశము' ప్రియమైపోయింది. సొంత భాషా పదాలైన 'మెయి, మేను'ల కంటే అన్య భాషా పదాలైన 'దేహము, శరీరము' ప్రియమైపోయాయి.

స్వచ్ఛమైన తెలుగు పదాలకు కూడా సంస్కృత పదాలేమూలం అనసాగారు. తెలుగు పదాలతో ఏ మాత్రం వర్ణ, శబ్ద, ఉచ్చరణా సారూప్యంలేని సంస్కృత పదాలను

పట్టుకొని అవి వికృతి, ఇవి ప్రకృతి అని ముద్రవేశారు. అంబ, ఆర్య, దూరము అనే పదాలకు వరుసగా అమ్మ, అయ్య, దవ్వు అనేవి వికృతులుగా మనం చదువు కుంటున్నాము. నిజానికి అమ్మ, అయ్య, దవ్వు అనేవి అచ్చమైన తెలుగు పదాలుగా రచయిత పేర్కొన్నారు. ఈ విధంగా ప్రతి స్వచ్ఛమైన తెలుగు పదానికీ ఏదో ఒక సంస్కృత, ప్రాకృత పదంతో లంకె తగిలిస్తే గానీ మన తెలుగు వారికి తృప్తి కలగలేదు.

అచ్చ తెలుగు పేర్లు నన్నయ్య, తిక్కన, పోతన, బెజ్జ, నన్ని మొదలైనవి ఉండగా తెలుగువారు శ్రీముఖుడు, శాతకర్ణి వంటి సంస్కృత పేర్లే పెట్టుకున్నారు. చివరికి తమ వంశాలకూ సంస్కృత పేర్లు పెట్టుకున్నారు. ఇక్ష్వాకులు, శాలంకాయనులు అనేవి సంస్కృత పేర్లే. ఈ విధంగా తెలుగు భాష పుట్టి కన్నులు తెరిచిననాడే సంస్కృత ప్రభావంలో పడిపోయింది "నన్నయ్య, శ్రీనాధుడు మొదలైన అగ్రవర్ణకవులు తెలుగులో సంస్కృతాన్ని చొప్పించి తెలుగుకు ద్రోహం చేశారని ఈనాడు గోలచేయడం అర్థంలేని మాట" అని బాలసుబ్రహ్మణ్యం పిళ్ళైగారు వివరించారు.

తెలుగు వారు లోనైనంతగా తమిళులు సంస్కృత ప్రభావానికి లోనుకాలేదు. అంత ఎక్కువుగా సంస్కృత గ్రంథాన్ని పులుముకోలేదు. క్రీ.పూ. ఒకటి రెండవ శతాబ్దాల నాటికే తమిళ భాష ప్రత్యేకంగా, పరిపుష్టంగా రూపుదిద్దుకుంది. వాఙ్మయ రచనకు పునాదు వేసుకుంది. "తమిళులు సంస్కృత పదాలను తమ భాషలోకి చొరనీయకుండా అడ్డుకున్నారు. విధిలేక స్వీకరించవలసి వచ్చినా ఆ పదాలను తమ ఉచ్చారణకు ఒదిగి ఉండేలా మలచుకొని, రూపాంతరం చెందించి తమ భాషా పదమే అనిపించేలాగా మార్చుకొని కలుపుకున్నారు" అని బాలసుబ్రహ్మణ్యంపిళ్ళైగారు పేర్కొన్నారు.

ఉదా : సత్యము - సత్తియం
తత్వము - తత్తువం
చరిత్ర - చరిత్తిరం
చంద్రుడు - చెందిరన్

దక్షిణ భారతదేశం వాఙ్మయ శూన్యమై ఉండగా ఉత్తర భారతదేశంలో సంస్కృత, ప్రాకృత భాషలు విశేషంగా వ్యాప్తి చెందాయి. ఆర్యులు భారతదేశంలో అడుగుపెట్టక ముందు ఉత్తర భారతదేశం కూడా వాఙ్మయ శూన్యతను అనుభవించిందే. "సామాజిక, ఆర్థిక, భౌతిక నాగరికతలు ఎక్కడ ఎలాంటి స్థాయిలో ఉన్నా వాఙ్మయ నాగరికత మాత్రం మధ్య ఆసియా నుండి ఉత్తర భారతదేశానికీ, ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశానికి ప్రాకిందని స్పష్టమౌతూ ఉంది" అని పిళ్ళైగారు పేర్కొన్నారు.

ఉత్తర భారతదేశంలోని సంస్కృత వాఙ్మయం ప్రచారంలోకి రావడంతో అక్కడ సంస్కృత విద్యాభ్యాసం ప్రారంభమైంది. ఈ కాలంలో దక్షిణ భారతదేశం వాఙ్మయ శూన్యతను అనుభవించింది. చివరికి ఈ వాఙ్మయ శూన్యతను సంస్కృత వాఙ్మయం పూరించింది. ఇక్కడి విద్యాభ్యాసనానికి కూడా సంస్కృతమే వేదిక అయింది. విద్యాభ్యాసం అంటే సంస్కృత భాషను అభ్యసించడమే. చదవడమంటే సంస్కృత వాఙ్మయాన్ని చదవడమే. విద్యావంతుడంటే సంస్కృత వాఙ్మయాన్ని చదివినవాడే. కవి అంటే సంస్కృతంలో కవిత్వంలో చెప్పగలిగినవాడే. వేరే ప్రాంతీయ భాషలలో ఉత్తర భారతదేశంలో కూడా - వాఙ్మయం లేదు. విద్యలు, చదువులు లేవు. ప్రాంతీయ భాషలలో విద్యావంతులు ఉండే అవకాశమే లేదు. భారతదేశమంతటా సంస్కృతం ఒకటే రాజ్యమేలింది.

నిజానికి భారతదేశంలోనే కాదు ఆగ్నేమ ఆసియాలో కూడా సంస్కృతం ఒక్కటే రాజ్యమేలింది.

నరోదో సిహనోక్ - నరోత్తమ సింహనావిక
బూమిబోల్ ఆదుల్య తేజ - భూమి పాల ఆత్యుల తేజ
సుకర్ణో, సుహార్టో - ఈ పేర్లు అన్నీ సంస్కృతం పేర్లే.

దక్షిణాది భాషలలో ముందుగా - క్రీ.పూ. రెండవ, ఒకటవ శతాబ్దాలలో మేల్కొని వాఙ్మయ సృష్టికి పునుకున్నది తమిళం. వీరు తమ ప్రాంతంలోని జానపద వాఙ్మయాన్ని గ్రంథస్థం చేసుకున్నారు. అదే సమయంలో సంస్కృతం సాహిత్యం ఆధారంగా తమిళ సాహిత్యాన్ని

అభివృద్ధి చేసుకున్నారు. "తమిళుల వాఙ్మయ తృష్టకూ, అవసరాలకూ, అధ్యాయనానికీ, విజ్ఞానాభివృద్ధికీ వారు కూడా సంస్కృత వాఙ్మయాన్నే ఆశ్రయించవలసి వచ్చింది" అని రచయిత పేర్కొన్నారు.

తమిళ వాఙ్మయంలోని ప్రారంభ గ్రంథాల పేర్లను పరిశీలిస్తే తమిళ వాఙ్మయంపై సంస్కృతం ప్రభావం స్పష్టమౌతుంది. 'తొల్కాప్పియం' తమిళ వాఙ్మయంలో తొలి గ్రంథం. ఇందులో 'కాప్పియం' అనే పదం సంస్కృత పదమైన ' కావ్యం ' యొక్క రూపాంతరమే. తమిళ వాఙ్మయంలో అతి ప్రాచీన గ్రంథాలైన 'మణిమఖలై', 'శిలప్పధికారం' అనే వాటి పేర్లు సంస్కృత భాషవే. ఇలా తమిళ వాఙ్మయం కూడా ప్రారంభంలో సంస్కృత భాషా సంపర్కాన్ని అంటించుకున్నదే. తమిళ సాహిత్యంలో అతి ప్రసిద్ధమైన సంగం సాహిత్యంలో సంగం పదం సంస్కృత పదమే.

అయినప్పటికీ తమిళం సంస్కృతాన్ని దూరంగానే ఉంచింది. సంస్కృత భాషా ప్రభావానికి తెలుగు భాష లొంగినంతగా తమిళ భాష లొంగలేదు. అందుకే ద్రావిడ భాషాశాస్త్రజ్ఞులు మూల ద్రావిడ భాష యొక్క మౌలిక స్వరూప స్వభావాలను నిర్ధారించడానికి తమిళంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. తమిళాన్నే ప్రమాణికంగా తీసుకుంటున్నారు.

దక్షిణాన సువర్ణముఖీ తీరం నుండి ఉత్తరాన వంశధారా తీరం వరకూ వ్యాపించిన విశాలమైన తెలుగు నేలలో సంస్కృత వాఙ్మయ మేఘాలు కురుస్తున్న వర్షానికి తెలుగువారు ముద్దగా తడిసిపోయారు. తమ భాషలో నెలకొన్న వాఙ్మయ శూన్యతను పూరించుకోవడానికి ఎంత మాత్రమూ ప్రయత్నించలేదు. ఆ ప్రయత్నం చేయవలసిన అవసరం లేకుండానే సంస్కృత వాఙ్మయం దిగుమతి అయిపోయింది. తెలుగు భాషకు పురిటిలోనే సంధి కొట్టింది. మౌలికమైన తెలుగు భాష వాఙ్మయ భాషగా ఎదిగే అవకాశం లేకుండా పోయింది.

"ఈ పరిస్థితి - ఈ పరిణామాలు అజ్ఞాత కాలం నుండి క్రీ.శ. ఒకటి రెండు శతాబ్దాల దాకా కొనసాగిందనవచ్చు. ఇది దక్షిణ భారతదేశ భాషలకు ఒక చీకటి యుగం అనవచ్చు. లేదా గర్భస్థ దశ అనవచ్చు" అని రచయిత పేర్కొన్నారు.

తెలుగు లిపి బ్రాహ్మీలిపి నుండి పరిణామం చెందిందని చాలామంది భాషా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. కాని పిళ్ళైగారు దీనితో విభేదించారు. "క్రీ.శ. 575 లో వేయబడిన ధనంజయుని కలిమెళ్ళ తొలి తెలుగు శాసనంలోనూ, క్రీ.శ.848లో వేయబడిన పండరంగని అద్దంకి తొలి తెలుగు పద్యశాసనంలోనూ ఉన్న అక్షరాలను బాగా పరిశీలించి చూస్తే ఆ శాసనాల లిపికీ బ్రాహ్మీ లిపికి పెద్దగా పోలికలు కనబడడం లేదు. న,ణ,డ మొదలైన మూడు నాలుగు అక్షరాలు మాత్రం నాగరి లిపిని పోలి ఉన్నాయి. తక్కినవన్నీ స్వతంత్రమైన లిపిగానే కనబడుతూ ఉన్నాయి" అని రచయిత పేర్కొన్నారు.

ఏ భాషకైనా ఆ భాష వాఙ్మయ స్థాయికి ఎదిగిన తర్వాతే లిపి ఏర్పడుతుంది. దీనికి ఉదాహరణ సంస్కృత భాషే. సంస్కృత భాషలో మౌఖిక వాఙ్మయమైన వేదాలు పుట్టిన తర్వాత ఎంతో కాలానికి గానీ లిపి పుట్టలేదు. మౌఖిక వాఙ్మయం వ్యక్తిగత సృష్టి - లిపి సామూహిక సృష్టి. నాగరికత బాగా సంకీర్ణం అయినప్పుడు మాత్రమే లిపి అనవసరం ఏర్పడుతుంది. వ్యాపారంలో క్రయావిక్రియాలు గుర్తుపెట్టుకోవలసివచ్చినప్పుడు, పాలనా సంబంధమైన సందేశాలు ఇతరులకు అందజేయవలసి వచ్చినప్పుడు లిపి అవసరమవుతుంది.

ఒక భాషలో ఒక ప్రాంతంలో రూపొందించుకొన్న లిపి అదే భాషలో మరో ప్రాంతం వారికి అంగీకార యోగ్యమై ఉండాలి. అలా ఒక భాషలోని లిపి ఆ భాషా ప్రజలందరికీ అంగీకారయోగ్యం కావాలంటే దానికొక అధికార ముద్ర ఏర్పడాలి. లేకపోతే అదే భాషలో అనేక లిపులు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ఈ అధికార ముద్ర సాధారణంగా వర్తక శ్రేణుల వల్లగానీ, పాలనాధికారుల వల్లగానీ ఏర్పడుతుంది. అంటే రాజాస్థానాలలోని మేదావులైన పండితులు, వర్తక శ్రేణులు వారూ కలసి భాషలోని ఒక్కొక్క స్వరానికి, ఒక్కొక్క శబ్దానికి ఒక్కొక్క సంకేతాన్ని రూపొందించి, ప్రచారంలోకి తేవాలి. ఈ సంకేతాలే అక్షరాలు. ఇదే లిపి మరియు వర్ణ సమామ్నాయం.

శాతవాహనుల కాలం నాటికి తెలుగులో గాథా సాహిత్యం ఉంది. కాని తరువాత కాలంలో అది ప్రాకృతం లోనికి వెళ్ళిపోయింది. "శాతవాహనుల కాలంనాటికి లిపి ఉండుంటే ఆనాడు తెలుగు సీమలో తెలుగు జాన పదుల నుండి హాలుడు సేకరించిన గాథా సాహిత్యం తెలుగులో అక్షర నిబద్ధమై ఉండేది" అని రచయిత వివరించారు. కాబట్టి శాతవాహనుల కాలం నాటికి తెలుగు లిపి లేదని స్పష్టమౌతుంది.

బహుశ తెలుగు లిపి రూపకల్పన, అధికార ముద్ర శాతవాహనులకాలం చివరి నుండి విష్ణుకుండినుల కాలం మధ్య ఏర్పడి ఉండవచ్చునని రచయిత చెప్పారు. అలా ఆ కాలంలో ఏర్పడిన తెలుగు లిపి రేనాటి చోళులు, వేంగి చాళుక్యుల కాలానికి శాసనాలలో రాయగలిగిన స్థాయికి, తెలుగు వారందరూ గుర్తించగలిగిన స్థాయికి చేరిపోయింది.

శాతవాహన రాజుల్లో 17వ వాడైన హాలుడు గాథా సప్తశతి అనే పేరుతో 700 గాథలను ప్రాకృత భాషలో గ్రంథస్థం చేశారు. ఇవన్నీ ఆర్య వృత్తంలో రచించబడ్డాయి. నిజానికి ఈ గాథులను పరిశీలించిన వారు ఇవి తెలుగు గ్రామీణుల నిత్య జీవితాలకు అద్దం పట్టేవిగా ఉన్నాయని చెబుతున్నారు. కాబట్టి తెలుగు సీమలోని గ్రామీణులు ఎవరికి తోచిన విధంగా వారు తమకు స్ఫురించిన విశేషాన్ని తమ నిత్యవ్యవహారంలో ఉన్న తెలుగు భాషలో, తమకు చేతనైనంత లయాత్మక బాణీలో గాన యోగ్యంగా, ధారణా యోగ్యంగా రచించుకొని పాడుకుంటూ ఉండుంటారు. హాలుడు ఆ గాథలలోని భావ సౌందర్యానికి ముగ్ధుడై, వాటిలో తనకు నచ్చిన వాటిని సేకరించి ప్రాకృతంలోకి అనువదించి ఉంటాడు. "ఒక విధంగా చూస్తే ఇదే తెలుగు భాషలోని ప్రథమ వాఙ్మయం - మౌఖికం" అని పిళ్ళెగారు స్పష్టం చేశారు.

రేనాటి చోళులకు పూర్వం ఆంధ్రదేశాన్ని పాలించిన రాజులు తమ శాసనాలలో రాజుల బిరుదావళులు, విజయగాథలు సంస్కృత శ్లోకాలలోనూ, దాన వివరాలు తెలుగు లేక సంస్కృత వచనంలోనూ రాసేవారు. మొట్ట మొదటి సారిగా రేనాటి చోళులు ఈ విధమైన సంప్రదాయాన్ని ప్రక్కనపెట్టి శాసనమంతా తెలుగు వచనంలో ఆనాటి తెలుగు లిపిలో రాశారు. అక్కడక్కడా సంస్కృత పదాలు ఒకటి రెండు కనబడినా అచ్చ తెలుగు పదాలు వీరి శాసనాల్లో ఎక్కువగా కనబడతాయి. భాష కూడా ఆనాటి వ్యవహారికమే. "ఇది తెలుగు భాషా చరిత్రలో వచ్చిన గననీయమైన, గర్వించదగిన పెనుమార్పు. దీనికి కారకులైన రేనాటి చోళ రాజులు ఎంతైనా అభినంద నీయులు" అని పిళ్ళెగారు రేనాటి చోళులు తెలుగు భాషకు చేసిన కృషిని ప్రశంసించారు.

వేంగి రాజధానిగా తూర్పు చాళుక్యరాజ్యం ఏర్పడిన తర్వాత వారి పాలనలో తెలుగు భాష మరింత అభివృద్ధి చెందింది. వీరు తెలుగు నేలపై మార్గకవితను మాన్పించి దేశకవితకు పునాదులు వేశారు. వీరి ప్రోత్సాహంతో ద్విపద, తేటగీతి, ఆటవెలది, కందము, తరువోజ, మధ్యాక్కర మొదలైన అచ్చతెలుగు ఛందస్సులు సృష్టించబడ్డాయని రచయిత వివరించారు. తొలి తెలుగు పద్య శాసనాలైన పండరంగని అద్దంకి శాసనం (తరువోజ), గుణగ విజయాదిత్యుని కందుకూరు శాసనం(సీస పద్యం, ఎత్తుగీతి తేటగీతి) చాళుక్య భీముని ధర్మవరం శాసం (సీస పద్యం, ఎత్తుగీతి ఆటవెలది) దేశీ ఛందస్సులోనే లిఖించబడ్డాయి. సంస్కృత భాషా పక్షపతులైన నాటి పండితులకు ఈ దేశీ ఛందస్సు నచ్చలేదు. మొదట సంస్కృత ఛందస్సు నుండి ఉత్పలమాల, చంపకమాల మొదలైన ఛందస్సులను సృష్టించారు. చివరికి సంస్కృత వృత్తాలైన శార్దూలం, మత్తేభం, మత్తకోకిల, తరలం, స్రగ్ధర మొదలైన వాటిని యథాతథంగా తీసుకొని వాటికి తెలుగు యొక్క విశిష్ట లక్షణాలైన యతి ప్రాసలను తగిలించి తెలుగు వృత్తాలుగా తెలుగులో చేర్చుకున్నారు. ఈ విధంగా తెలుగు భాష నన్నయ్య కాలానికి సంస్కృత జన్యమనిపించేలా తయారయింది.

తెలుగులో ఛందస్సు రూపొందగానే అప్పటి వరకూ సంస్కృత శ్లోకాలు రాసుకుంటున్న పండితులు తెలుగు పద్యాలు రాయడం ప్రారంభించారు. మొదట్లో వీరి పద్యాల్లో అచ్చతెలుగు పదాలు ఎక్కువగా ఉండేవి. క్రమేణ సంస్కృత పదాల సంఖ్య పెరిగి, అచ్చ తెలుగు

పదాల సంఖ్య తగ్గిపోయింది. క్రీ.శ. పదవ శతాబ్దికి పూర్వం తెలుగు పద్యాలతో చిన్నచిన్న కావ్యాలు కూడా వెలువడి ఉండవచ్చు. "ఆనాటి కొన్ని శాసనాలనూ, సమకాలీన సంస్కృత కావ్య నాటకాలనూ పరిశీలించి చూస్తే ఆనాడు కార్తికేయ జననమూ, క్షీరసాగర మథనమూ, నృసింహా విర్భావమూ ప్రజలకు ప్రీతి పాత్రములైన కథలని తెలుస్తూ ఉంది" అని రచయిత వివరించారు. నిజానికి ఇవి సర్వాంగ సుందరమైన కావ్యాలు కావు. అందుకే వీటిని గురించి " గాసట బీసటే చదివి గాథలు త్రవ్వు తెలుంగు జాతికిన్" అన్నారు ఎఱ్ఱన. నిజానికి తెలుగు సాహిత్యానికి ఈ 'గసటబీసట' చేసిన సేవ ఎనలేనిది. ఇవి తెలుగు పద్య సాహిత్యానికి గట్టి పునాదులు వేశాయి. తెలుగు కవులకు ఈ లఘు కావ్యాలు వారి కావ్య నిర్మాణ పద్ధతులను క్రమంగా అభివృద్ధి పరుచుకొని పోనుపోనూ సల్లక్షణోపేతమైన కావ్యాలు రాయడానికి అవసరమైన శిక్షణ ఇచ్చాయి.

నన్నయ్య కాలంలోనూ, తరువాత కాలంలోనూ సర్వాంగ సుందరమైన, లక్షణ నిబద్ధమైన బహుముఖ ప్రయోజనంతో కూడిన భారతాది గ్రంథాలు వెలువడగానే ఈ ' గసటబీసట ' లఘుకావ్యాలు కనుమరుగయ్యాయి. ఇది చాలా శోచనీయమైన విషయం. తెలుగువారి దురదృష్టం.

ప్రాచీన కాలంలో తెలుగు భాష సంస్కృత వాఙ్మయాన్ని మోసింది. తరువాత బెంగాలీ, ఆంగ్ల సాహిత్యాలను మోసింది. స్వాతంత్ర్య అనంతరం రష్యన్, ప్రెంచ్, జర్మన్, సాహిత్యాలను నెత్తికెత్తుకుంది. ప్రసుతం ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా ఇంగ్లీషు సాహిత్యాలను భుజాలకెత్తుకుంది. ఇంకా చైనా, జపాన్ సాహిత్యాలు బాకీ ఉన్నాయి" అని రచయిత తెలుగు వారి పరాయి వ్యామోహాన్ని విమర్శించారు. నిజానికి తెలుగు వారి రచనలలో ఇతివృత్తాలు కూడా చాలా వరకు తెలుగు సీమకు సంబంధించినవికావు. రాణా ప్రతాపసింహుడు, శివాజీ, పురుషోత్తముడు, వివేకనందుడు ఇలాంటివే తెలుగు సాహిత్యానికి ఇతివృత్తాలైయ్యాయి. ఆపాటి రాజులు గానీ, పరాక్రమవంతులుగానీ, దేశభక్తులు గానీ, ధర్మ ప్రబోధకులు గానీ తెలుగు నేలపై మన తెలుగు కవులకు కనబడలేదు.

ఇతర భాషా కావ్యాలను తెలుగులోకి అనువదించడం కాదు తెలుగు కావ్యాలు ఇతర భాషలలోకి ముఖ్యంగా ఆంగ్లంలోకి అనువాదమైతేనే మన భాషకు గుర్తింపు వస్తుందని రచయిత వివరించారు. నిజానికి ఆసియా ఖండంలో మొదటి నోబెల్ గ్రహీతైన రవీంద్రనాథ్ ఠాగూర్‌కి తాను రాసిన గీతాంజలి ఆంగ్లంలోకి అనువాదం అయిన తర్వాతే నోబెల్ బహుమతి లభించింది. కాబట్టి మన సాహిత్యం కూడా ఈ విధంగా ఇతర భాషల్లోకి అనువాదం పొందినప్పుడు మాత్రమే ప్రపంచ సాహిత్యాల సరసన మన సాహిత్యం సగర్వంగా నిలబడగలుగుతుందని రచియిత బలంగా విశ్వసించారు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. తెలుగు : ఎప్పుడు.. ఎక్కడ..ఎలా..? - కరణం బాలసుబ్రహ్మణ్యంపిళ్ళై, విజయవాణి ప్రింటర్స్, చౌడేపల్లి, ప్రథమ ముద్రణ సెప్టంబర్, 2015
2. ఆంధ్రుల చరిత్రము (ప్రథమ భాగం) - చిలుకూరి వీరభద్రరావు, ఆనంద ముద్రాక్షరశాల, చెన్నపురి, 1910.
3. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య, నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి, 5వ ముద్రణ ఆగష్టు, 2004.
4. ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరములు - కోట వెంకటాచలం, ఆర్య విజ్ఞాన గ్రంథమాల, విజయవాడ, మార్చి, 1955.

★★★

# దళిత సాహిత్యం - ఒక పరిశీలన

- పర్లపల్లి శ్రీశైలం, తెలుగు విభాగం, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్.

దళితుల జీవన విధానాన్ని చైతన్యవంతంగా వర్ణించిన సాహిత్యం దళిత సాహిత్యమవుతుంది. దళితుల అభ్యున్నతి కోసం ఎవరు రాసినా అది దళిత సాహిత్యంగానే పరిగణించవచ్చునని విమర్శకులు భావిస్తున్నారు. దళితులే ఆత్మాభిమానం వాదంగానూ, దళితేతరులు దళితుల పక్షాన్ని వహిస్తే దాన్ని "ఉదరవాదం"గానూ పిలుస్తున్నారు.

దళిత సాహిత్యం మరాఠీ భాషలో ముందుగా స్థిరపడి, తరువాత, భారతీయ భాషలన్నింటిలోను విస్తరించింది. దళిత సాహిత్యాన్ని ఎవరు రాసినా దాని మౌలిక స్వభావం, లక్ష్యాలను వీడనంత వరకు దాన్ని దళిత సాహిత్యంగానే పరిగణించవచ్చుననే ఆలోచన ఇంచుమించుగా సర్వాంగీకారం పొందింది.

దళిత సాహిత్యాన్ని రాయటం వినోదస్త్రం కోసం కాదని, సామాజిక చైతన్యం, సామాజిక పరివర్తనకు బాధ్యతాయుతమైన పనిగా గుర్తించటం. దళితులు రాజ్యాధికారాన్ని చేపట్టే దశగా సాహిత్యం ప్రేరణ నివ్వటంలో ముందుండాలి.

## దళిత సాహిత్యం - ఆరంభ వికాసాలు :

భారతదేశ వ్యాప్తంగా జరిగిన పాలన, ఆర్థికపర అంశాలు కారణంగా వచ్చిన సామాజిక ఉద్యమాలు వచ్చాయి. దాని ప్రభావంలో వెలువడుతున్న సాహిత్యలో దళిత సాహిత్యం ఒక ప్రత్యేక విభాగమైంది. 1960 నుండి దళిత సాహిత్యం ప్రాచుర్యాన్ని పొందింది.

1970లలో మరాఠీ, కన్నడ భాషలలో నిర్దిష్ట లక్ష్యాలతో ప్రత్యేకమైన అభివ్యక్తులతో దళిత సాహిత్యం పురోగమించింది. 1980లో ఉత్తరార్థంలో తెలుగు సాహిత్యంలో దళిత చైతన్యం నిర్ధిష్ట రూపాన్నిపొంది, 1990 మొదలయ్యే నాటికి "దళిత సాహిత్యం" నిలదొక్కుకోనే ప్రయత్నం చేసింది.

ప్రాచీన ఆధునిక సాహిత్యాన్ని ప్రశ్నిస్తూ తనదైన ఆస్తిత్వంతో ముందుకొచ్చింది. సంఘ సంస్కరణోద్యమాలు ప్రదానంగా స్త్రీ సమస్యలపైనే కేంద్రీకరించినా, కొంత వరకు కుల సమస్యలను కూడా గుర్తించాయి. జాతీయోద్యమం అస్పృశ్చతా సమస్యను ప్రదానంగా గుర్తించి, మతస్పృహలో దాన్ని పరిష్కరించే ప్రయత్నం చేసింది.

అభ్యుదయ సాహిత్య పీడిత శ్రామికవర్గ సమస్యలలో భాగంగానే దళిత సమస్యలకు పరిష్కారాన్ని సూచించింది. అది ఎక్కువగా ఆర్థిక సంస్కరణలకే ప్రాధాన్యాన్నిచ్చింది. విప్లవ సాహిత్యం గిరిజన సమస్యలతోపాటు దళిత సమస్యలను వర్గదృష్టిలో ప్రత్యేక ప్రాధాన్యాన్నిచ్చింది. ఆర్థిక కోణానికి అధిక ప్రాధాన్యాన్నిచ్చే విపల్వ స్పృహతో సమాంతరంగా సామాజిక, సాంస్కృతిక రంగాల్లో కూడా దళిత చైతన్యం విస్తరించింది. వర్గంకంటే దళిత సమస్య కులంతోనే ముడిపడి ఉందని గుర్తించి, ఆ అంశాలను ప్రధానంగా తీసుకోచ్చింది.

## దళిత సాహిత్య ప్రక్రియలు :

తెలుగులో దళిత సాహిత్యం ప్రదానంగా "దళిత కవిత్వమే" అన్నంతగా కవిత్వం వెలువడింది. అదే స్థాయిలో కాకపోయినా కథలు కూడా ఎక్కువగానే వచ్చాయి. నవలలు, నాటకాలు కూడా వచ్చిన సంఖ్యా పరంగా కూడా చెప్పుకోదగినన్ని రాలేదు.

దీర్ఘకావ్యం, పాటలు కూడా ఎక్కువగానే వెలువడ్డాయి. ఆత్మకథ అనువాదాలు కూడా కొన్ని వచ్చాయి. 1985 తరువాత వచ్చిన రచనల్లో జీవితానుభవాలతో కూడిన దళిత చైతన్యం ప్రతిఫలిస్తుంది. వివిధ పుస్తకాలను రాసిన ముందుమాటలు పత్రికా వ్యాసాలు, పుస్తకాల రూపంలో దళిత సాహిత్యం విమర్శ వచ్చింది.

## దళిత నవల :

అస్పృశ్యతను వివిధ కోణాల్లో చిత్రిస్తూ నవలలు రాసిన వాళ్ళున్నారు. "హేరావతి" (1913) వెంకట పార్వతీశ్వర

కవులు ''మాతృమందిరం'' (1919) ఆచార్య రంగనాయకులు గారి "హరిజన నాయకుడు" (1933) వట్టికోట ఆళ్వారుస్వామి గారి "ప్రజలమనిషి" (1955) ముప్పాళ్ళ రంగనాయకమ్మ గారి "బలిపీఠం" (1962) డా॥. కేశవరెడ్డి గారి "బానిసలు" (1971), "మాలపల్లి" నవల మార్క్సిస్ట భావజాలంతో జాతీయోద్యమ ప్రభావంతో వచ్చిన దళితుల జీవితాన్ని స్పర్శించిన నవలగా ప్రసిద్ధి పొందింది. 1980 తర్వాత దళిత సాహిత్యంలో నవలా ప్రక్రియ వేగవంతంగానే వచ్చింది.

1975-99 వరకు రాష్ట్రంలో జరిగిన దళిత ఉద్యమాల చారిత్రక నేపథ్యాన్ని చిత్రించే ప్రయత్నం చేశారు. "ఆకాశంలో సగం" (1990) నవలలో ఓల్గా అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ కింద నలిగిపోతున్న దళితుల జీవితాలను ముఖ్యంగా స్త్రీ దృక్పథాన్ని వర్ణించారు.

"నీ బాంచన్‌కాల్మొక్త" (1997) నవలలో కాలువ మల్లయ్య గారు సుమారు యాభై ఏళ్ళలో తెలంగాణలో వచ్చిన సామాజిక పరిణామాలను ప్రాంతీయ మాండలికంలో వివరించే ప్రయత్నం చేసారు. అదేవిధంగా వేముల ఎల్లయ్య "కక్క" (2000), "సిద్ది" (2006) నవలలో తెలంగాణ ప్రాంత దళితుల సాంస్కృతిక జీవనాన్ని ప్రాంతీయ మాండలికంలో రాసారు. బోయ జంగయ్య "జాతర" (1997) కూడా తెలంగాణ దళితుల జీవితాన్ని వర్ణించిందే ఇంకా చాలా నవలల్లో దళిత, దళితేతర రచయితలు ఆయా పాత్రలను వర్ణించిన వారున్నారు.

**దళిత కథల :**

మొుత్తం మీద దళిత 1934-68 వరకు సంస్కరణోద్యమ దశగా చెప్పుకోవచ్చు. దళిత జీవితాలను చిత్రిస్తూ సంస్కరణ, అభ్యుదయ, విప్లవ సాహిత్యంలో భాగంగానే దళిత దళిత కథలు కూడా ప్రారంభ మయ్యాయి. వాటిలో ఆర్థిక కోణాలకున్న ప్రాధాన్యత కుల నిర్మూలన దిశ కనబడరు. దళితేతరులు రాసిన కథల్లోనూ నిమ్నకులాలనే స్పృహ. ఆ కులాల జీవితం సంవేదనలకు దర్పణం పట్టే విధంగా వర్ణించినవి చాలా తక్కువగానే వచ్చాయి.

శ్రీపాదసు బ్రహ్మణ్యశాస్త్రి 1925లో రాసిన "పుల్లం రాజు కథ"లో తొలిసారిగా దళితుల ప్రస్తావన కనిపిస్తుంది. దళిత జీవితాన్ని, సంవేదనలను, పోరాట చైతన్యాన్ని వర్ణించిన తొలి దళిత కథగా "కొలకలూరి ఇనాక్" రాసిన "ఊరబావి" (1968-69) కథను పరిశోధకులు గుర్తిస్తున్నారు. ఈ కథలో వ్యవస్థ కోసం వ్యక్తి చేసిన త్యాగం, దళితుల్లోని వివిధ తరాల్లో వచ్చిన చైతన్యాన్ని వర్ణించారు.

మొత్తం మీద వస్తు విస్తృతితో పాటు శిల్పపరమైన మార్పులు కూడా దళిత కథ అందించగలిగింది. అయినా, సాంస్కృతిక, ఆర్థిక అంశాలను వర్ణిస్తూనే దళిత తాత్విక భూమికను విస్మరించకుండా అంబేద్కర్భావజాలంతో మరిన్ని కథలు రాయవలసి ఉంది.

**దళిత విమర్శ ధోరణులు :**

ప్రాచీన కావ్యాలలో సామాన్య పాత్రలకు కనీస అవకాశం కల్పించలేదు. సమాజంలో కేవలం కొన్ని వర్ణాల వారి ఆలోచనలతో కుడినదే సాహిత్యంగా ప్రచారం పొందింది.

అలంకార శాస్త్రాలు, లక్షణ గ్రంథాలు చాలా వరకు నిమ్నవర్ణాల గురించి రాయటాన్ని అంగీకరించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్ని పాత్రలను ప్రవేశపెట్టినా వాటిని నీచపాత్రలుగానే చిత్రించాయి. సమాజంలో కొన్ని వర్ణాలవారే సుగుణ స్వభావం కలిగి ఉంటారనే దృక్పథం వాస్తవానికి దూరంగా ఉంది. కొన్ని వందల ఏండ్ల సాహిత్యమంతా అసత్యాలతో నిండి పాలకవర్గాల ఆధిపత్యంలో కొనసాగింది. దళితులను అణచివేసే దిశగా ప్రజల భాషకే మాత్రం సంబంధంలేని సంస్కృత భాషలో, ఆ భాషను వాదాలతో దాని మనుగడ కొనసాగింది.

ఆధ్యాత్మిక భావాల పేరుతో భావవాదాన్ని ప్రచారం చేసిన సాహిత్యం ద్వారా శాస్త్రీయమైన ఆలోచనకు అవకాశం కలగనివ్వలేదు. విదేశీ పాలకుల ప్రవేశంతో హిందూమత పరిరక్షణకు వివిధ పేర్లతో సంస్కరణ విధానాలను పాటించినా, దళిత సాహితీవేత్తలు అనే పద్యాన్ని గుర్తెరిగి సాహిత్యాన్ని పునర్మూల్యాంకనం జరగాలి. మౌఖిక సాహిత్యంలో ఉన్న దళితులు మూలాలు బహిర్గతపరిచే ప్రయత్నం జరగాలి. సాహిత్యంలో

నాయకత్వ పాత్రలను సృశించేటప్పుడు అధికార, భూమి సమసయసాంఘిక హెూదాలు విషయంలో దళిత రచయితలకు స్పష్టత అవసరం.

**ముగింపు :**

మొత్తం మీద దళిత వచన కవిత్వమే దళిత సాహిత్యంగా కూడా భావింపబడింది. కానీ అనతి కాలంలోనే వివిధ ప్రక్రియలను పరిశీలించిన తరువాత సాహితీవేత్తల అభిప్రాయంలో మార్పు కలిగింది. భారతీయ సాహిత్యంలో వివిధ భాషల్లో కూడా దళిత సాహిత్యం విస్తృతంగానే వచ్చి, ఆ ప్రభావం తెలుగు దళిత కవిత్వంపై చూపింది.

**ఆధార గ్రంథాలు :**

1. కాలువ మల్లయ్య గారు నీబాంచన్కాల్మొక్త, (1997)
2. వేముల ఎల్లయ్య - 'కక్క' (2000) 'సిద్ధి' (2006)
3. బోయ జంగయ్య - జాతర (1997)
4. కొలకలూరి ఇనాక్ - ఊరబావి - (1968 - 69)
5. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి.

★★★

BHAVAVEENA
Vol. 21, Issue. 12, December 2024

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# శ్రీ ఆకొండి వారి శ్రీరాధాదేవి దివ్యవతరణ లీల

- కారవరం మహేశ్వరాచారి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, పరిశోధకుడు (పార్ట్‌టైమ్) తెలుగు అధ్యాపకులు, ఒంగోలు.

నేటి అధునిక కాలంలో అధ్యాత్మికత అంటే ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. దేవుడ్ని పూజించడంలో ఒక గొప్పతనాన్ని కలిగి వుండడం ధనవంతుల లక్ష్యంగా మారిపోయింది. ఆధ్యాత్మికతకు వున్న అర్థం తెలియక భక్తిని వ్యాపారంగా మార్చి దేవునితోనే వ్యాపారం మొదలు పెట్టారు.

ఆధునిక కాలంలో శైవ, వైష్ణవ మాతాల పట్ల సమాన ఆదరణ పెరిగింది. ప్రస్తుం ఇస్కాన్ అనే సంస్థలు ప్రత్యేకంగా కృష్ణత్త్వం ప్రచారం చేస్తున్నాయి. నేనే దేవుడ్ని అని చెప్పినది కృష్ణుడే అని వీరి నమ్మిక. ఏదిఏమైన మన భారతదేశంలో శ్రీకృష్ణునికి ఒక ప్రత్యేకస్థానం సంతరించు కుంది. శ్రీకృష్ణుని పుట్టుక, బాల్యం, యవ్వనం, వివాహాలు, భారతం, కురుక్షేత్రం అన్ని మనకు వెన్నతో పెట్టినట్లుగా వుంటాయి.

కానీ శ్రీకృష్ణుడు ఏలిన ద్వారక నగరంలో అతని ఆలనా, పాలనా, బృందావన మహాత్మ్యం ఎందరికి తెలుసు. మహా అయితే కొద్దిమందికే తెలుసు. కృష్ణుడు మధుర నగరంలో ఉన్నప్పుడు శ్రీకృష్ణుని ఆటలు, పాటలు, పశువుల కాయటం, స్నేహితులతో అల్లరి యవ్వనంలోకి రాగానే రాధ అనే అమ్మాయితో కృష్ణుడి స్నేహం, ద్వారకా నగరం వెళ్ళే సమయంలో రాధను వదలి వెళ్ళి అక్కడ రాజై అష్ట భార్యలను వివాహం చేసుకున్న రాధ యొక్క స్థానం, ఎప్పటికి చెదరనిదని, తన హృదయంలోనే ఆమె తిష్ఠవేసి వుంటుందని తెలిపాడు కృష్ణుడు.

ఆ రాధాకృష్ణుల బంధం గురించి ఎంతోమంది ఎన్నో రకాలుగా రచనలలో చెప్పారు, రాసారు. వారి ప్రేమ మధరమైనదిగా, ఒక్కటే రూపంగా, ప్రేమకు చిహ్నంగా, వర్ణనలు చేసారు. సామాన్య ప్రజలు శ్రీకృష్ణుని రాసలీలను శృంగార భరితంగా ఊహించుకుంటారు. కాని అది చాల గొప్ప భక్తితత్త్వమని మన రచయిత ఆకొండి విశ్వనాథం "శ్రీ బృందావన మహాత్మ్యంబను రాసలీలా మహా కావ్యము" రచించారు.

ఈ కావ్యము ద్వారా ప్రజలలో భక్తి తత్త్వము నిజమైన ఆధ్యాత్మికత శోభను కలిగించాలని, అది సమాజానికి పరిమళభరితం కావాలని నేను ఆశిస్తూ ఈ కావ్యంపై పరిశోధన చేయడానికి నిశ్చయించుకొని ప్రయత్నం మొదలు పెట్టాను.

**కవి పరిచయం :**

వీరు ఆకొండి వంశంలోని వారు. వీరిది ఆత్రేయ గోత్రం. వీరు శ్రీ సర్వజిత్ నామ సంవత్సర ఆషాడ బహుళ విదియ శనివారం 05-07-1947వ సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం దగ్గర గల కాట్రేనికోనలో శ్రీమతి సావిత్రమ్మ, శ్రీ సూర్యనారాయణ మూర్తి పుణ్యదంపతులకు ద్వితీయ పుత్రునిగా జన్మించారు.

పువ్వుపుట్టగానే పరిమళించినట్లు చిన్ననాడే విశ్వనాథం విద్యా సుమం గుబాళించింది. ప్రతి శిశువుకు ప్రథమ గురువు తల్లియే కదా! తల్లి ఒడిలోనే విశ్వనాథం గారు శ్లోకాలు పద్యాలు నేర్చుకొన్నారు. ఆ తల్లి భారతీయ సంస్కృతిని ఉగ్గుపాలతో రంగరించి పోశారు. ఆమె పెంపకంలో వారు చిన్న నాడే ప్రేమ, సత్యం, శాంతి, అహింస మున్నగు సుగుణాలను నేర్చుకున్నారు.

**విద్యాభ్యాసం :**

ఆకొండి విశ్వనాథం ప్రాథమిక విద్యాభ్యాసం కొంత కాట్రేనికోనలోనే జరిగింది. కొంతకాలం తరువాత తల్లిదండ్రులు అంబాజీపేట వెళ్ళారు. అక్కడ విశ్వనాథం గారు ప్రాథమిక విద్యను పూర్తి చేసారు. ఉన్నత విద్యను కూడ ఆ ఊరిలోనే జిల్లా పరిషత్తు పాఠశాలలో చేరారు.

ధర్మ ప్రచారం కోసం చిన్ననాడే మావూళ్ళమ్మ తల్లి ముంగిట కొన్ని నాటకాలు, నాటికలు ప్రదర్శించారు. "పరశురామ గర్వభంగం" నాటకంలో శ్రీరాముని గాను, "అంతా ఇంతే" నాటికలో డొక్కాలంబోదరం పాత్ర

పోషించి వీరరసాన్ని, హాస్యాన్నిపండించారు. "కీర్తిశేషులు" నాటకంలో "గంప శంకరయ్యగా" నటించి ప్రథమ బహుమతి పొందారు. బాల నట కిరీటిగా బహుముఖ కీర్తిని సంపాదించారు.

**ఉద్యోగ నిర్వహణలు :**

ఆంగ్ల విద్యాభ్యాసానికి కోనసీమలోని శ్రీ భానోజీ కామర్సు కాలేజీలో పి.యుసి, మరియు బి.ఏ. చదివారు. డిగ్రీ చదివే రోజుల్లో వారికి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉద్యోగం వచ్చింది. అందువలన రాత్రి కళాశాలకు మారి పగలు ఉన్నత పాఠశాలలో బోధన చేసేవారు.

1973వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, వాల్తేరులో ఎం.ఏలో చేరారు. అక్కడ ఎక్కిరాల కృష్ణమాచార్యుల గారి చెంత కొంత హెూమియో వైద్యం నేర్చుకొన్నారు. ఆయుర్వేద గ్రంధాలు చదివారు. ప్రొఫెసర్స్ కాకర్లగారు, దొణప్పగారు, చిలుకూరి వారి సాన్నిహిత్యంలో ఆకొండి వారి విద్యా వైభవము మరింత మెరుగు దిద్దుకొంది. ఆ తరువాత విశ్వవిద్యాలయంలోనే ఎం.ఏ సంస్కృతంలోచేరి ప్రథమ శ్రేణిలో కృతార్థులయ్యారు. మైసూరు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి పట్టా పొందారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో దర్శనాలలో, హిందీలో ఎం.ఏ పట్టాలు పొందారు. అక్కడే అలంకార శాస్త్రంలో పి.ఓ.ఎల్ డిగ్రీ మరికొన్ని డిప్లమోలను స్వీకరించారు. 08-11-1977న ఒంగోలు శర్మ కళాశాల పాలకవర్గం వారు వీరి విద్వత్తు గుర్తించింది. కళాశాల అభివృద్ధి కొరకై కొన్ని బాధ్యతలను అప్పగించింది. తమ బాధ్యతలను యధాశక్తి నిర్వహించి కళాశాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించారు.

**సాహిత్య సేవ :**

శ్రీ ఆకొండి వారు 1978లో ఎర్పడిన పీఠానికి శ్రీకారం చుట్టి 1982లో రిజిస్ట్రేషన్ చేయించి వ్యవస్థాపక కార్యదర్శిగా కొంతకాలం సేవలందించారు. 1982లో విశ్వభారతిని స్థాపించారు.

**ఆకొండి వారి రచనలు పరిచయం :**

ఆకొండి విశ్వనాథం గారు ఆంధ్ర, సంస్కృత, కన్నడ, హిందీ భాషలలో ప్రతిష్ఠాత్మకమైన రచనలు చేసిన బహుభాషా కోవిదులు. శతక సాహిత్య వాణీశతకం, మావుళ్ళమ్మ శతకం, జ్యోతిశతకం, భోలింగేశ్వరశతకం, మహేశ శతకం మొ॥ కావ్యసాహిత్యం శ్రీబృందావన మహాత్మ్యం, అమృత వర్షిణీ మహాకావ్యం, అభిషిక్త మహాకావ్యం మొ॥ ఖండకావ్య సాహిత్యం వెంపరాల యశశ్చంద్రిక, ఇందిరాలోకం, శ్రీసాయిబాబు మొ॥ రూపక సాహిత్యం శ్రీనాథ విజయం మొ॥ నవ్యాంధ్ర సాహిత్యం చిట్టి కవితలు, మినీ కవితలు, గేయాలు కృతులు మొ॥ దండక సాహిత్యం శ్రీగాయత్రీ దండకం, శ్రీవిద్యాదండకం మొ॥

**శ్రీ రాధాదేవి దివ్యావతరణలీల :**

శ్రీబృందావన మహాత్మ్యం రాసలీల మహాకావ్యం శ్రీ రాధాదేవి దివ్యవతరణ గురించి శ్రీ ఆకొండి సత్యనారాయణ గారు ఎంతో అద్భుతంగా రచించారు. ఈ వ్యాసం గురించి తెలుగుకుందాం.

అది 'రావలి' గ్రామం. పవిత్రతకు నిండుదనాన్నిచ్చేది! అందలి ప్రజలందరు కూడ దేవి భక్తులే. నిత్యభజనలు చేస్తుండేవారు. ఒకరాత్రి ఆకాశం నుంచి వింత విషయం వినబడింది. ప్రజలందరు నింగిని చూసి నిశ్చేష్ఠులయారు. రేపు ఉదయం రాధాదేవి అవతరిస్తోందన్న విషయం వినబడింది. అందరూ ఆశ్చర్యంతో ఆనందంతో పొంగిపోయారు. బరసాన పురాన్నిపాలించురాజు వృషభానుడు. అతడు ఆనంద ఆశ్చర్యాలతో ప్రజలందరితో కూడి వేళ్ళి ఎదురుచూస్తుంటే - ఆ శుభముహూర్తాన రాధ రెండు సంవత్సరాల పసిబాలగా దివి నుండి భువి కవతరించి, అందరికి ఆనందం కలిగించింది. ఎలా అంటే పద్మం లాంటి వృషభానుని భార్యఒడిలో నిత్యం వెలుగొందే దీపంలాగ చేరింది. చిన్నారి రాధ. ఆ రాజు భార్య కీర్తికుమారి అక్కున చేర్చుకొని ఆనందం పొందింది. భక్త బృందాలు చిన్నారి రాధకు హారతులిచ్చారు. సర్వం తెలిసిన మునులు స్తుతించారు. భాద్రపదశుద్ధ అష్టమి! శుభదినం ఆ చిన్నారి బాల కాంతులు పదునాలుగు భువనాలు వ్యాపించాయి. ఆ పాపను మంగళ వాయిద్యాలతో బంగారు పల్లకీలో నుంచి రాధ నామ స్మరణచేస్తూ

రాజమహాలుకి చేర్చారు. జనులు అందరు వచ్చి పాపను చూచి ధన్యులయ్యారు. ఆ సుందర పవిత్ర దృశ్యాన్ని చూచిన నారద మహర్షి వీణమీటి పాటలు పాడి పరవశించె.

ఈ సమయం దివిజులకు, భువిజులకు, దివ్య సమయం, అందరికి ఆనందాన్నిచ్చింది. ఆటపాటలతో బాల్యం గడిపింది. పన్నెండు సంవత్సరాలు వచ్చాయి. పెద్దలు పెళ్ళి చేయసంకల్పించారు. అంతే ఆ చిన్నారి రాధ, ఛాయారాధను సృజించి ఆమెను రాయణునికిచ్చి వివాహం జరిపించింది. ఆమె దివి నుంచి భువికి వచ్చింది రస సృష్టికోసం. అందుకే కృష్ణుని చేరింది. ఇక్కడ కవి ఆమెవచ్చిన కారాణాన్నిలా చెప్పారు.

తే॥గీ॥ పరమ పురుషుడు రెండుగా దరలివచ్చి!
తత్వరసరమ్య సంసార తారకమగు
రాధికా కృష్ణ యుగ్మ మాదాధ్య మనుచు।
బోధనొనరించి చూపించె ముక్తి పథము

॥ ప...107 ॥

ఛాయారాధ భక్తురాలు కృష్ణ విరహాన్ని భరించలేక శ్రీరాధాకృష్ణుల గొలిచి రమ్య భక్తితో శతమానం తపించి, కాయం విడిచి సఖిగా గోలోకం చేరింది. రాధను గాంచిన నారదుడు కైలాసమున గోలోకవాసుల ఆనందలహరిని వివరించాడు. అది వినిన వారు భక్తితో రసానందలహరిలో మునకలువేశారు. నారదుడు రాసలీలా కృతులను మహతిపై ఆలపించాడు. బృహతి అనే వీణపై విశ్వావసుడు, కళావతి అను వీణపై తుంబురుడు నారదుని అనుసరించారు. శివుడందరకు శ్రీకృష్ణుడే స్వయముగా ప్రకటించిన విషయాన్ని వినిపించె. దాని సారాంశమిదే!

తే॥గీ॥ "నేను లేకున్న రాధికా నీవు లేవు।
రాధ! నీవును నేనుండ రాసముండు।
రాధికా కృష్ణలీలలే - 'రాసలీల'
కృష్ణ సంకల్పములె రాధక్రియలు జగతి"

॥ ప...105 ॥

ఈ విధంగా కృష్ణుడే జీవకోటికి హెచ్చరించిన గర్గ సంహితముల సూత్రాన్ని నారదుడు వినిపించెను. ఇక్కడ నారదుడు పాడుచుండగా మహతి, బృహతి, కళావతి ప్రభృతి, వల్లికి, పాణింధమ శ్రుతులు ధ్వనించె.

శ్లో॥ "ఆవయోర్భేద బుద్ధిశ్చయ్య కరోతినరాధమ్న।
తస్యవాస్ష కాలసూత్రేయావచ్ఛంద్ర దివాకరౌ॥

॥ పద... 113 ॥

అంత కైలాన మందలి శ్రవణానందమలగు శ్రుతులను వినిన శర్వాణి ఆనంద సింధువున నోలలాడింది. అక్కడున్న ముద్దు కొమరులు సద్రాస్యానందము నొందిన విశ్వనాధ ముఖారవింద నిర్గత చిద్రస బిందువులను గ్రోలదలిచారు. శివుని రసవీర భద్రులను బృందావనమున ఒకరేణువుగా జన్మించిన, ముక్తిరమన్న భాగవోత్తమలని, బృందయందు, సంచరించి రాధకృష్ణుల చరణరాజ్ఞ స్పర్శచే రాధికా ప్రసాద మందు వెలయ నిజభక్తులని కొనియాడారు. చిన్ని సందేహన్ని తీర్చమన్న కుమారస్వామిని అడిగె. అనాదియగు రసమే నాయికా నాయకులుగా మారి, రాధాకృష్ణులగా గోలోకమున వెలసి భూలోక బృందావనంలో నవతరించి ప్రేమైకానంద రసపుష్టి చేయుచున్నారు. "రాధ" మహాభావ క్రియా స్వరూపిణి, చిద్రూపశ్రేష్ఠురాలని, నా అంత్ణకరణ చేపుతుంది. ఈ విషయంలో మీరేమంటారని ప్రశ్నించాడు.

శ్లో॥ తయోరప్యు భయోర్మధ్యే రాధికా సర్వాధాధికా।
మహాభావ స్వరూపేయం గుణైరతి గరీయసీ॥

॥ పద... 117 ॥

విన్న స్థాణుండు పులకించి, రసానందమున మనస్సుపొంగ ఇలా అన్నాడు.

"దేవి కృష్ణ సమప్రోక్తా రాధికా పరదేవత" శ్రీకృష్ణుని ఆరాధ్య దేవతయే రాధ! ఆమె సత్య స్వరూపిణి! ఈ రస రహస్యానందమ స్వానుభవైకవేద్యంగ ఆత్మేపమ్య స్థితి గమ్యం! తపక నాకు అనుభవంలోకి వస్తుందని రహస్య బోధచేశాడు.

తనయుని చూస్తూ మురిపంతో రాధా తత్వాన్ని వివరించాడు. "సత్యం జ్ఞాన మననం బ్రహ్మ" - అన్న అపౌరుషేయ వేదమే పరమ ప్రమాణం! రాధను పరమ ప్రేమ స్వరూపిణిగా నుపాశింపుమని శ్రుతి ప్రతిపాదన

వినిపించాడు. ప్రియమిత్యేవ తదుపాసీత - అనుశ్రుతిని దెలిపి రాధా శబ్ధవ్యుత్పత్తిని వివరించాడు. రాధా శబ్ధవ్యుత్పత్తి సామవేదంలో నిరూపించబడింది. ఈ శబ్ధమందలి 'ర' కారము పల్కిన కోటి జన్మల పాపాలు పోతాయి. 'అ'కారము గర్భవాస రోగాలను, మృత్యువును తొలగిస్తుంది. 'ధ' కారం ఆయుర్వృద్ధికరం, 'ఆ'కారము భవభంద విముక్తినిస్తుంది. శ్రుత్యనుసారం రాధకృష్ణు లిరువురు కాదు. రాధవినా తన్ను గొలిచిన వారి కనుగ్రహం గలుగదని కృష్ణుడే స్వయంగా పలికాడు. అందుకే రాధానామ స్మరణమే, ధన్యోపాయమని శివుడు సమాధాన మిచ్చాడు.

ఈ విధంగా ప్రశ్నోత్తర రూపంలో ఈ పవిత్రగాధ మంచి నాటకీయతను సంతరించుకొంది. పాఠకుల మనోమందిరాల నిలచింది. ఇంకో వింతను శివుని దర్శించి వర్ణించాడు. బృందావనంలోని రాధ ముఖబింబంలో కృష్ణుని చూచిన విధం... మనోహర శిల్పంగా కవి చిత్రీకరించాడు.

తే॥గీ॥ పాప కనుపాప లవికావు, పసిడి గిన్నె
లందు నీలాలు, పుండ్రేక్షు లాస్యగతులు
కనుబొమలు కావవి కృష్ణు కనులు మోయు
కావిడులవి రాధ కనుల కాంతి తతులు

॥ ప...119 ॥

**భావం** : కనులు పసిడి గిన్నెలు, అందలి నీలాలు లాస్యగతులు. కనుబొమలు కావు మోయు కావిడులు. రాధ కనులకాంతి సమూహమని, ఊహించుట మనోహరం. ఈ ఊహలో ఊసులాడిన కవి మరో మూసలో పోసిన ఉత్ప్రేక్ష, రసజ్ఞుల్ని ఉవ్విళ్ళూరిస్తోంది.

తే॥గీ॥ పాపలవి కావు, కంటి రెప్పలవి కావు!
బంగరుట్టిలో నవనీత, భాండములవి!
కనుబొమలు కావు కృష్ణయ్య కావిడదియ!
మోయు రాధిక నాసికా మూర్తి యగుచు

॥ ప...121 ॥

అలతి అలతి పదాలతో ఎంతో అందమైన కల్పన! ఈ పదాలతో భావ కవిత్వంలోని భక్తి కవిత్వ ప్రక్రియను సంతరించుకున్న మధుర సౌందర్యం పరిమళించింది.

"పాపలవి కావు కంటి రెప్పలవికావు
బంగరుట్టిలో నవనీత భాండములవి"

అని చెప్పటంలో కంటి పాపల తెల్లదనం వెన్న గిన్నెతోను, కంటి రెప్పలు బంగరు ఉట్టిలుగాను ఉప మించబడ్డాయి. ఆమె కంటి పాపలు బంగరుట్టిల ముంతలుగా (పిడతలుగా) పోల్చబడి ఒక అందమైన దృశ్యాన్ని చూపిస్తున్నయి. వెయేళ్ళ ఆంధ్ర సాహిత్యంలో కళ్ళను ఇంత అందంగా వర్ణించిన విశ్వనాథం గారి ఊహ చాలా గొప్పదని చెప్పవచ్చు.

"కనుబొమలు కావు కన్నయ్య కావి డదియ
మోయు రాధిక నాసికా మూర్తి యగుచు"

ఈ వాక్యాలలో రాధ కనుబొమలు కృష్ణయ్య మోస్తున్న వెన్న కావిడిగా సంభావించుట కవి ప్రతిభకు తార్కాణం. ఆ కావిడి ఉట్లుగా ఆమె కంటి రెప్పలు. అందులోని వెన్న ముంతలుగా. ఆమె పాపలు తలచాడు. వెన్న ముంతలున్ని కావిడ మోస్తుంటే ఆ కుదుపుకు ముంతలపైనున్న వెన్న కారిందేమో - చుట్టూ వెన్నలా తెల్లని గ్రుడ్డు - ఆహ ఏమి ఊహాచిత్రం! మోయుచున్న కృష్ణయ్య రాధ నాసిక అయ్యాడట. కృష్ణయ్య కావిడదియ - లో శ్లేష ఉంది. ఇందు కృష్ణయ్యకు + ఆవిడ + ఆదియ = కృష్ణయ్యకు ఆవిడే అంతయు కాగా, అన్న విరుపుతో రాధకృష్ణుల మధుర ప్రేమ సువ్యక్తమైంది. 'ఆవిడ' - అనే అచ్చు తెనుగు పదం ముచ్చటగా వుంది.

తిరిగి వెంటనే బాలకృష్ణుని పాలమోము రాధ చిరునవ్వు తోడుగ పెరుగు ముంతగ మారి వింత దర్శనమిచ్చినట్లు వర్ణించిన తీరు మనోజ్ఞం!

తే॥గీ॥ బాల గోపాలు మురిపాల పాలమోము
తఱుణి చిరునవ్వు తోడుగ దధిగమాతె
కృష్ణుమోమది ముంతయౌటెంత వింత
రాధ బుగ్గలు నిగ్గుల రాశి కాగ!

॥ పద్యం - 123 ॥

ఇక్కడ కవి ఊహలు లోకాతీతములు, ఎక్కడ కళ్ళు, ఎక్కడ బొమ్మలు, ఎక్కడ కావిడి, తిరిగి ఎక్కడ

పాలు, ఎక్కడ పెరుగు అగుటకు వలయుతోడు, ఇదంతయు ఎంతనిశిత పరిశీలనశక్తి. ఈ ఊహయను వినలేదు కదా! వింతశోభ కూడా! ఇది చాలక కవియైన విశ్వనాధంగారు బృందావనేశ్వరీ దేవిని వర్ణిస్తూ భూలోకంలో వెలసిన మధురమైన వైకుంఠమేనని తెలుపుతూ చక్కని చిక్కని రవివర్మ చిత్రాలు తలపోసేలా రచన చేశారు.

**ముగింపు :**

ఈ విధంగా ఆకొండి విశ్వనాథం గారు శ్రీ బృందావన మహాత్మ్యంబను రాసలీల మహాకావ్యములో రాధాదేవి దివ్యవతరణలీల అజరామమైనదని అది శాశ్వితం అయినదని. ఈ రచనలో రాధాదేవి అవతరణ భక్తుల పాలట అనందదయకమని భక్తితత్వన్ని తెలియజేశారని వారి కోరిక ఫలించాలని నా యి పరిశోధనలో కొంతవరకు తెలియజేసాను.

**ఆధార గ్రంథలు :**

1. ఆకొండివారి రాసలీల మహాకావ్యం - డా॥ ఆకొండి విశ్వనాథం
2. తెలుగు సాహిత్య చరిత్ర పుట సంఖ్య - 753 - డా॥ ద్వానా శాస్త్రి సాహిత్య విమర్శ
3. భరతునినాట్య శాస్త్రం అధ్యాయం - 6 - భరతుడు
4. కావ్యలంకారము - ఉద్భటుడు

★★★

# A Glimpse of Krishna Sudama in the Folktale 'Bhaibandhi' Compiled by Jhaverchand Meghani

- ***Nayan H. Vasan,*** Research Scholar, Department of English, M. K. Bhavnagar University, Bhavnagar, Gujarat.

**Abstract :**

Every literary peace has a lot of ideas depicted within it. Friendship is a common theme appears in the writings of literature and folk literature. A Sanskrit text *Bhagavat Purana* has a beautiful story of intimate friendship between Lord Krishna and Sudama. In this story Lord Krishna helps his poor friend Sudama. The similar theme of friendship can be seen in the folktale 'Bhaibandhi' recorded by Jhaverchand Meghani in his collection *Saurashtra-nee Rasdhar.* In this folktale a poor friend Matra Varu gets help from his friend named Jhalamsang. Both literary texts present the idea of friendship. Thus, in the folktale 'Bhaibandhi' there is a glimpse of friendship between Lord Krishna and Sudama.

**Key Words :** Folk Literature; Folktale; Friendship; Krishna; Sudama.

**Research Paper :**

The term 'folklore', is a very broad in itself, refers to unwritten lore of a group of people. It contains stories, beliefs, lullabies, jokes, songs, etc. Furthermore, it refers to the tradition of passing this unwritten lore from one generation to the next. A famous folklorist William Bascom considered three major forms of prose narrative in folk literature viz. Folk Tale, Myth and Lagend. Folktale is very famous among all the forms of folklore. It had been told to every one since long. It is very common thing that any literary piece has influence either of other literary works or specific time and social circumstances of the author. Thus, in Indian literary works one can see the influence of Sanskrit texts, myths, legends, purana, vedas and others. Not even English or other writers, but Gujarati writers also influenced by Sanskrit texts, myths, legends, purana and vedas. Even in folk literature have some elements of Sanskrit texts. Which were presented directly or indirectly. The famous Indian English writer R. K. Narayan was highly influenced by Indian myths and legends. In his novel *The Man-Eater of Malgudi*there is a reference of 'Myth of Bhasmasur' where as Premanand's *Sudama Charitra*has also influenced by or have connection with *Bhagwat Purana*.

Krishna-Sundama friendship is a very famousstory appears in *Bhagwat Purana*. Krishna and Sudama both were good friends. Both were studying in ashrama. They both got separated after completion of their study. One side Lord Krishna became the king of Dwarika and the other side Sudama got married and lived as a common man. In his later lifeSudama suffered poverty. Sudama's wife wanted to get rid from the poverty. She advised her husband to visit Dwarika to seek help from Lord Krishna. As per his wife's advice Sudama went to Dwarika where Lord Krishna warmly welcomed him. Lord Krishna helped poor Sudama. Sudama got a lot of wealth and became rich. Lord Krish took away all his misery. This is the story of Krishna Sudama friendship. It influenced many writers and compilers in the fields of literature and folk literature in varied languages.

Jhaverchand Meghani was an Indian folklorist, poet, playwright and critic. Hewas the famous writer of Gujarati literature. He was born in Chotila in Gujarat on 28th August, 1896. He was a great poet. He was also awarded the title of Raashtreeya Shaayar (National Bard). This honorary title was given by Mahatma Gandhi. He composed some popularGujarati poems such as *Veni Na Phool, Killol, Sindhudo, Charan Kanya, Ektaro* etc. Moreover, he is specially known forhis extraordinary works in the field of folklore. He was the man who went from one village to the other with the intention to collect oral traditions, such as folktales and folk songs and other such materials, from the people of Saurashtra. Hepublished all these oral materials or folk literature in about 35 volumes.*Saurashtra-nee Rasdhar, Sorathi Baharvatiya, Sorathi Geetkathao* are well known works on the fieldof folklore.

The book *Saurashtra-nee Rasdhar*is a volume of five books consisted many folktales collected and compiled by Jhaverchand Meghani from various places of Saurashtra region of Gujarat. The folktales collected in this collection reflect the themes of chivalry, bravery, courage, love, sacrifice, devotion etc. The folktale 'Bhaibandhi' is collected in the collection, *Sarashtra-nee Rasdhar.* The folktale is about two friends, Matra Varu and Jhalamsang. According to the folktale, Rav Pragamalaji, a man, grabs away all the wealth of Jhalamsang. Suddenly, the wealthy man becomes poor and starts wondering everywhere. On his journey, Jhalamsang meets Matra Varu. He was very wealthy at that time. He had hundreds of buffaloes and other domestic animals. Jhalamsang does not talk about his past even after staying fifteen days at Matra Varu's home. At last, Jhalamsang leaves Matra's home and goes to another village. Later Jhalamsang decides to fight against Rav Pragmalaji. For that reason, Jhalamsang comes back to Matra Varu's home to steal his one of mares.

On next morning Matra Varu comes to his home with his buffaloes. He sees Jhalamsang sleeping at his home. Jhalamsang tells Matra Varu about his past position. He tells everything happened in the past. He informed Matra Varu that in the past he was a wealthy man. His wealth and territory were snatched away by Rav Pragamalji. Now, he wants to take revenge. Matra Varu promises Jhalamsang to help him. He gives his mare to him. With the help of Matra Varu's mare Jhalamsang goes to Kutch. He fights with Rav Pragamalji. He triumphs over Rav Pragamalji and gets back all his wealth.

On the other side a terrible drought makes Matra and other villagers to live their lives impossible. All the domestic animals die due to the drought. Even there were no food and water for their survival. They become very weak and poor. So, Matra Varu and his wife decides to go to Kutch to seek help from Jhalamsang. Matra Varu and his wife go to Kutch. In Kutch, Matra's wife sees a child. Who had worn costly bead on his neck. So, Matra's wife kills the child for that bead. Later on, they meet Jhalamsang and tell all about drought and their condition. On other hand, the only son of Jhalamsang was missing. All the courtiers and other members tries to search the child. At last, they found him dead. Matra Varu and his wife reveals all the truth but Jhalamsang does not punish them. Matra Varu and his wife live in Kutch at Jhalamsang's home for next five years.

Then they take leave from Jhalamsang to go to their village again. On their departure, Jhalamsang gives them too many buffaloes, cows, camels, food, grain and money. Even Jhalamsang comes with Matra Varu and his wife to his village to leave theme. Thus, due to the help from Jhalamsang Matra Varu becomes a rich man.

The last portion of this folktale has some of the similarities of Krishna Sudama story. Here, in this folktale Matra Varu meets his friend Jhalamsang. One is very rich man on the other side another is poor man. It is also seen that Matra Varu came to Kutch to seek help from Jhalamsang like Sudama came to Dwarika to seek help from Lord Krishna. The intension of both was to seek help to get rid from poverty. Like Sudama, Matra Varu was a poor man. On the other side like Lord Krishna, Jhalamsang was very rich man. At the end of the story like Lord Krishna, Jhalamsang helped his poor friend. He takes way all his poverty. As Sudama, as a poor fellow became rich with the help of his friend Lord Krishna. Matra Varu also became rich with help of his friend Jhalamsang. Both Matra Varu and Sudama were presented as poor men. Matra Varu and Sudama became rich after getting help from Jhalamsang and Lord Krishna respectively.

**Conclusion :**

To sum up, the folktale compiled by Meghani entitled 'Bhaibandhi' represents the idea of friendship which is very much similar to the story of Krishna and Sudama. Both the texts have two friends one is wealthy and other is poor. In both the texts poor friend gets help from his friend. Thus, in the folktale 'Bhaibandhi' there is a glimpse friendship between Lord Krishna and Sudama. Thus, both the texts deals with the theme of friendship.

**References :**

1. Abrams, M. H. & Harpham, G. *A Glossary of Literary Terms*. Delhi: Cengage, 2017. Print.
2. Bascom, William. 'The Forms of Folklore: Prose Narratives'. *The Journal of American Folklore*, vol. 78, no. 307, 1965, pp. 3–20. JSTOR.
3. *Bhagwat Mahapuran*. Gorakhapur: Gitapress, 2016. Print.
4. Dave, Ishvarlal and Trivedi, Chimanlal. *Sudama Charitra*. Ahmedabad: Gurjar Sahitya Prakashan. 2015. Print.
5. Meghani, Jhaverchand. *Saurashtrani Rasadhar* Vol. 1-5, complete edition,Ahmedabad: Ajay Publication, 2013. Print.
6. Meghani, Vinod. *A Noble Heritage*. Mumbai: Bharatiya Vidya Bhavan. 2003. Print.
7. Meghani, Vinod. *A Ruby Shattered*. Mumbai: Bharatiya Vidya Bhavan. 2003. Print.
8. Meghani, Vinod. *The Shade Crimson*. Mumbai: Bharatiya Vidya Bhavan. 2003. Print.
9. *Nitishatakam*. Ahmedabad: C. Jamanadas Co. 2001. Print.
10. Rajyaguru, Niranjan. *Gujaratno Samruddh Vangmaya Varso*. Gandhinagar: Gujarat Sahitya Academy, 2011. Print.

★★★

భావవీణ
December 2024

BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

ISSN No. 2456-4702
RNI No. APTEL/2003/12253

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

# Swachh Bharat Mission (Grameen)






Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.